


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

బాబాయ్ని చంపేసి నారాసుర రక్తచరిత్ర అంటారు... అవసరమైతే 'కోడికత్తి' శ్రీనును కూడా చంపేస్తారు. పుంగనూరులో నాపై హత్యాయత్నం జరిగితే, నాపైనే కేసు పెట్టారు. హత్యా రాజకీయాలు చేసేవారిని భూస్థాపితం చేస్తాం. టీడీపీ అధికారంలోకి రాగానే రైతును రాజును చేస్తాం... రైతులకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం. యువత నా వెనుక ఉంటే ఏదైనా సాధిస్తానన్న నమ్మకం నాకుంది. యువత ముందుకు వస్తే తెలుగుజాతి ప్రపంచంలోనే నెంబర్ అవుతుంది.

- చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2410.5కి.మీ.**

10-8-2023 నడిచిన దూరం: **18.9 కి.మీ.**

## సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై

# యుద్ధభేరి యాత్ర విజయవంతం

- గిరిజనులను మోసగించిన జగన్ రెడ్డి
- ప్రజలు డిసైడ్ అయ్యారు.. సైకో ముఖ్యమంత్రి ఓటమి ఖాయం
- కోడికత్తి శ్రీనివాస్‌ని చంపేసి నాపై నెట్టవచ్చన్న చంద్రబాబు



గత పది రోజులుగా సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి మోగించి 2,500 కిలోమీటర్లు ప్రయాణించి పలు ప్రాజెక్టులను పరిశీలించిన చంద్రబాబు యాత్ర నేడు వంశధార ప్రాజెక్టు సందర్శనతో ముగిసింది. అనంతరం శ్రీకాకుళం జిల్లాలోని కొత్తూరులో రోడ్ షోలో ప్రసంగించిన చంద్రబాబు ఈ యాత్ర విజయవంత మైందని సంతోషం వ్యక్తం చేశారు.

"కొత్తూరు సభ నుంచి చెపుతున్నా... తెలుగు దేశం పార్టీ గెలుపును ఎవరూ ఆపలేరు. ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. జగన్ ఓటమి ఖాయమైంది" అని చంద్రబాబు స్పష్టంగా చెప్పారు.

వంశధార పనులు తెలుగు దేశం హయాంలోనే జరిగాయి. నిర్వాసిత కుటుంబానికి 5 లక్షలు ఇచ్చిన ప్రభుత్వం మాది. జగన్ 2013 చట్టం ప్రకారం ప్యాకేజ్ ఇస్తాను అన్నాడు...ఎకరాకు జగన్ 19 లక్షలు ఇస్తాను అన్నాడు... ఇచ్చాడా... అర్ అండ్ అర్ 12 లక్షలు ఇవ్వాలి ఇచ్చాడా? ప్రాజెక్టుల వల్ల లాభం పొందిన వారు ఎంత ఆనందంగా ఉంటారో...భూములు ఇచ్చినవారు అంతే ఆనందంగా ఉండాలి అనేది నా ఆలోచన.. అధికారంలోకి వచ్చిన తరువాత వంశధార ప్రాజెక్టు నిర్వాసితులను ఆదుకుంటాం. నాలుగున్నరేళ్లలో జగన్‌రెడ్డి ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు... ఒక్క కాలువ పూర్తి చెయ్యలేదు. నేను సవాల్ విసురుతున్నా.... మా హయాంలో ఖర్చు... మీ హయాంలో ఖర్చు పై మీదగ్గర సమాధానం ఉందా? తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరవాత వంశధార నాగావళి ప్రాజెక్టుల అనుసంధానం పూర్తి చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో ఒక్క వర్గమైనా ఆనందంగా లేరని... నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయాని, టీడీపీ హయాంలో కరెంట్ చార్జీలు పెంచలేదు... అధికారంలోకి వచ్చాక కరెంటు చార్జీలు తగ్గిస్తానని ఆయన హామీ ఇచ్చారు. సోలార్, హైదల్, విండ్ విద్యుత్ ద్వారా యూనిట్ రెండు రూపాయలకే కరెంటు సరఫరా చేయవచ్చని అన్నారు.

- మిగతా 2లో..



## మా ఓపిక నశించింది...

# బాబు ఆగమన్నా ఆగేదిలేదు!

- ఇకపై మా అధినేత జోలికొస్తే జరిగబోయేది యుద్ధమే
- ముఖ్యమంత్రి వీధిరౌడీ కావడంవల్లే మారణహోమం!
- జగన్‌రెడ్డి కులం ఫ్యాక్షనిజం... మతం సైకోయిజం
- రిషాంత్‌రెడ్డి లాంటి సైకోలను మాపై ఉసిగొల్పుతున్నారు
- వైసీపీ నేతల మాటలు విని వేధించే పోలీసులను వదలం...
- వైసీపీ బాధితుల ముఖాముఖిలో నిప్పులు చెరిగిన లోకేష్

పెదకూరపాడు: ముఖ్యమంత్రి వీధిరౌడీ కావడం వల్లే ఆయనను ఆదర్శంగా తీసు కొని వైసీపీ సైకోలు రెచ్చిపోతున్నారు. 51 నెలల్లో 64 మంది టీడీపీ కార్యకర్తలను పొట్టనబెట్టుకున్నారు. వేలాది మందిపై తప్పుడు కేసులు బనాయించారు, ఇక మా ఓపిక నశించింది. చంద్రబాబు ఆగమన్నా ఆగేది లేదని టీడీపీ యువనేత నారా లోకేష్ నిప్పులు చెరిగారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం దొడ్లేరులో వైసీపీ బాధితులతో యువనేత గురువారం ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడు తూ జగన్‌రెడ్డి కులం ఫ్యాక్షనిజం, మతం సైకోయిజం. అందుకే రాష్ట్రంలో మారణహోమం సృష్టిస్తున్నాడు. బ్యాంకులను ముంచేసి లక్ష కోట్లు కొట్టేసి 14నెలలు చిప్పకూడు తిన్న 420 ముఖ్యమంత్రి కావడంవల్లే టీడీపీ కేడర్‌తో పాటు రాష్ట్ర ప్రజలు నరకం చూస్తు న్నారు. మేం కార్యకర్తలను రెచ్చగొడుతున్నానని సజ్జల అంటున్నారు. మా వాళ్లను ఊచకోత కోస్తుంటే చూస్తూ ఊరుకోవాలా?

- మిగతా 6లో..

# మణిపూర్లో త్వరలో శాంతి వికసిస్తుంది

**ఈశాన్యభారత సంక్షోభానికి కాంగ్రెస్సే ప్రధాన కారణమన్న మోదీ**

- మణిపూర్ హింసాకాండ విచారకరం
- మహిళలపై హింసకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తాం
- రాష్ట్రాన్ని రాజకీయాలకు బలిపీఠం చేయవద్దు
- రానున్న లోక్ సభ ఎన్నికల్లో మరో రికార్డు సృష్టిస్తాం
- గత ఐదేళ్లలో 13 కోట్ల ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారు
- మా ప్రభుత్వం పట్ల దేశప్రజలకు పూర్తి విశ్వాసముంది
- 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్
- ప్రతిపక్షాలది అహంకారపూరిత కూటమి
- రెండు గంటలకు పైగా అవిశ్వాసతీర్మానం చర్చకు సమాధానమిచ్చిన మోదీ



11

లోపలి పేజీల్లో..


ఉత్తరాంధ్రపై జగన్ ముసలి కన్నీరు : చంద్రబాబు 2

ఎన్నికల సంఘం నియామకాల్లో సీజేఐ పాత్రకు కేంద్రం నో 4

పార్లమెంట్ చట్టంతో డిజిటల్ డేటా గోప్యతకు పూర్తి రక్షణ లభిస్తోందా? 4

అంగళ్లు, పుంగనూరులో ఘటనా స్థలంలో లేనివారిపై కేసులా? : ధూళిపాళ్ళ 8

హత్యా రాజకీయాలకు జగన్ అండ : బుద్దా వెంకన్న 9

రాష్ట్రంలో పెరుగుతున్న దళితులపై దాడులు, మత్తు పదార్థాల అక్రమ రవాణా 17

## ఉత్తరాంధ్రపై జగన్‌రెడ్డి మొసలి కన్నీరు...

# సాగునీటి ప్రాజెక్టులకు మొండి చెయ్యి

- నాగావళి, వంశధార అనుసంధానంతో ఉత్తరాంధ్ర రుణం తీర్చుకుంటా
- పోలవరం సహా సాగునీటి ప్రాజెక్టులను నాశనం చేసిన వైసీపీ బఫూన్స్
- పోలవరంపై చివరకు చేతులు ఎత్తేసిన ముఖ్యమంత్రిపై చంద్రబాబు ధ్వజం

సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరిలో భాగంగా రాయలసీమలో ప్రారంభించి, కృష్ణా.. గోదావరి.. వంశధార.. నాగావళి నదుల ఆధారంగా నిర్మాణంలో ఉన్న పలు కీలక ప్రాజెక్టులను గత పదిరోజులుగా చంద్రబాబు పరిశీలించారు.

"నాగావళి, వంశధార నదులు ఉత్తరాంధ్ర ప్రాంతానికి చాలా కీలకమైన నదులు. ఈ రెండు నదులతో పాటు, ప్రధాన నదులైన గోదావరి, కృష్ణా, పెన్నా అను సంధానంతో రాష్ట్రానికి నీటి సమస్యే లేకుండా చేయవచ్చు. గోదావరిపై నిర్మించే పోలవరం ఎడమప్రధాన కాలువను ఉత్తరాంధ్రసుజల ప్రవంతిద్వారా వంశధార, నాగావళికి కలపవచ్చు. మధ్యలో అనేక రిజర్వాయర్లు నింపవచ్చు. ఇప్పటికీ 100, 120 టీఎంసీల వంశధార నీళ్లు సముద్రంలోకి పోతున్నాయి. వాటిని వినియోగించుకోవడంతో పాటు, గోదావరి నీటిని సద్వినియోగం చేసుకుంటే, ఉమ్మడి శ్రీకాకుళం, ఉమ్మడి విజయనగరం జిల్లాలకు నీటి ఎద్దడేఉండదు"అని చంద్రబాబు వివరించారు.

ఉత్తరాంధ్రలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల్ని ప్రారంభించి, వాటిని పూర్తిచేసిన ఘనత టీడీపీదే. ఈ ముఖ్యమంత్రి నాలుగేళ్లలో ఒక్కప్రాజెక్ట్ పూర్తిచేసింది లేదు. టీడీపీ నిర్మించిన వాటిని సమర్థవంతంగా నిర్వహించలేక గాలికి వదిలేశాడు. అయినా ఉత్తరాంధ్రపై కపట ప్రేమ నటిస్తూ మొసలి కన్నీరు కారుస్తున్నారని చంద్రబాబు ఆక్షేపించారు.

విజయనగరం జిల్లాలో నాగావళి, చంపావతి, గోస్తనీ, కందివలసగెడ్డ, నదులు ఉంటే, మొత్తంభూమి 15.56లక్షల ఎకరాలైతే, దానిలో సాగుభూమి 8.32లక్షల ఎకరాలు. నీటి సదుపాయం ఉన్నది కేవలం 3.77లక్షల ఎకరాలకే. జిల్లాలో సగటు వర్షపాతం 920 మిల్లీమీటర్లు అని అయన తెలిపారు.

శ్రీకాకుళం జిల్లాలో నాగావళి, వంశధార, సువర్ణముఖి, వేగావతి, మహేంద్రతనయ, గోముఖి, చంపావతి, బహుదా, కుంబికోటగెడ్డ నదులున్నాయి. మొత్తం భూమి 14.4 లక్షల ఎకరాలైతే, సాగుభూమి 9 లక్షల ఎకరాలు. నీటి సదుపాయం ఉన్నది 6.4లక్షల ఎకరాలకు. జిల్లాలో సగటు వర్షపాతం 1162మిల్లీ మీటర్లు. రాష్ట్రంలో ఎక్కువ వర్షపాతం నమోదయ్యేది ఈ జిల్లాలోనే అని అయన వివరించారు.

అనుకున్న విధంగా ప్రాజెక్టుల్ని పూర్తి చేస్తే ఉమ్మడి విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో 30 లక్షల ఎకరాలకు నీళ్లు అందిస్తే... ఇక్కడి ప్రజల ఆదాయం రెండింతలు పెరిగి పరిశ్రమలు కూడా ఏర్పాటవుతాయని,వంశధార నిర్వాసితులకు పూర్తిన్యాయం చేస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు. విజయనగరం జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల నేటిస్థితిని చంద్రబాబు వివరించారు.



**తారకరామతీర్థ సాగర్ రిజర్వాయర్ :**

మొత్తం అయకట్టు 16,538 ఎకరాలు. 8,172 ఎకరాల స్థిరీకరణ. ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.471కోట్లు. టీడీపీ ప్రభుత్వం రూ.104కోట్లు ఖర్చుపెట్టి, 41శాతం పనులు పూర్తిచేసింది. ఈ ప్రభుత్వం కేవలం రూ.57కోట్లు పెట్టింది. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో నిర్మాణపనులు ఎక్కడివక్కడే అగిపోయాయి. ప్రాజెక్ట్ నిర్మాణం యొక్క ప్రధాన ఉద్దేశం.. చంపావతి నదికి అడ్డంగా బ్యారేజ్ నిర్మాణం..డైవర్షన్ కెనాల్... రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువలతో డెంకాడ ఆయకట్టుకు నీరు అందించడం.

**మద్దువలస రిజర్వాయర్ స్టేజ్ -2 :**

సువర్ణముఖి నదిపై మద్దువలస స్టేజ్-2 ప్రాజెక్ట్‌తో కుడిప్రధాన కాలువ పొడిగింపుతో 4 మండలాలకు సాగునీరు. టీ.సిగడాం, పొందరూరు, లావేరు, ఎచ్చెర్ల మండలాల్లో 12,500ఎకరాలకు నీళ్లు అందుతాయి. ప్రాజెక్ట్ అంచనావ్యయం రూ.99.77 కోట్లు.టీడీపీప్రభుత్వంలో రూ.3.26 కోట్లు ఖర్చుపెట్టాం. వైసీపీ వచ్చాక.1.30కోట్లు ఖర్చుపెట్టి, కాంట్రాక్టర్లకు మేలుచేసి, పనుల్ని ప్రీక్లోజ్ చేసింది. సమైక్య రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ప్రాజెక్ట్ పూర్తిచేశాను. మేం ఖర్చు పెట్టిన 3.26 కోట్లు చిన్నచిన్న పనులకు.

**తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్ట్ :**

రెండుజిల్లాల ఉమ్మడి ప్రాజెక్ట్. మొత్తం అయకట్టు 1.95 లక్షల ఎకరాలు. ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.1396కోట్లు. టీడీపీ ప్రభుత్వంలో రూ.237 కోట్లతో పనులు వేగంగా జరిగేలా చూశాం. ఈ ప్రభుత్వం రాగానే మొక్కుబడిగా రూ.12కోట్లుపెట్టి, పనులు ఆపేసింది. భూ సేకరణ సమస్యలు తొలగించ లేదు.. పెండింగ్ బిల్లులు చెల్లించలేదు... దాంతోపనులు ఆగిపోయాయి. ఈ ప్రాజెక్ట్‌లో 16 టీంసీలు నిల్వ చేయవచ్చు. 200లకు పైగా గ్రామాలకు తాగునీరు అందించవచ్చు. రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో అతిముఖ్యమైన ప్రాజెక్ట్. వెనుకబడిన గిరిజన ప్రాంతాలకు ఎంతో ఉపయోగపడుతుంది.

**నాగావళి - వంశధార నదుల అనుసంధానం :**

మొత్తం ఆయకట్టు 10వేల ఎకరాలు. హీరమండలం జలాశయం నుంచి ఆముదాలవలస సమీపంలోని నారాయణపురం బ్యారేజ్ వరకు నీటిని తరలించ వచ్చు. వంశధార బేసిన్ నుంచి 10టీఎంసీల నీటిని ఉపయోగించుకోవచ్చు. 6 లిఫ్టులతో అదనంగా 10వేల ఎకరాలకు నీళ్లు అందింవచ్చు. ఆముదాలవలస, బూర్జ, ఎచ్చెర్ల, శ్రీకాకుళం, పొందూరు మండలాలకు సాగు, తాగునీరు అందించ వచ్చు. టీడీపీ హాయాంలో పనులు ప్రారంభించాం. వైసీపీ ప్రభుత్వం రూపాయి ఖర్చుపెట్టలేదు

**వంశధార ప్రాజెక్ట్ స్టేజ్ -2 (కుడిప్రధాన కాలువ ఫేస్-2) :**

ప్రాజెక్ట్ కింద మొత్తం అయకట్టు 40వేల ఎకరాలు. స్థిరీకరణ అయకట్టు 2,10,510 ఎకరాలు. అంచనావ్యయం : రూ.3,046.30కోట్లు. టీడీపీ హయాంలో రూ.871 కోట్లు ఖర్చుపెట్టాం. 2017లో నిర్వాసిత కుటుంబాలకు ప్యాకేజీ అందించాం. ఈ ప్రభుత్వం వచ్చాక రూ.352.72 కోట్లు ఖర్చుపెట్టింది. నాలుగేళ్లలో మిగిలిన పనులు పూర్తిచేయలేకపోయింది. భూమిలిచ్చిన వారికి పరిహారం ఇవ్వలేదు.

**వంశధార-బహుదా నదుల అనుసంధాన ప్రాజెక్ట్ :**

మొత్తం అయకట్టు 1,30,000 ఎకరాలు. ప్రాజెక్ట్ అంచనావ్యయం రూ.6,500 కోట్లు. టీడీపీప్రభుత్వం అంచనాలు ఆమోదించి పనులు ప్రారంభించింది. ఈ ప్రభుత్వం నాలుగేళ్లలో రూపాయి కేటాయించలేదు. ఈ ప్రాజెక్ట్‌తో ఇచ్ఛాపురం, పలాస, పాతపట్నం నియోజకవర్గాల్లోని 7మండలాలకు లబ్ధి కలుగుతుంది.

**బాబూ జగ్జీవన్ రామ్ ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి ప్రాజెక్ట్ :**

63.2 టీఎంసీల గోదావరి నీటిని పోలవరం ఎడమకాలువ ద్వారా తరలించి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు నీళ్లు అందించడం. మొత్తం ఆయకట్టు 8లక్షల ఎకరాలు. 1035 గ్రామాలకు తాగునీరు. ప్రాజెక్ట్ అంచనావ్యయం రూ.17,050 కోట్లు. టీడీపీహాయాంలో ఫేజ్-1 కింద రూ.2022 కోట్లతో పనులకు అనుమతులు ఇచ్చాం. ఫేజ్-1 లో ప్యాకేజీ 1 కింద రూ.12.67 కోట్లతో పనులు పూర్తిచేశాం. ఈప్రభుత్వం వచ్చాక రూ.5.79 కోట్లు ఖర్చుపెట్టి, పనులు అపేసింది.

**పోలవరం ఎడమ ప్రధాన కాలువ :**

మొత్తం ఆయకట్టు 4లక్షల ఎకరాలు. ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.4,202.69 కోట్లు. దీనిద్వారా 23.44 టీఎంసీల నీటిని విశాఖపట్నం ప్రజలు తాగడానికి వినియోగించవచ్చు. టీడీపీహయాంలో 71శాతం పనులు పూర్తిచేశాం. ఈ ప్రభుత్వం వచ్చాక మిగిలిన పనిని గాలికి వదిలేసింది. ఒక్క అంగుళం పనిచేయలేదు. ఈ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్రకు ఎంతో కీలకం. ఇదీ మొత్తంగా ఉత్తరాంధ్రప్రాంత సాగునీటి ప్రాజెక్టుల సమగ్ర సమాచారం. అధికారంలోకి రాగానే వంశధార-నాగావళి నదులపై ఉన్న అన్ని ప్రాజెక్టుల్ని పూర్తిచేస్తాం. రెండునదుల నీటిని సద్వినియోగం చేసుకొని ఉత్తరాంధ్ర జిల్లాల రుణం తీర్చుకునేది తెలుగుదేశంపార్టీనే.

**పోలవరం కట్టలేనని చేతులెత్తేయడమే జగన్ క్రెడిబులిటీ**

ఈ నాలుగేళ్లలో వీళ్లు ఎక్కడా ఒక్క ప్రాజెక్ట్ కట్టలేదు. వీళ్లుకట్టిన గైడ్ బండ్ కూడా కొట్టుకుపోయింది. టీడీపీ హయాంలో నిర్మించిన వాటిని తాము నిర్మించామని గొప్పలు చెప్పుకుంటున్నారు. ప్రాజెక్టులపై ఈ ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి అవగాహనలేదు. ప్రశ్నిస్తే అహంకారంతో, ఒళ్లంతా పొగరుతో మాట్లాడతారు. కేంద్రాన్ని నిధుల అడగటానికి ధైర్యంలేక, నిర్వాసితులకు న్యాయం చేయక, మొత్తం ప్రాజెక్టునే గోదాట్లో ముంచేసి, సిగ్గు లేకుండా తాను చేసిందాన్ని సమర్థించుకుంటున్నాడు. పోలవరం పూర్తి చేయడానికి పలు గడువులు పెట్టి, విఫలమై చివరకు ఇప్పుడు కట్టలేనని చేతులెత్తేశాడు... ఇదీ జగన్ అనే వ్యక్తి క్రెడిబులిటీ. బఫూన్స్ మాటలు, చేతలు ఎలా ఉంటాయో చెప్పడానికి పోలవరం నిర్మాణంపై వీళ్ల నిర్వాకమని అని చంద్రబాబు ఎద్దేవా చేశారు.



## సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి యాత్ర విజయవంతం



(మొదటి పేజీ తరువాయి)

జగన్ పాలనలో నిరుద్యోగం పెరిగిపోయిందని.. తెలుగుదేశం అధికారంలోకి వస్తే పెట్టుబడులు, పరిశ్రమలు వస్తాయని..యువతకు 20లక్షల ఉద్యోగాలు వచ్చేలా చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. నాకు మద్దతిచ్చి యువత నిర్భయంగా ఉండొచ్చని అయన అన్నారు.

సొంత బాబాయిని చంపి నాపై అరోపణ చేసి, కోడికత్తి డ్రామా ఆడి ఆ కుర్రాడ్ని అరేళ్లుగా జైల్లో మగ్గేటట్లు చేసి.. పలు ఇతర దురాగతాలకు పాల్పడినందునే ముఖ్యమంత్రిని నేను సైకో అంటున్నానని చంద్రబాబు వివరించారు. కోడికత్తి శ్రీనివాస్‌ని కూడా చంపి.. అది కూడా నేనే చేశానని చెప్పగలిగే ఘనుడు జగన్ అని చంద్రబాబు ఎద్దేవా చేశారు.

"ఒక చెంపమీద కొడితే ఇంకో చెంప చూపించేందుకు నేను సిద్ధంగా లేను. పోలీసుల వైసీపీ నేతలు చేస్తున్న నేరాల్లో భాగస్వాములు కావొద్దు.నేను పోలీసులను గౌరవిస్తా... నాడు ఈ పోలీసులు సమర్థవంతంగా పనిచేశారు. ఇప్పుడు ఆ పోలీసులే అక్రమ కేసులు పెడుతున్నారు. ప్రజలను వేధిస్తున్నారు.నాడు ముద్దులు పెట్టిన జగన్..ముద్దులు పెట్టిన జగన్ ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నాడు. మన అచ్చెన్నాయుడును ఎంత దారుణంగా అరెస్టు చేశారో చూశారు కదా. ఇదీ జగన్ తీరు" అని చంద్రబాబు వివరించారు.

గిరిజనులకు నాడు 18 ప్రత్యేక పథకాలు తీసుకువచ్చాను. ఐదేళ్లలో 15 వేల కోట్లు గిరిజనుల కోసం ఖర్చు పెట్టాను. ఏకలవ్య స్కూల్ తెచ్చాను, 95 కోట్లతో సెల్ టవర్లు ఏర్పాటుచేశాం, బెస్ట్ అవెయిలబుల్ స్కూళ్ల పథకం ఇచ్చాం, గోరుముద్దపథకం ఇచ్చా... నాడు ఉన్న పథకాలు అన్నీ ఇప్పుడు రద్దు అయ్యాయి. జగన్ ఒక్క పథకం కూడా గిరిజనుల కోసం అమలు చేయకుండా వారిని మోసగించాడని చంద్రబాబు తెలిపారు. ఇరిగేషన్ రంగాన్ని కుదేలు చేసి, పోలవరం ప్రాజెక్టును చంపేసి, యువత భవిష్యత్‌ను నాశనంచేసి, వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసి, రాష్ట్ర భవిష్యత్‌ను అంధకారం చేసిన ముఖ్యమంత్రి నాపై హత్యాయత్నం కేసు పెట్టే కుట్రకు దిగజారాడని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

చైతన్యరథం

# ఎన్నికల సంఘం సభ్యుల నియామకంపై సుప్రీం కోర్టు ఆదేశానికి విరుద్ధంగా బిల్లు

- త్రిసభ్య ఎంపిక కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి ఉండాలన్న కోర్టు
- బదులుగా కేంద్ర కేబినెట్ మంత్రికి చోటు కల్పిస్తూ రాజ్యసభలో బిల్లు
- సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయానికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వం రెండవ చర్య

కేంద్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టులకు మధ్య ఉన్న అభిప్రాయభేదాలు మరోసారి బయటపడ్డాయి. దేశ ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇద్దరు కమిషనర్ల నియామకంలో భారత ప్రధాన న్యాయమూర్తికి స్థానం కల్పించటానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించలేదు. గురువారంనాడు రాజ్యసభలో కేంద్రం ప్రవేశపెట్టిన ఒక బిల్లులో ఈ విషయం వెల్లడైంది. కేంద్ర ఎన్నికల సంఘ సభ్యుల నియామకంపై పలు వివాదాలు రేకెత్తిన నేపథ్యంలో ఈ అంశం ఈ సంవత్సరం మార్చిలో సుప్రీం కోర్టు ముందుకు వచ్చింది. అప్పటివరకు కేంద్ర ప్రభుత్వ సిఫార్సుపై రాష్ట్రపతి ప్రధాన ఎన్నికల కమిషనర్, మరో ఇద్దరు కమిషనర్ లను నియమించేవారు. కొన్ని విషయాల్లో ఎన్నికల సంఘం చర్యలు వివాదాస్పదమయ్యాయి.

ఈ నేపథ్యంలో ఐదుగురు న్యాయ మూర్తుల సుప్రీంకోర్టు ధర్మాసనం ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం ఒక త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. అందులో ప్రధానమంత్రి, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు, భారత ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉండాలని కూడా సూచించింది. అయితే.. ఈ ఆదేశం పార్లమెంట్ చేసే చట్టాలకు లోబడి ఉంటుందని ధర్మాసనం తెలిపింది.

కేంద్రం నిన్న రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లులో.. భారత ప్రధాన న్యాయమూర్తి స్థానంలో ప్రధానమంత్రి సూచించిన కేంద్ర మంత్రి త్రిసభ్య కమిటీలో సభ్యునిగా ఉంటారని ప్రతిపాదించింది. కేంద్ర కేబినెట్ సెక్రటరీ నాయకత్వంలో ఒక త్రిసభ్య సెలక్షన్ కమిటీ ఐదు పేర్లతో కూడిన ఒక ప్యానెల్ ను సూచిస్తే.. ప్రధాని నాయకత్వంలోని త్రిసభ్య కమిటీ ఎన్నికల సంఘం సభ్యుల నియామకంపై నిర్ణయం తీసుకుంటుంది. లోక్ సభలో గుర్తించబడిన ప్రతిపక్ష నాయకుడు లేనప్పుడు అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ నాయకుడు త్రిసభ్య కమిటీలో ఉంటారని బిల్లులో స్పష్టం చేశారు.

సుప్రీం కోర్టు అభిప్రాయాలకు భిన్నంగా కేంద్ర ప్రభుత్వం చట్టపరమైన చర్యలు చేపట్టటం ఇటీవలి కాలంలో ఇది రెండోసారి. ఢిల్లీలో ప్రభుత్వ అధికారుల నియామకాలు, బదిలీల అధికారం నిర్దేశించబడిన అంశాల్లో తప్పితే పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికే ఉంటుందని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వగా.. దీనికి భిన్నంగా కేంద్రం ఆర్డినెన్స్ జారీ చేసి.. ప్రస్తుత వర్షాకాల సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టి ఉభయ సభల ఆమోదం కూడా పొందింది.

## రాష్ట్రంలో పోలీసులకూ రక్షణ లేని అరాచక పాలన: చంద్రబాబు

అమరావతి: ఏపీలో పోలీసులకు కూడా రక్షణ లేని అరాచక పాలన కొనసాగుతోందని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు విమర్శించారు. వైసీపీ ఎమ్మెల్యే అనుచరులు అనంతపురంలోని ఎస్‌ఈబీ పోలీసు స్టేషన్‌పై దాడి చేయటమే ఇందుకు నిదర్శనమన్నారు. అక్రమ మద్యం కేసులో పట్టుబడిన వ్యక్తిని విడిచిపెట్టాలంటూ దాడి చేస్తారా అని ప్రశ్నించారు. పోలీసులను చితకబాదడాన్ని పోలీసు పెద్దలు, పాలకులు ఎలా సమర్థించుకుంటారని అడిగారు. మహిళా పోలీసులను బయటకు ఈడ్చుకెళ్లడాన్ని ఎలా సమర్ధించుకుంటారు? దాడిలో వైసీపీ కార్యకర్తలతోపాటు వాలంటీర్లు కూడా పాల్గొనడం దారుణమన్నారు. ఒక నేరగాడికి అధికారం ఇచ్చినందుకు భయం భయంగా బతకాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

## పోలీసు స్టేషన్‌పై దాడి వైసీపీ నేతల సైకోయిజానికి పరాకాష్ట: లోకేష్

అనంతపురం ఎస్‌ఈబీ పోలీసు స్టేషన్‌పై వైసీపీ నేతల దాడి హేయమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. అక్రమ మద్యం కేసులో పట్టుబడిన వ్యక్తిని వదిలి పెట్టాలంటూ పోలీసు స్టేషన్‌పై వైసీపీ నేతలుదాడి చేసి పోలీసు లను దుర్భాషలాడటం వైసీపీ నేతల సైకోయిజానికి పరాకాష్టగా అభివర్ణించారు. పోలీసులపై దాడి చేసిన వైసీపీ నేత సాకే చంద్రశేఖర్‌ను కఠినంగా శిక్షించాలన్నారు. జగన్ పాలనలో మహిళా పోలీసులకే రక్షణ లేకపోతే.. ఇక సామాన్య మహిళల పరిస్థితేమిటని లోకేష్ ప్రశ్నించారు.

## అంగళ్లు, పుంగనూరు ఘటనలపై సీబీఐ విచారణ కోసం ఢిల్లీకి ఏపీ టీడీపీ నేతలు

అమరావతి: అంగళ్లు, పుంగనూరు ఘటనలపై కేంద్రానికి ఫిర్యాదు చేసేందుకు రెండు రోజుల్లో ఏపీ టీడీపీ నేతలు ఢిల్లీకి వెళ్లనున్నారు. టీడీపీ బృందం ఈ మేరకు ప్రధాని మోదీ అపాయింట్మెంట్ కోరినట్లుగా తెలిసింది. రాష్ట్రపతిని, కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను కూడా టీడీపీ నేతలు కలిసే అవకాశం ఉంది. అంగళ్లు, పుంగనూరు ఘటనలపై సీబీఐ విచారణ జరపాలని టీడీపీ నేతలు కోరనున్నారు. 11 మంది టీడీపీ నేతల బృందం ఢిల్లీ వెళ్లనున్నట్లు తెలిసింది.

## బాబు రావాలి... రాష్ట్రం గెలవాలి చంద్రయాన్ పేరుతో నారా లోకేష్ ట్వీట్




అమరావతి: సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి గ్రాండ్ సక్సెస్. బాబు రావాలి... రాష్ట్రం గెలవాలి అంటూ చంద్రయాన్ పేరుతో నారా లోకేష్ ట్విట్టర్‌లో వీడియో విడుదల చేశారు. చంద్రబాబునాయుడు నిర్వహించిన సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసం పై యుద్ధభేరి గ్రాండ్ సక్సెస్ అంటూ గురువారం ట్వీట్ చేశారు. 10 రోజుల్లో 3 వేల కిలోమీటర్ల చంద్రబాబు పర్యటనపై వీడియో విడుదల చేశారు. 10 రోజులు... 15 ప్రాజెక్టులు... 20 జిల్లాలు... 30 నియోజకవర్గాలు... 35 ప్రజెంటేషన్లు, రోడ్ షోలు, బహిరంగ సభలు... 3000 కిలోమీటర్లు... బెదిరింపులకు భయపడలేదు. రాళ్ళదాడులను లెక్క చేయలేదు... జలం కోసం...జనం కోసం... సాగునీటి కోసం... రైతు బాగుకోసం...నీళ్ల కోసం ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన చంద్రుడు. నాయుడే ప్రజా నాయకుడు అని లోకేష్ ట్వీట్ చేశారు.

# పార్లమెంట్ చట్టం వ్యక్తిగత డిజిటల్ డేటాకు పూర్తి రక్షణ కల్పిస్తుందా?

- ఉభయ సభలు ఆమోదించిన డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు
- డిజిటల్ నాగరికులకు సంక్రమించనున్న కొన్ని హక్కులు
- వ్యక్తిగత గోప్యతను ఉల్లంఘిస్తే భారీ జరిమానా
- ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థలపై ఎట్టి ఆంక్షలు ఉండవు
- కంపెనీల కొన్ని డిమాండ్లను బిల్లులో చేర్చిన ప్రభుత్వం
- బిల్లులోని కొన్ని ప్రతిపాదనలపై ఆందోళన




రాజ్యసభ డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటె క్షన్ బిల్లును బుధవారం ఆమోదించడంతో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ బిల్లు త్వర లో రాష్ట్రపతి ఆమోదంతో చట్టం కానుంది. లోక్ సభ తన ఆమోదాన్ని గతవారం తెలిపింది.

వ్యక్తిగత గోప్యత మీద తీవ్రస్థాయిలో దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యం లో ఈబిల్లు/చట్టంపై ఆసక్తి రేకెత్తింది. వ్యక్తి గత గోప్యత అనేది రాజ్యాంగం 21వ అధి కరణ స్ఫూర్తి మేరకు పౌరుల ప్రాథమిక హక్కు అని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినప్పటి నుండి ఈ విషయం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

### బిల్లు నేపథ్యం

ప్రపంచ వ్యాప్తంగా సోషల్ మీడియా విపరీతంగా విస్తరించి అన్ని వర్గాల ప్రజలు ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, యూ ట్యూబ్ వంటి మాధ్యమాలను ఎక్కువగా వినియోగిస్తుండటంతో వ్యక్తిగత గోప్యతపై ఆందోళనలు పెల్లుబుకుతున్నాయి. ఈ సం స్థలు వాటిని వాడుకునే వ్యక్తుల వ్యక్తిగత సమాచారాన్నివారి అనుమతి లేకుండా సేక రించి పలు ఇతర అవసరాలకు, ప్రయోజ నాలకు వినియోగించటం.. ఇందులో భాగ ంగా గోప్యత కోల్పోవటంతో అభ్యంతరా లు, ఆందోళనలు పెరుగుతూ వస్తున్నాయి.

2005-2011 కాలంలో ప్రముఖ సోష ల్ మీడియా సంస్థ ఫేస్ బుక్, ఈ మాధ్య మాన్ని వాడేవారి వ్యక్తిగత సమాచారాన్ని వారి అనుమతి లేకుండా మూడవ పార్టీకి అమ్ముకుని వంద బిలియన్ డాలర్ల లాభా న్ని పొందటం తీవ్ర కలకలం రేకెత్తించింది. అతి వేగంగా విస్తరిస్తున్న సోషల్ మీడియా ప్రపంచంలో వ్యక్తిగతసమాచారం ఒక 'వ్యా పార వస్తువు'గా మారిందనటానికి ఇదొక ఉదాహరణ. అ విధంగా సేకరించిన వ్యక్తు ల సమాచారాన్ని దుర్వినియోగం చేసే అవ కాశం ఉండటంతో దాని గోప్యతను కాపా డటానికి పలుదేశాలు చట్టాలు చేశాయి.

2018లో యూరోపియన్ యూనియన్ రూపొందించిన 'సాధారణ సమాచార రక్ష ణ నియమావళి'సమాచార గోప్యత కాపాడే దిశలో అత్యంత కఠినమైనదిగా భావిస్తున్నా రు. అమెరికా రూపొందించిన చట్టం దీని తర్వాతి స్థానాన్ని ఆక్రమిస్తుంది.

దాదాపు 5 సంవత్సరాలుగా భారత ప్రభుత్వం, సోషల్ మీడియా సంస్థలు, ఇత ర కంపెనీలు,పౌర సంఘాలు జరిపిన చర్చల నేపథ్యంలో పలు సవరణలతో కేంద్రం డిజిటల్ డేటా ప్రొటెక్షన్ బిల్లును పార్లమెం ట్‌లో ప్రవేశపెట్టి ఉభయ సభల ఆమోదం పొందింది.

### డిజిటల్ ప్రైవసీ అంటే ఏమిటి?

వ్యక్తిగత గోప్యత అనేది ప్రాథమిక హ క్కుగా గుర్తించబడినప్పుడు పౌరుల వ్యక్తి గత సమాచారాన్ని బహిరంగం చేయటం, వారి అనుమతి లేకుండా ఇతర ఉద్దేశాలకి వినియోగించటం గోప్యతను ఉల్లంఘించ టం.. తద్వారా ఆయా వ్యక్తుల హక్కులను కాలరాయటమే అవుతుంది. ప్రపంచ వ్యా ప్తంగా దాదాపు అన్నివర్గాల ప్రజలు ఇంట ర్నెట్, సామాజిక మాధ్యమాలను విపరీతం గా వినియోగిస్తూ..అందులోభాగంగా తమ వ్యక్తిగత సమాచారం,అభిప్రాయాలను వెల్ల డిస్తుంటారు. అట్టి వ్యక్తి గత సమాచారాన్ని ఇతరులు దుర్వినియోగం చేయకుండా చూ డటమే డిజిటల్ ప్రైవసీ (గోప్యత).

### బిల్లు ఉద్దేశం

వ్యక్తిగత సమాచారానికి రక్షణ కల్పిస్తూ నే.. అట్టి సమాచారాన్ని చట్టబద్ధమైన కార్య క్రమాలకు వాడుకునే విధంగా వీలు కల్పిం చటం డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు ముఖ్య ఉద్దేశం. ఈ దిశగా ప్రభుత్వా ం, ఇతర సంస్థలు వ్యక్తిగత సమాచారాన్ని వాడుకునేటప్పుడు అనుసరించాల్సిన పద్ధతులు, నియమావళిని ఈ చట్టం ప్రతి పాదించింది. డిజిటల్ పౌరులకు కొన్ని హక్కులు కల్పిస్తూ.. వ్యక్తుల సమాచారాన్ని పొందిన సంస్థలు దాన్ని వినియోగించే టప్పుడు అనుసరించవలసిన నియమా వళిని ఈ బిల్లు స్పష్టం చేసింది.

### బిల్లులోని ప్రధానాంశాలు

### డిజిటల్ డేటా బిల్లు ప్రకారం:

1. డిజిటల్ మాధ్యమాల వినియోగదారు లకు సంబంధించిన ఎటువంటి సమాచారాన్ని మరియు ఎందుకు సేకరిస్తు న్నాయో ఆయా కంపెనీలు వారికి స్పష్టంగా చెప్పాలి.
2. అట్టి సమాచారాన్ని దుర్వినియోగం చేసి వ్యక్తిగత గోప్యతను ఉల్లంఘించిన ప్రతిసారి ఆయా కంపెనీలు రూ.250 కోట్ల జరిమానా చెల్లించాలి.
3. సమాచార గోప్యతకు సంబంధించిన అన్ని అంశాల అమలు పర్యవేక్షణకు డేటా ప్రొటెక్షన్ బోర్డ్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేయాలి.
4. డిజిటల్ మాధ్యమాల వినియోగదారు లకు తమ వ్యక్తిగత సమాచారాన్ని మార్పు చేసే, తొలగించే హక్కు ఉంటుంది.
5. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం సెక్షన్ 43ఎ ప్రకారం సమాచారాన్ని దుర్విని యోగం చేసిన కంపెనీలు నష్టపరిహా రం(కాంపెన్సేషన్) చెల్లించాలన్న నిబం ధనను ఈ డిజిటల్ బిల్లు ద్వారా తొలగించబడింది.
6. వ్యక్తిగత సమాచార వినియోగానికి సం బంధించి ప్రభుత్వాలు, వాటి ఏజెన్సీ లకు ఈ బిల్లు నిబంధనల నుండి మిన హాయింపు కల్పించారు. దేశ ఐక్యత మరియు సార్వభౌమాధిత్యాలను కాపా డటం మరియు దేశ భద్రత కోసం ఈ మినహాయింపు ఇస్తున్నట్లు బిల్లులో పేర్కొన్నారు.
7. తాము సేకరించిన సమాచారాన్ని ఇత ర అవసరాలకు వాడటానికి ఏయే సం స్థలకు అందించారో ఆయా సంస్థలు వెల్లడించాలని బిల్లు పేర్కొన్నా.. చట్ట బద్ధమైన అవసరాలకు సేకరించినప్పు డు చేయవలసిన అవసరం లేదని మినహాయింపు.

### వ్యక్తుల అనుమతి అవసరం

చట్టబద్ధమైన అవసరాలకు డిజిటల్ పర్సనల్ డేటా వినియోగించేటప్పుడు కూడా ఆయా వ్యక్తుల అనుమతి అవసరం. దీనికోసం వారికి ఎటువంటి సమాచారం, ఎందుకు కావాలో వివరిస్తూ నోటీసు ఇవ్వాల్సివుంటుంది. ఆయా వ్యక్తులు వారిచ్చిన అనుమతిని ఎప్పుడైనా వెనక్కు తీసుకోవచ్చు. 18 సంవత్సరాల లోపు వయసున్నవారి తరపున వారికి చెందిన అధికారిక గార్డియన్ అనుమతి పొందాలి.

### చట్టం ఏమేరకు రక్షణ కల్పిస్తుంది?

సుదీర్ఘకాల చర్చల అనంతరం చట్టం కానున్న డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు.. విస్తృత డిజిటల్ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసే తమ లక్ష్యంలో ఒక భాగంగా కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. బిల్లుపై కొన్ని విమర్శలు కూడా వచ్చాయి. ముఖ్యంగా ప్రభుత్వాలు, ప్రభుత్వ సంస్థలకు బిల్లు పరిధి నుంచి మినహాయింపులు ఇవ్వటం ద్వారా ఇది దుర్వినియోగానికి దారితీసి వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగే అవకాశం ఉందని కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అదుపులేకుండా విస్తరిస్తున్న సోషల్ మీడియా యుగంలో వ్యక్తిగత సమాచార గోప్యత కాపాడేందుకు ఇది ఉపయోగకర మైన అడుగని.. అమలు అనుభవంతో తగు సవరణలు రానున్న కాలంలో చేపట్ట వచ్చని బిల్లు సమర్థకుల అభిప్రాయం.

బిల్లు అమలుకు అవసరమైన నియ మావళిని కేంద్రం త్వరలో రూపొందించి విడుదల చేస్తుందని.. దాని ద్వారా కొన్ని విషయాలకు సంబంధించి స్పష్టత వస్తుం దని డిజిటల్ రంగ నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా కోట్ల సంఖ్య లో ఉండే వినియోగదారుల అనుమతి పొందే విషయంపై కొన్ని అనుమానాలు వ్యక్తమౌతున్నా యి. ఎట్టి చట్టాలనైనా.. వాటిలోని లొసుగులను పసిగట్టి ఉల్లంఘించే సమర్థత సోషల్ మీడియా కంపెనీలకు ఉందని.. కొత్త చట్టం అమలు అను భవంతో అట్టి ఉల్లంఘనలను పటిష్టంగా నివారించాలని నిపుణులు కోరుకుంటున్నారు.

మొత్తం మీద.. డిజిటల్ నాగరికుల వ్యక్తి గత సమాచారం, గోప్యతలను కాపాడటా నికి ఈ కొత్త చట్టం ఆహ్వానించదగినదని విస్తృత అభిప్రాయం.

# 2400 కి.మీ. మైలురాయిని చేరుకున్న యువగళం!

## దొడ్లేరులో ఎత్తిపోతల పథకానికి లోకేష్ శిలాఫలకం / నేడు క్రోసూరు బహిరంగసభలో యువనేత ప్రసంగం









పెదకూరపాడు: సైకో పాలనపై సమర శంఖం పూరిస్తూ జనగళమే యువగళంగా యువనేత లోకేష్ ప్రారంభించిన చారిత్రాత్మక పాదయాత్ర మహాప్రభంజనమై సాగుతూ 180వ రోజు పెదకూరపాడు నియోజ కవర్గం దొడ్లేరులో 2400 కి.మీ. మైలురా యిని చేరుకుంది. ఈ సందర్భంగా ఎత్తి పోతల పథకానికి లోకేష్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దీనివల్ల పెదకూరపాడు నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమ స్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. మాచాయపాలెం శివారు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన యువనేత పాద యాత్రకు దారిపొడవునా జనం బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా మహిళలు లోకేష్‌కు ఎదురేగి హారతులతో నీరాజనాలు పడుతూ గ్రామాల్లోకి స్వాగతించారు. మహిళలు, యువత వృద్ధులను కలిసిన లోకేష్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెరిగిన విద్యుత్ బిల్లులు, ఇంటిపన్నులు, నిత్యావసర వస్తువుల ధరలతో బతుకుబండి లాగడం భారంగా ఉందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. మరికొద్ది రోజుల్లో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలకు పరిష్కారం చూపుతుందని భరోసా ఇస్తూ యువనేత ముందుకు సాగారు.

అనంతవరంలో టిడిపి అభిమానులు ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని లోకేష్ ఆవిష్కరించారు. మాచాయపాలెం నుంచి ప్రారంభమైన పాదయాత్ర చంద్రాజుపాలెం, కందిపాడు, దొడ్లేరు, అనంతవరం మీదుగా క్రోసూరు శివారు క్యాంప్ సైట్ కు చేరుకుంది. 180వరోజు యువనేత లోకేష్ 18.9 కి.మీ. ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2410.5 కి.మీ.ల మేర పూర్తయింది. యువగళం పాదయాత్రలో భాగంగా క్రోసూరులో శుక్రవారం సాయంత్రం జరిగే బహిరంగసభలో యువనేత లోకేష్ ప్రసంగిస్తారు.















### బందిపోట్లను తలదన్నేలా
## ఇసుక మాఫియాల ఆగడాలు!

కందిపాడులో ఓ ఇసుక లారీని గమనించిన లోకేష్ సెల్ఫీ దిగుతూ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో వైసిపి ఇసుకాసురులకు కోర్టు తీర్పులంటే లెక్కలేదు. పెదకూరపాడు నియోజకవర్గం కందిపాడు శివార్లలో వైసిపినేతలు యథేచ్ఛగా ఇసుక తవ్వి తరలిస్తున్న లారీలు నా కంటపడ్డాయి. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇసుక తవ్వకాలు ఆపేయాలని ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేస్తూ వైసిపి మాఫియాలు యథేచ్ఛగా ఇసుక దోపిడీకి తెగబడుతున్నాయి. జలగన్న పాలనలో అంబేద్కర్ రాజ్యాంగం, చట్టాలకు విలువలేదు. వైసిపి దొంగలకు తెలిసిందిల్లా అందినకాడికి దోచేయడం, తాడేపల్లి ప్యాలెస్ ఇచ్చిన టార్గెట్ పూర్తిచేయడమేనంటూ లోకేష్ దుయ్యబట్టారు.



### అవ్వా, తాతల
## ఉసురు పోసుకుంటున్న జగన్మోసపురెడ్డి!

ఈ ఫోటోలో 80ఏళ్ల అవ్వ పేరు పగడాల అనసూయమ్మ. పెదకూరపాడు నియోజకవర్గం దొడ్లేరు స్వగ్రామం. సైకో ముఖ్యమంత్రి జగన్ కుంటిసాకులతో ఏడాది క్రితం ఈ అవ్వ పెన్షన్ ను తీసేశారు. అధికారంలోకి వచ్చాక పెన్షన్‌ను 3వేలకు పెంచుతానని చెప్పిన జగన్మోసపురెడ్డి... ఆ పని చేయకపోగా రాష్ట్రవ్యాప్తంగా 6లక్షల మంది వృద్ధుల పెన్షన్లను కోసేశాడు. అబద్ధాలు, మోసం, వంచనకు ప్రతిరూపమైన జగన్ ను సాగనంపేందుకు ఇలాంటి లక్షలాది అవ్వతాతలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు.





# మా ఓపిక నశించింది... బాబు ఆగమన్నా ఆగేదిలేదు!

(మొదటి పేజీ తరువాయి)

కేడర్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత నాపై ఉంది. ఇక మా ఓపిక నశించింది... మా వాళ్ల జోలికొస్తే జరగబోయేది యుద్ధమే. రాష్ట్రంలో రాక్షసపాలనకు జగన్ శ్రీకారం చుట్టాడు... నేను ఫుల్‌స్టాప్ పెడతాను. కార్యకర్తలను హతమార్చారు, తప్పుడు కేసులు పెట్టారు, ఇప్పుడు ఏకంగా మాఅధినేతపైనే హత్యాయత్నం చేశారు. మరో సారి ఆయన జోలికొస్తే జరగబోయే పరిణామాలకు జగన్మోహన్‌రెడ్డే బాధ్యత వహించాల్సి ఉంటుంది. చంద్రబాబునాయుడు ఇంటిపై దాడిచేసిన వారికి, మమ్మల్ని బూతులు తిట్టే వారికి మంత్రి పదవులు ఇస్తున్నారు, దీని ద్వారా ప్రజలకు ఏమి సంకేతాలు ఇవ్వాలనుకుంటున్నారు? జగన్ ఒక సైకో... చిత్తూరు ఎస్పీ రిషాంత్‌రెడ్డి లాంటి సైకోలను జిల్లాకు ఒకర్ని తయారు చేసి మా కార్యకర్తలపైకి ఉసిగొల్పుతున్నారు. వైసీపీ గూండాల మాటలు విని మా కేడర్ ను వేధించే పోలీసులను వదిలేదిలేదు. మరో 9నెలల్లో అధికారంలోకి రాబోయేది మేమే. టీడీపీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిపై జ్యుడీషియల్ విచారణ జరిపి, ఉద్యోగాల నుంచి డిస్మిస్ చేస్తాం, తీవ్రతను బట్టి కటకటాల వెనక్కి కూడా పంపుతాం. వైసీపీ నేతలకు తొత్తులుగా మారి మా వాళ్లను ఇబ్బంది పెట్టిన వాళ్లు మూల్యం చెల్లించుకోక తప్పదు. కేసులకు కార్యకర్తలెవరూ భయపడాల్సిన పనిలేదు. నాపై 20 కేసులు ఉన్నాయి. జేసీ ప్రభాకర్ రెడ్డిపై 74 కేసులు బనాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే కేసులుపెట్టి, దాడులు పెడుతున్నారు. గతంలో బీహార్‌లో ఇలాంటి పరిస్థితులు ఉండేవి, ఇప్పుడు జగన్ ఏపీని బీహార్ లా మార్చేశాడు. అధికారంలోకి రాగానే తెలుగుదేశం పార్టీ కేడర్ పై పెట్టిన తప్పుడు కేసులన్నీ ఎత్తేస్తాం. పసుపు సైనికులు ధైర్యంగా ఉండండి. ఈ లోకేష్ మీకు అండగా నిలచి గుండెల్లో పెట్టు కొని కాపాడతాడు.

**ముఖాముఖి సమావేశంలో వైసిపి బాధితుల ఆవేదన:**

1. **శేషమ్మ, తంగెడ గ్రామం గురజాల:** మాకు వైసీపీలో న్యాయంజరక్క 2019లో టీడీపీలో చేరాం. టీడీపీలోకి వచ్చామని మాఅమ్మను గొడ్డలితో నరికి చంపారు. నోట్లో పురుగుల మందు పోసి చంపారు. టీడీపీలోకి వెళ్లి బతు కుతావా..నువ్వు ఎలాబతుకుతావో చూస్తాం అని వైసీపీ నేతలు అన్నారు. ఒక్కదాన్ని చేసిచంపారు. ఇళ్లంతా నాశనంచేశారు. మాకు న్యాయం జరగాలి.. మా అమ్మను ఇబ్బంది పెట్టినవాళ్లను శిక్షించాలి. మీకు ఎవరున్నారు అని అన్నారు.
2. **ఎల్లయ్య,జంగమహేశ్వరపాడు:** కంచర్ల జాలయ్య, నేను దుర్గి నుండి బండిపై పెళ్లికి వెళ్లి వస్తుంటే వైసీపీ నేతలు బండిని అడ్డుకున్నారు.నా కాళ్లు, చేయి నరికారు. కంచర్ల జాల య్యను ఊర్లోకి లాక్కెళ్లి చంపేశారు.



3. **కంచర్ల జల్లయ్య తల్లి, మాచర్ల:** నా కొడుకు జాలయ్యను చంపే సమయంలో నేను బస్సులో వస్తున్నా. నా కొడుకుని కొడుతుంటే వదిలేయమని దండాలు పెట్టినా వదల్లేదు. ఎన్నికలయ్యాక మేము ఊరు విడిచి మాడుగులలో ఉంటున్నాం. పెళ్లికి వచ్చాం.నీ కొడుకు ప్రెసిడెంట్ అవుతాడా అంటూ గొడ్డలితో నరికారు.నా కొడుక్కి ముగ్గురు పిల్లలున్నారు. నువ్వు లోకేష్ దగ్గరకు వెళ్లే వాడివా అంటూ నా కొడుకును అన్నారు. చంపినవాళ్లను వదిలేసి, మాపైనే కేసు పెట్టారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, అయన తమ్ముడు వెంకట్రామిరెడ్డి తన మనుషులతో నరికి చంపించాడు.
4. **దోమతోటి పిచ్చయ్య, అంబాపురం, గురజాల:** నా తమ్ముడు విక్రమ్ 2019లో టీడీపీకి పనిచేశామని చంపారు. సీఐ దుర్గాప్రసాద్ మా అన్నదమ్ములను పిలిచి స్టేషన్‌లో కొట్టాడు. రూ.40 వేలు డబ్బులు తీసుకుని స్టేషన్ నుండి పంపారు. దీని తర్వాత నా తమ్ముడు హైదరాబాద్ వెళ్లాడు. ఓ గొడవ విషయంలో హైదరాబాద్ నుం డి నా తమ్మున్ని స్టేషన్‌కు పిలిపించారు. వైసీపీలోకి మారకపోతే చంపుతాం అని బెదిరించారు. మేము పార్టీ మారబోము అన్నాం. దీంతో నా తమ్ము డు స్టేషన్ నుండి వచ్చే సమయంలో దారికాచి చంపారు. ఇప్పటికీ మాపై ఒత్తిడి తెస్తున్నారు. నా తమ్ముని చంపిన వాళ్ల దగ్గర సీఐ డబ్బులు రూ.10లక్షలు తీసుకుని కేసు లేకుండా చేశారు. నిందితున్ని జడ్పీటీసీని చేశారు.
5. **అన్వర్ బాషా,మాచర్ల పట్టణం:** కారంపూడి పట్టణంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షున్ని వైసీపీ నేతలు కొట్టారు. ఫిర్యాదు చేయడానికి వెళ్తే నిందితులను ఆర్అండ్‌బి బంగ్లాలో పెట్టి మర్యాదలు చేశారు. ఎందుకు కొట్టారని అడగడానికి వెళ్తే మేమే కొట్టడానికి వచ్చామని హత్యాయత్నం కేసులు పెట్టారు. మొదట నలుగురిపై పెట్టి, ఇతరులు అని రాసి 14మందిపై కేసులు పెట్టా రు. ఘటనలో నేను లేకపోయినా నా పైనా ఆ కేసులో 14వ ముద్దాయిగా పెట్టారు. బక్రీద్ కు ముందు రోజు కేసు పెట్టారు. నాకూతురు వచ్చి నాన్నా పం డగకు ఇంటికి రావా అని అడిగింది. మేము స్వాతంత్ర్యం కోసం పోరాడుతు న్నట్లు అనిపిస్తోంది. రామకృష్ణారెడ్డి లాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా పనికిరాడు. బీసీ,ఎస్సీ, ఎస్టీలను ఇబ్బంది పెట్టాడు. మమ్మల్ని చంపితే పథకాలు ఇవ్వాల్సిన అవసరం ఉండదనే మా బలహీన వర్గాలను చంపుతున్నారు. ఎస్ఐ సీతారామాంజనేయులు 21 రోజులు కస్టోడియల్ టార్చర్‌పెట్టారు. కోర్టుకు హాజరయ్యేదాకా నాపై ఏ కేసు పెట్టారో కూడా తెలియదు.
6. **సోమేపల్లి గోవర్ధన్, కారుమంచి గ్రామం, వినుకొండ నియోజకవర్గం:** జడ్పీటీసీ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయింది. దీంతో బొల్లా బ్రహ్మనాయుడు తన డ్రైవర్‌ను పంపించి మా ఇంటిపై దాడి చేయించాడు. దాడిలో నాఎడమ కన్ను పూర్తిగా పోయింది. కుడికన్ను కూడా 30 శాతం దెబ్బతింది. అయినా నాపై కేసు పెట్టి వారం రోజులు రిమాండ్‌కు పంపారు. అంతక ముందు రెండు సార్లు మాపై దాడి చేశారు. సీసీ టీవీ ఫుటేజ్‌లు కూడా అందించి కేసు పెట్టాలని అడిగితే పట్టించుకోలేదు. నాతో పాటు మరో వ్యక్తికి కళ్లు దెబ్బతిన్నాయి. 21 మందిపై కేసులు పెట్టారు.. అందులో మహిళలు కూడా ఉన్నారు.
7. **గంగినేని అంజయ్య,కారుమంచి, వినుకొండ నియోజకవర్గం:** 2016లో కారుమంచి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం పెట్టాం. 2019 అక్టోబర్‌లో విగ్రహం ప్రారంభించాం. కానీ ఎన్టీఆర్ విగ్రహాన్ని తొలగించాలని బెదిరించారు. విగ్రహం ముందే వైసీపీ జెండా దిమ్మె పెట్టారు. విగ్రహానికి వైసీపీ జెండాలు కట్టారు. 2021 ఏప్రిల్ 4న మాపై దాడులు చేశారు. జడ్పీటీసీ గెలిచిన ఆనందం లో అడిగొప్పులగుడికి వెళ్లాం. మా గ్రామం నుండి వైసీపీ నేతలు ఫోన్లు చేసి కారంపూడిలో పిన్నెల్లి వెంకట్రామి రెడ్డి అనుచరులతో దాడులు చేయించారు.
8. **అచ్చిబాయి, రాజా నాయక్ భార్య, భట్రుపాలెం, దాచేపల్లి మండలం:** నా భర్తను పంచాయతీ చేద్దాం అని పిలిచి చంపేశారు.నాభర్తను చంపినట్లు పోలీసులు వచ్చి నాకే చెప్పారు. కేసు పెట్టడానికి వెళ్తే తీసుకోలేదు. నా భర్తను చంపినవాళ్లలో ఎవర్నీ అరెస్టు చేయలేదు. తగాదా పెట్టుకున్నామని మా పైనే కేసు పెట్టారు.
9. **తాళ్లూరు సుగుణమ్మ, పెదకూరపాడు, 75 తాళ్లూరు:** చేయూత డబ్బులు పడలేదని సచివాలయానికి వెళ్లి అడిగితే రావన్నారు.ఎంపీడీవో కార్యాలయానికి 10మందితో కలిసి వెళ్లి మాట్లాడిన తర్వాత,మా వాలంటీర్ ఆన్‌లైన్ చేయడం లేదని మీడియాతో చెప్పాం. వైసీపీ కండువాలువేసుకుంటే చేయూత వచ్చేలా చేస్తామని చెప్పారు. వైసీపీ నేతలు మా ఇంటిపైకి వచ్చారు. నా కొడుకును ఇష్టానుసారంగా కొట్టారు. వైసీపీ నేతలు కొట్టిన దెబ్బలతో నా కొడుకు కోమాలోకి వెళ్లాడు. తల ఆపరేషన్ చేస్తే మెంటల్‌వస్తుందని డాక్టర్లు చెప్పారు. ఎంతో పోరాడి తేకానీ నిందితులపై కేసు పెట్టలేదు.
10. **సంతోష్,నర్సీపట్నం బీసీ యువకుడు:** ఎస్పీ రిషాంత్ రెడ్డి మొదటి బాధితున్ని నేనే. అయ్యన్నపాత్రుడు జన్మదిన వేడుకల్లో బైక్ ర్యాలీచేశాం. అప్పుడు మమ్మల్ని టార్గెట్ చేశారు. స్టేషన్‌కు పిలిచి బల్లపై కూర్చోబెట్టి కర్రలతో కొట్టారు. కొట్టి పరుగెత్తాలని చెప్పారు. పరుగెత్తలేకుంటే మళ్లీ కొట్టేవాళ్లు. తలపై గన్ పెట్టి వాళ్లు పెట్టిన కేసులకు ఒప్పుకోవాలని అప్పట్లో ఏఎస్పీగా ఉన్న రిషాంత్‌రెడ్డి బెదిరించారు. కొడితే మేడపై నుండి పడ్డాను.దీంతో నా కాళ్లు విరిగాయి. 100 అడుగుల దూరంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లకుండా చిన్నపిల్లల ఆసుపత్రికి తీసుకెళ్లారు. తర్వాత నా తల్లిదండ్రులు వచ్చి పెద్దాసుపత్రికి తీసుకెళ్లారు. నాలుగేళ్లైనా నాకు న్యాయం చేయలేదు. రిషాంత్ రెడ్డి వ్యక్తిని సస్పెండ్ చేయాలి.
11. **తురకా గంగమ్మ, సత్తెనపల్లి 31వ వార్డు:** ఓ రెస్టారెంట్‌లో నాకొడుకు అనిల్ పడి చనిపోయాడు. రూ.5 లక్షలు ప్రభుత్వ సాయం వచ్చింది. మున్సిపల్ చైర్మన్ ఇంటికి వెళ్తే రూ.2.5 లక్షలు ఇచ్చారు. దీంతో మంత్రి అంబటి రాంబాబు ఇంటికి వెళ్తే మాకు కూడా అవసరాలు ఉంటాయి, రూ.2.5లక్షలు ఇవ్వాలని అన్నారు. దీంతో మేము చెక్కు తీసుకోలేదు. నాకు టీడీపీ నేతలు అండగా ఉండి రూ.2.5 లక్షలు అందించారు. ప్రభుత్వం నుండి వచ్చిన రూ.5 లక్షల చెక్కు ఇప్పటికీ మాకు ఇవ్వలేదు.



12. **వీరమ్మ,పీసపాడు,క్రోసూరు మండలం:** మాపెద్దబ్బాయి నేతాజీ 2006లో ఆర్మీలో చనిపోయాడు.చిన్న కోడలుకు అంగన్వాడీ టీచర్‌గా ఉద్యోగం వచ్చింది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆడబిడ్డ అని కూడా చూడకుండా స్కూలుపై దాడి చేశారు. స్కూల్లోకి నా కోడలును రానివ్వలేదు. నా కొడుకుపైనే హత్యాయత్నం కేసుపెట్టారు. నీ కొడుకు ఆర్మీలో చనిపోతే నాకేంటమ్మా అని ఎస్ఐ అన్నారు. నా కొడుకుపై కేసు పెట్టాల్సిందే అని ఎమ్మెల్యే నంబూరి శంకర్రావు అన్నాడు. సైనికుడి తల్లిగా నాకు ఏ ఆహ్వానం కూడా రాకుండా చేశారు. నా భర్తను స్టేషన్‌లో కొట్టారు. కోర్టు ఆర్డర్ ఇచ్చినప్పటికీ నా కోడలును అంగన్వాడీ పోస్టులోకి తీసుకోలేదు. జగన్‌ను సైకో అన్నందుకు వారం క్రితం నాపై హత్యాయత్నం కేసు పెట్టారు.
13. **ఊర్మిళ, తుమ్మలచెరువు గ్రామం మాజీ సర్పంచ్, గురజాల నియోజకవర్గం :** 2020లో మా 11 ఏళ్ల కొడుకు చనిపోయాడు. జడ్పీ హైస్కూల్ పక్కన ఆడుకోవడానికి వెళ్లి వైసీపీ నేతలు మైనింగ్ కోసం తీసిన గుంతల్లో పడి చనిపోయాడు. నా కొడుకు సంతోష్ కుమార్‌తో పాటు మరో ఇద్దరు చనిపోయారు. ఘటనపై ఇప్పటికీ ఎవరూ పట్టించుకోలేదు. ఎందుకు జరిగిందో కూడా విచారణ చేయలేదు. కాసు మహేశ్‌రెడ్డి అక్రమ మైనింగ్ కారణంగా 8 మంది చనిపోయారు.
14. **వీరాంజనేయులు,వినుకొండ:** ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కోట్ల రూపాయల మైనింగ్ చేశాడు. దాన్ని జీవీ ఆంజనేయులు మీడియా సమక్షంలో నిరూపించారు.దీనిపై నట్లు,బోల్టులు పోయినట్లు మాపై ఎమ్మెల్యే బొల్లా కేసులు పెట్టారు. దీనికి నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి అర్జీ ఇవ్వడానికి వెళ్తుంటే ఎమ్మెల్యే మా మధ్యకు వచ్చి నా కొడకల్లారా రండి చూసుకుందాం అని తొడలు కొట్టారు. పోలీస్ జీపుల్లోనే కర్రలు తెచ్చుకుని రాళ్లు విసిరారు. పోలీసులతో మాపైనే లాఠీఛార్జ్ చేశారు. పోలీసుల వెనక వైసీపీ కార్యకర్తలు వస్తున్నా వాళ్లను ఏమీ అనలేదు. సీఐ గన్ తీసి గాల్లోకి కాల్పులు జరిపారు. కావాలనే గన్ ఫైరింగ్ చేశారు. మావైపు గన్ చూపించి బెదిరించారు. నన్ను కొడితే తలకు 7 కుట్లు పడ్డాయి.. నా వీపు మొత్తం లాఠీ దెబ్బలే ఉన్నాయి.







## తాగు, సాగునీటి సౌకర్యం కల్పించాలి:

### చంద్రాజుపాలెం గ్రామస్తులు

పెదకూరపాడు నియోజకవర్గం చంద్రాజుపాలెం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామానికి సాగర్ కాల్వ ద్వారా తాగు, సాగునీటి సౌకర్యం కల్పించాలి. పులిచింతల ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌ను ఎమ్మాజీగూడెం నుండి ఎత్తిపోతల ద్వారా సాగర్ కెనాల్‌కు మళ్లించినట్లైతే మా గ్రామంతో పాటు మరో వంద గ్రామాలకు నీటి ఇబ్బందులు తప్పుతాయి. అటవీ భూములు సాగు చేసుకుంటున్న ఎస్టీలకు పట్టాలు అందించాలి.

గ్రామంలోని చెరువులు, కుంటలను అభివృద్ధి చేసి నీటిని నింపాలి. 50 ఏళ్లుగా సాగుచేసుకుంటున్న చెరువు పోరంబోకు భూములపై మాకు హక్కులు కల్పించాలి. అటవీ భూముల్లోని కొంత భాగాన్ని పశువులు, గొర్రెలు మేపుకునేందుకుకేటాయించాలి.

**సాగర్ కాల్వల ఆధునీకరణ చేపట్టి చివరి భూములకూ నీరందిస్తాం**

జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణ కరవై రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. సాగర్ కాల్వల ఆధునీకరణ చేపట్టక పోవడంతో వాస్తవ సామర్థ్యంలో 50శాతం నీరు కూడా రైతులకు అందడం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సాగర్ కాల్వల ఆధునీకరణ చేపట్టి చివరి భూములకు నీరందిస్తాం. పులిచింతల బ్యాక్ వాటర్ ను మళ్లించే అంశాన్ని పరిశీలించి రైతుల ఇబ్బందులను తొలగిస్తాం. దీర్ఘకాలంగా అటవీ భూములు, చెరువు పోరంబోకు భూములు సాగుచేసుకుంటున్న వారికి నిబంధనలకు లోబడి న్యాయం చేస్తాం. గొలుసుకట్టు చెరువులను అభివృద్ధి చేసి గ్రామాల్లో సాగు, తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం.

## కొండపై ఆలయానికి రోడ్డు నిర్మించాలి:

### కందిపాడు గ్రామస్తులు

పెదకూరపాడు నియోజకవర్గం కందిపాడు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కందిపాడు గ్రామంలోని కొండపైన వెంకటేశ్వరస్వామి దేవాలయం ఉంది. ప్రతి ఉగాదికి తిరునాళ్ల జరుగుతుంది. కొండపైకి రోడ్డు నిర్మించి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలి. బెల్లంకొండ మండల పరిధిలోని అన్ని గ్రామాలు వర్షాలపై ఆధారపడి వ్యవసాయం చేసుకోవాలి. మా గ్రామాల గుండా నాగార్జున సాగర్ ఎన్ఎస్పీ కాల్వ ఉంది. ఎన్ఎస్పీ కెనాల్ కు ఎమ్మాజీగూడెం వద్ద పులిచింతల బ్యాక్ వాటర్ ఉంది. ఎత్తిపోతల పథకం ద్వారా ఎన్ఎస్పీ కెనాల్ కు మాచాయపాలెం వద్ద లింక్ చేస్తే బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట మండలాల్లోని గ్రామాలకు చివరి ఆయకట్టు వరకూ నీరందుతుంది. కందిపాడు గ్రామంలోని చెరువుకట్టపైన గండి వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ గండిపై బ్రిడ్జి నిర్మించాలి.

**పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం**

దేవాలయాలపై జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కక్షగట్టినట్లుగా వ్యవహరిస్తోంది. జగన్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా ఆలయాలపై పెద్దఎత్తున దాడులు జరిగాయి. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆలయాల అభివృద్ధి బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుంది. కందిపాడు కొండపై ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం. వైసీపీ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను గాలికొదిలేసింది. పులిచింతల బ్యాక్ వాటర్‌ను ఎన్ఎస్పీ కెనాల్‌లోకి మళ్లించే అంశాన్ని పరిశీలించి రైతులకు న్యాయం చేస్తాం. గ్రామంలోని చెరువుకట్టపై బ్రిడ్జి నిర్మించి రైతులు పొలాలకు వెళ్లేందుకు ఇబ్బంది లేకుండా చేస్తాం.

## ప్రత్యేక రెవెన్యూ గ్రామంగా చేయాలి:

### ఆవులవారిపాలెం గ్రామస్తులు

పెదకూరపాడు నియోజకవర్గం ఆవులవారిపాలెం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామం ఏర్పడి 40 ఏళ్లు అవుతున్నా ప్రత్యేక రెవెన్యూ గ్రామంగా ఏర్పడలేదు. ఆవులవారిపాలెం భూములు చంద్రాజుపాలెం, హసానాబాద్, దొడ్లేరు శివారు రెవెన్యూలో ఉన్నాయి. టీడీపీ హయాంలో మా గ్రామంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారు. గ్రామంలోని అంతర్గత రోడ్లు మట్టివి కావడంతో అస్తవ్యస్తంగా మారాయి. 2014లో టీడీపీ ప్రభుత్వం వచ్చాక కొంతమేరు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఒక్క సీసీ రోడ్డు కూడా నిర్మించలేదు. టీడీపీ పాలనలో వేసిన రోడ్లకు బిల్లులు చెల్లించలేదు. పంచాయతీ ఎన్నికల సమయంలో టీడీపీ మద్దతుదారులు నామినేషన్ ఉపసంహరించుకోలేదని సర్పంచ్ అభ్యర్థితో సహా24 మందిపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేశారు. మీరు అధికారంలోకి వచ్చాక మాకు న్యాయం చేయాలి.

**తగు చర్యలు తీసుకుంటాం**

మాటతప్పడం మడమ తిప్పడం జగన్మోహన్ రెడ్డి నైజం. 500 జనాభా దాటిన గ్రామాలను ప్రత్యేక పంచాయతీలుగా చేస్తానని చెప్పిన జగన్ మాటతప్పారు. ఆవులవారిపాలెం గ్రామాన్ని ప్రత్యేక రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేస్తాం. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 25వేల కి.మీ.ల సిసి రోడ్లు నిర్మించాం. జగన్మోహన్‌రెడ్డి దివాలాకోరు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్లపై తట్టమట్టి పోసే దిక్కులేదు. కాంట్రాక్టర్లకు 1.30లక్షల కోట్లు పెండింగ్ లో పెట్టడంతో ఈ ప్రభుత్వంలో పనులు చేయాలంటే కాంట్రాక్టర్లు పరారవుతున్నారు.

టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెండింగ్ బిల్లులను చెల్లిస్తాం. టీడీపీ కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి, తప్పుడు కేసులు బనాయించిన పోలీసులపై చర్యలు తీసుకుంటాం.

## సాగర్ నీరు అందక ఇబ్బందులు:

### అనంతవరం గ్రామస్తులు

పెదకూరపాడు నియోజకవర్గం అనంతవరం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామానికి నాగార్జున సాగర్ నీరు అందక ఆయకట్టు కింద ఉన్న రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గోదావరి - పెన్నా - కృష్ణా నదులను అనుసంధానంలో భాగంగా వైకుంఠపురం నుండి సాగర్ ప్రధాన కాల్వకు నకరికల్లు వద్ద కలిపితే 9లక్షల ఎకరాలకు నీరందించే అవకాశముంది. ప్రస్తుతం సాగర్ ఆయకట్టు భూములకు సరిగా నీరందకపోవడంతో బీడు పెట్టుకోవాల్సి వస్తోంది..నదుల అనుసంధానం చేస్తే మా ప్రాంతం సస్యశ్యామలం అవుతుంది. గ్రామంలోని ఎస్సీలు ఇళ్ల స్థలాలు, ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. బీసీ కాలనీకి దక్షిణ భాగంలో వాగులో 4 అడుగుల నీరు నిల్వ ఉండే ప్రాంతంలో స్థలాలివ్వడంతో నిర్మాణ పనులు చేయడానికి కూడా అధికారులు ముందుకు రావడం లేదు. మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బీసీ కాలనీకి పడమర భాగాన ఉత్తభాగాన స్థలాలు కేటాయించి ఇళ్లు నిర్మించాలి. గ్రామానికి దక్షిణ భాగాన ఉన్న పొలాలకు వెళ్లాలంటే వాగులు దాటుకుని వెళ్లాల్సి వస్తోంది. పొలాలకు వెళ్లే సమయంలో మహిళలు ఇబ్బంది పడుతున్నారు..మీ ప్రభుత్వం వచ్చాక బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి.

**నీరందించేందుకు చర్యలు తీసుకుంటాం**

టీడీపీ చేపట్టిన ప్రాజెక్టులకు పేర్లు మార్చుకోవడం తప్ప నాలుగేళ్లుగా జగన్ చేసిందేమీ లేదు. దేశ చరిత్రలోనే నదుల అనుసంధానం చేసిన అపర భగీరథుడు చంద్రబాబు. నదుల్లో ఇసుక దోచుకునేందుకు ప్రాజెక్టులనే కొట్టుకుపోయేలా చేశాడు ఇసుకాసురుడు జగన్ రెడ్డి. టీడీపీ వచ్చిన వెంటనే నదుల అనుసంధాన పనుల్లో వేగం పెంచుతాం. వైసీపీ నేతలకు రాజప్రసాదాలు..సామాన్య ప్రజలకు ముంపు ప్రాంతాల్లో స్థలాలా? ఇళ్ల స్థలాల చదును, తక్కువ ధర ఉన్న స్థలాలకు ఎక్కువ నిధుల కేటాయింపులతో సమారు రూ.7 వేల కోట్ల కొట్టేశారు. అధికారంలోకి రాగానే ఇళ్ల స్థలాల్లో అవినీతిన సొమ్ము కక్కిస్తాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు నిర్మించి ఇస్తాం.







## చంద్రబాబుపై హత్యాయత్నం,

# అంగళ్లు విధ్వంసానికి పోలీసుల ప్రధాన పాత్ర

- పోలీస్ అధికారుల కాల్ డేటా పరిశీలిస్తే వాస్తవాలు వెల్లడవుతాయి: ధూళిపాళ్ల నరేంద్ర
- పోలీస్ వ్యవస్థకే మాయనిమచ్చలు చిత్తూరు, అన్నమయ్య జిల్లాల ఎస్పీలు
- జిల్లాలోనే లేని వారిని ముద్దాయిలుగా ఎలా చేర్చారో ఎస్పీ సమాధానం చెప్పాలి

అమరావతి (చైతన్యరథం): ఉమ్మడి చిత్తూరు జిల్లా అంగళ్లు, పుంగనూరు సమీపంలో టీడీపీ అధినేత చంద్రబాబు మీద జరిగిన దాడిపై తాడేపల్లి క్యాంప్ క్లర్క్ సజ్జల రామకృష్ణారెడ్డి వల్లించిన నీతిసూత్రాలకు, క్షేత్రస్థాయిలో వాస్తవంగా జరిగినదానికి ఎక్కడా పొంతన లేదని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. వైసీపీ శ్రేణులు నిస్సిగ్గుగా కిరాయిమూకలతో పథకం ప్రకారం టీడీపీ అధినేతపై దాడి చేయించింది కాక, దాన్ని సమర్థించుకోవడం ఈ నీతిమాలిన ప్రభుత్వానికే సాధ్యమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ధూళిపాళ్ల విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ నేతల సంగతి పోలీసులు చూసుకుంటారంటున్న సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యల్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు. అధికార పార్టీ నేతలకు పోలీస్ వ్యవస్థ ఎంతగా ఊడిగం చేస్తోందో చెప్పడానికి సజ్జల మాటలే నిదర్శనమన్నారు. పోలీస్ అధికారుల కాల్ డేటా బయటపెడితే వాస్తవాలు బయటకొస్తాయన్నారు. సజ్జల చెప్పినట్టు నిజంగా చంద్రబాబునాయుడు రెచ్చగొట్టి, దౌర్జన్యాలు చేసేవారే అయితే రాష్ట్రంలో జగన్ రెడ్డి ఉండేవారా, ఆయన పార్టీ ఉండేదా అని ప్రశ్నించారు.

### ప్రతిపక్ష నేతపై దాడిని చోద్యం చూసిన పోలీసుల్ని హెచ్చరించక, శభాష్ అని భుజం తట్టాలా?

రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం నడుస్తోందా.. అటవిక రాజ్యం కొనసాగుతోందా అని ధూళిపాళ్ల విమర్శించారు. అనంతపురం జిల్లాలో నిన్న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో వైసీపీ నేతలు, స్థానిక వార్డు వాలంటీర్లు వీరంగం వేసి, మహిళా కానిస్టేబుల్ బట్టలు చింపి దుర్భాషలాడి, ఎస్ఐ కుర్చీలో కూర్చొని అక్కడి సిబ్బందిపై దౌర్జన్యం చేస్తే నిందితులపై ఒక్క కేసు నమోదు కాలేదన్నారు. అధికార పార్టీ నేతల వేధింపులు తట్టుకోలేక తాడిపత్రిలో సీఐ ఆనందరావు ఆత్మహత్య చేసుకుంటే పోలీస్ అధికారుల సంఘం స్పందించదు. గుడివాడలో వైసీపీ నేతల వేధింపులు తట్టుకోలేక విజయ్‌కుమార్ అనే సబ్ ఇన్‌స్పెక్టర్ బలవన్మరణానికి పాల్పడ్డారు. ఇలాంటివేవీ సజ్జలకు, డీజీపీకి కనిపించవు. అంగళ్లు సెంటర్లో పోలీసులు వారి పని వారు చేయడం లేదని చంద్రబాబు మైక్‌లో హెచ్చరించడం సజ్జలకి తప్పుగా కనిపించడం ఆయన మతిలేనితనానికి నిదర్శనం. ప్రతిపక్ష నేతపై రాళ్లదాడి జరుగుతుంటే నియంత్రించకుండా చోద్యం చూస్తున్న పోలీసుల్ని మెచ్చుకొని భుజం తట్టాలా అని సజ్జలను ధూళిపాళ్ల ప్రశ్నించారు.

### మంత్రి పెద్దిరెడ్డి దోపిడీని ప్రశ్నిస్తే పోలీసుల సమక్షంలో గూండాలతో దాడి చేయిస్తారా?

అన్నమయ్య జిల్లా ఎస్పీ గంగాధర్ ప్రకటన చూశాక, పోలీస్ శాఖ సిగ్గుతో తలదించుకోవాలని ధూళిపాళ్ల మండిపడ్డారు. చంద్రబాబునాయుడు రాష్ట్రవ్యాప్తంగా ఇరిగేషన్ ప్రాజెక్టులు సందర్శనలో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా ములకలచెరువు వద్ద నిర్మిస్తున్న ప్రాజెక్ట్ చూడటానికి వెళ్తే, ఆయనపై దాడి చేయిస్తారా? రాష్ట్రానికి ఆ ప్రాజెక్ట్‌తో ఎలాంటి ఉపయోగం లేకపోయినా, స్థానిక రైతులకు దానితో అవసరం లేకపోయినా బలవంతంగా భూములు తీసుకొని నిర్మిస్తున్న ప్రాజెక్ట్‌ని ప్రతిపక్షనేత చూడకూడదా? రైతుల పక్షాన వారికి జరిగిన అన్యాయంపై ప్రభుత్వాన్ని, అక్కడి మంత్రి పెద్దిరెడ్డిని నిలదీయకూడదా? జగన్‌రెడ్డి కేవలం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి దోచిపెట్టడానికే వేలకోట్ల రూపాయలతో టెండర్లు పిలిచి, ప్రాజెక్ట్ పనులు మంత్రి సంస్థకు కట్టబెట్టింది నిజం కాదా? నిబంధనలకు విరుద్ధం గా, పర్యావరణానికి తూట్లుపొడిచేలా నిర్మిస్తున్న ప్రాజెక్ట్‌పై అక్కడి రైతులు ఎన్.జీ.టీని ఆశ్రయిస్తే, రైతుల వాదనలు విని ఎన్.జీ.టీ ప్రభుత్వానికి రూ.100కోట్ల జరిమానా విధించింది నిజంకాదా? దానిపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన జగన్ ప్రభుత్వానికి అక్కడ కూడా చుక్కెదురైంది వాస్తవం కాదా? ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్.జీ.టీ ఇచ్చిన తీర్పుని దేశ అత్యున్నత న్యాయస్థానం సమర్థించి, రూ.100కోట్ల జరిమానాలో తక్షణమే రూ.25 కోట్లు చెల్లించాలని ఆదేశించలేదా? సుప్రీం ఆదేశాలతో రూ.25కోట్ల ప్రజల సొమ్ముని జగన్ సర్కార్ ఎన్.జీ.టీకి చెల్లించి, మంత్రి పెద్దిరెడ్డి సంస్థకు రూపాయి నష్టం లేకుండా చేయలేదా? ఇవన్నీ జరిగాక, స్థానిక రైతులు చంద్రబాబుకి తమ సమస్యలు చెప్పుకున్నాక, ఆయన ప్రాజెక్ట్ పేరుతో జరిగే పనులు చూడటానికి వెళ్లకూడదు అనే హక్కు జిల్లా ఎస్పీకి ఎక్కడుంది. తమ సంస్థ చేస్తున్న నాసిరకం పనులు చూసి, చంద్రబాబు వాటిని రాష్ట్రవ్యాప్తంగా ఎండగడతారన్న అక్కసుతోనే వైసీపీ మూకల్ని అంగళ్లలో మాజీ ముఖ్యమంత్రిపైకి పెద్దిరెడ్డి ఉసిగొల్పింది నిజం కాదా అని ధూళిపాళ్ల ప్రశ్నించారు.

### మాజీ ముఖ్యమంత్రి వచ్చే దారిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులకు లేదా?

చంద్రబాబు పర్యటన ఉందని తెలిసికూడా అన్నమయ్య జిల్లా పోలీస్ యంత్రాంగం వైసీపీ నేతలకు ఎలా అనుమతిచ్చింది...వారిని రోడ్లపైకి ఎలా రానిచ్చిందో జిల్లా ఎస్పీ సమాధానం చెప్పాలని ధూళిపాళ్ల డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి వచ్చేదారిలో ఎలాంటి అడ్డంకులు లేకుండా చేసి, రూట్ క్లియర్ చేయాల్సిన బాధ్యత ఎస్పీకి లేదా? జగన్ రెడ్డి బయటకు వస్తున్నాడంటే అన్నిపార్టీలనేతల్ని ముందస్తుగా అరెస్ట్‌లు చేసి... దుకాణాలు మూయించి... ఆయన వెళ్లే దారి పొడవునా పరదాలు కట్టే పోలీసులకు, టీడీపీ అధినేత పర్యటనలో ఎలా వ్యవహరించారో తెలియదా? స్థానిక పోలీసులు, వైసీపీ నాయకత్వం, మంత్రి పెద్దిరెడ్డి కుమ్మక్కై చంద్రబాబుపై దాడిచేయించారు అనడానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుంది? చంద్రబాబు వస్తున్నాడని తెలిసే అక్కడి పోలీసులు వైసీపీ వాళ్లను బయటకు రప్పించి, పెద్దిరెడ్డి మెప్పు కోసం ప్రతిపక్ష నేతపై దాడి చేయించారు అనడానికి, ఆ రోజు జరిగిన పరిణామాలే నిదర్శనం. ప్రజలు.. మాలాంటి ప్రజా ప్రతినిధులు పోలీసులకు గౌరవం ఇచ్చేది వారు వేసుకున్న ఖాకీ దుస్తులకే కానీ వారికి కాదు. అలాంటి యూనిఫామ్‌ను, పోలీస్ మాన్యువల్‌ను పక్కనపెట్టి వైసీపీకి, జగన్ రెడ్డికి ఊడిగం చేసే వాళ్లను ఏమనాలి? అన్నమయ్య జిల్లా ఎస్పీకి ఆ వృత్తిలో కొనసాగే అర్హత లేదని ధూళిపాళ్ల స్పష్టం చేశారు.

### భయపెట్టి దారికి తెచ్చుకోవడానికే రాష్ట్రంలోనే లేని టీడీపీ నేతలపై తప్పుడు కేసులు

చంద్రబాబుపై దాడి చేసింది వైసీపీ నేతలైతే, పోలీసులు టీడీపీ నేతలపై కేసులు పెట్టారని ధూళిపాళ్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. అంగళ్లు సెంటర్లో అంత విధ్వంసకాండ జరిగితే నమోదైన కేసుల్లో ఒక్క వైసీపీ కార్యకర్త కూడా ఎందుకు లేడో ఎస్పీ సమాధానం చెప్పాలి. జరిగిన ఘటనతో సంబంధం లేనివారిని కావాలనే పోలీసులు కేసుల్లో ఇరికిస్తున్నారు. ఎవరో దారినపోయే వైసీపీ కార్యకర్త గుర్తించాడని చెబుతూ అతని స్టేట్‌మెంట్ ఆధారంగా అసలు జిల్లాలో లేని కొందరు టీడీపీ కార్యకర్తలు, నేతలపై తప్పుడు కేసులు పెట్టారు. బుర్ల మనోహర్ నాయుడుని 20 వ ముద్దాయిగా పోలీసులు ఎఫ్.ఐ.ఆర్ లో చేర్చారు. ఘటన జరిగిన నాడు ఆయన నాసిక్‌లో తన కొడుకు పాల్గొన్న మిలటరీ పరేడ్‌లో ఉన్నాడు. ఇంత గొప్పగా కేసులు నమోదుచేసిన పోలీసుల్ని ఏమనాలి? చంద్రబాబుపై జరిగిన దాడిఘటనను అడ్డం పెట్టుకొని, సంబంధంలేని వారిపై తప్పుడు కేసులు నమోదుచేసి వారిని వేధించి, భయపెట్టాలన్నదే ప్రభుత్వ పన్నాగమని అర్థమవుతోంది. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని స్థానికంగా ఉండే టీడీపీ నేతలు, కార్యకర్తల్ని భయపెట్టడానికే పోలీసులు అడ్డగోలుగా కేసులు నమోదు చేశారు. ఈ విధంగా కేసులు నమోదు చేయడంపై అన్నమయ్య, చిత్తూరు జిల్లాల ఎస్పీలు ఏం సమాధానం చెబుతారు? ఇద్దరు ఎస్పీలు వారి పనితీరు, ప్రవర్తనతో పోలీస్ వ్యవస్థకే మాయని మచ్చగా మారారని ధూళిపాళ్ల విమర్శించారు.

### ఖాకీ డ్రస్ తీసేసి, వారిళ్లలో ఊడిగం చేసుకోవచ్చు

చంద్రబాబునాయుడిపై రాళ్లువేసి, టీడీపీ నేతలు, కార్యకర్తల తలలు పగలగొట్టి, నల్ల జెండాలతో విధ్వంసం చేసి, వాహనాలు తగలబెట్టిన వారిని వదిలేసిన అన్నమయ్య జిల్లా ఎస్పీ నిస్సిగ్గుగా ప్రతిపక్షనేతపై హత్యాయత్నం కేసు పెట్టారని ధూళిపాళ్ల అగ్రహం వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ సక్రమంగా, చట్టప్రకారం పనిచేయకపోతే, ఇప్పుడు తాను పెట్టిన అక్రమకేసుల తాలూకా మంటల్లోనే కాలిపోడం ఖాయం. ఎస్పీకి అంతగా జగన్ రెడ్డిపై, సజ్జలపై మోజు ఉంటే ఖాకీ దుస్తులు తీసేసి వారిళ్లల్లోనే ఊడిగం చేసుకోవచ్చు. ఎప్పుడో 4వ తేదీన ఘటన జరిగితే, దానిపై 8వతేదీన స్థానిక మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ ఫిర్యాదు చేశాడని నాలుగురోజుల తర్వాత తప్పుడు కేసులు పెడతారా? అధికారం ఉందని, పాలకుల అండ ఉందని రెచ్చిపోతే, ఇంతకింత మూల్యం చెల్లించుకోవడం ఖాయమని ధూళిపాళ్ల హెచ్చరించారు.



### పోలీస్ అధికారుల కాల్ డేటా బయటపెడితే వాస్తవాలు బయటకొస్తాయి

అంగళ్లు కేంద్రంలో చంద్రబాబుపై దాడి జరిగినప్పుడు, మంత్రి పెద్దిరెడ్డి తమ్ముడు, తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి స్థానిక రైస్‌మిల్ లో కూర్చొని, దాడికి పథక రచన చేసినట్టు తమ వద్ద ఉన్న సాక్ష్యాధారాలను బట్టి తెలుస్తోందని ధూళిపాళ్ల వెల్లడించారు. ఆయన సీసీ కెమెరాల నుంచి చూస్తూ, తన కార్యకర్తలను పర్యవేక్షించారని అర్థమవుతోంది. టీడీపీ నేతలు కొందరు పరిచయం ఉన్న పోలీసులతో మాట్లాడటానికి వెళ్లినప్పుడు, వారే ఎమ్మెల్యే చూస్తున్నారు.. వెళ్లి పోండి అన్నది నిజం కాదా? చొక్కాలు, ప్యాంట్లు విప్పి రాళ్లతో రోడ్లపైకి వచ్చినవారిని కొట్టి తరిమేయాల్సిన పోలీసులు చూస్తూ నిలబడ్డప్పుడే ఎవరి ఆదేశాలతో ఎవరు చంద్రబాబుపై దాడిచేయించారో అర్థమవుతోంది. పోలీస్ అధికారుల కాల్ డేటా బయట పెడితే అసలు దొంగలెవరో తెలుస్తుంది. ప్రతిపక్షనేతపై వైసీపీ మూకల రాళ్లదాడి ముమ్మాటికీ పోలీసులు, స్థానిక వైసీపీ పెద్దల సమన్వయంతో, ముందుస్తు ప్రణాళిక ప్రకారమే జరిగిందని ధూళిపాళ్ల స్పష్టం చేశారు.

### రెచ్చగొట్టి, దౌర్జన్యాలు చేస్తే జగన్‌రెడ్డి ఉండేవారా?

సజ్జల చెప్పినట్టు నిజంగా చంద్రబాబునాయుడు రెచ్చగొట్టి, దౌర్జన్యాలు చేసేవారు అయితే జగన్ రెడ్డి ఉండేవారా, ఆయన పార్టీ రాష్ట్రంలో ఉండేదా అని ధూళిపాళ్ల ప్రశ్నించారు. సజ్జల, కొడాలి నాని, నోరు పారేసుకుంటున్న మంత్రులు ఇప్పుడు మాట్లాడేవారా? చంద్రబాబు ప్రజాస్వామ్యవాది కాబట్టే వైసీపీ కబోదులు కండకావరంతో రెచ్చిపోతున్నారు. ప్రజలు తిరగబడుతుంటే వైసీపీ వాళ్లకు అంతిమ దినాలు కళ్లముందు కనిపిస్తున్నాయి. ప్రజాగ్రహం పెల్లుబికితే జగన్ రెడ్డిని, ఆయన ప్రభుత్వాన్ని కాపాడటం పోలీసులు కాదు కదా.. దేవుడి వల్ల కూడా కాదు. రాష్ట్రంలో జరుగుతున్న దుర్మార్గాలు, బీసీ..ఎస్సీ..ఎస్టీలు.. మహిళలపై జరుగుతున్న దాడులపై కుహనా మేథావులు ఎందుకు నోరెత్తడంలేదు? గతంలో చంద్రబాబు, లోకేశ్‌లపై చీటికిమాటికి మాట్లాడిన ప్రబుద్ధుల నోళ్లు ఇప్పుడెందుకు పడిపోయాయని ధూళిపాళ్ల ప్రశ్నించారు.

# జోరుగా సాగుతున్న ఇంటింటికీ మహాశక్తి కార్యక్రమం

కనిగిరి (చైతన్యరథం): చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని తెలుగు మహిళలు కరణం అరుణ, షేక్ వాజిదాబేగం అన్నారు. టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఉగ్ర ఆదేశాల మేరకు కనిగిరిలో 6వరోజు గురువారం మహాశక్తి మినీ మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ 2వ వార్డు ఎన్జీవో కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అన్ని విధాలుగా వెనుకబడిపోయిందన్నారు. వైసీపీ పాలనలో మహిళలకు రక్షణే కరువైందన్నారు. జగన్ నియంత వైఖరితో పేద, బడుగు వర్గాల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ హామీని జగన్ గాలికొదిలేశారన్నారు. డిగ్రీ పట్టాలు పట్టిన యువత ఉద్యోగాలు లేక రోడ్లపై తిరుగుతున్నారన్నారు. టీడీపీ హయాంలో ఎన్నో పారిశ్రామిక కంపెనీలు క్యూ కట్టి యువత ఉద్యోగావకాశాలు లభించాయని వారు గుర్తు చేశారు. రాష్ట్రాన్ని, ప్రజలను నిలువునా ముంచిన జగన్‌రెడ్డిని, వైసీపీని వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రజలందరి బాగు కోసం, రాష్ట్ర భవిష్యత్ కోసం చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కనిగిరి ప్రాంతం అభివృద్ధి డాక్టర్ ఉగ్రతోనే సాధ్యమ న్నారు. రానున్న ఎన్నికల్లో ఉగ్రన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వెంకటనరసమ్మ, నీరజ, ధనమ్మ, గంగమ్మ, వెంకటలక్ష్మి, రమాదేవి, మల్లీశ్వరి, చిన్నారి ఆశ్రిత పాల్గొన్నారు.



# జగన్‌రెడ్డి అండతోనే వైసీపీ నేతల హత్యా రాజకీయాలు

## చంద్రబాబుపై హత్యాయత్నం కేసు పోలీస్ వ్యవస్థకే అవమానకరం: బుద్దా

- గతంలో మాచర్లలో మాపై జరిగిన దాడి కేసుని డీజీపీ ఏనాడైనా సమీక్షించారా?
- మాపై మారణాయుధాలతో దాడిచేసిన తురకా కిశోర్‌ను, మాచర్ల మున్సిపల్ ఛైర్మన్‌ని చేశారు
- చట్టప్రకారం పనిచేసిన డీఎస్పీని వీఆర్‌కు పంపడం పిన్నెల్లి పైశాచిక ఆనందానికి నిదర్శనం
- చంద్రబాబుపై హత్యాయత్నం కేసు పెట్టడం పోలీస్ వ్యవస్థకే అవమానకరం



అమరావతి (చైతన్యరథం): జగన్ రెడ్డి దుర్మార్గాలు, దాష్టీకాలు, హత్యా రాజకీయాలతో రాష్ట్రం ఎప్పుడో బీహార్‌ను మించిపోయిందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న విమర్శించారు. రాష్ట్రాభివృద్ధి.. ప్రజాసంక్షేమంపై చంద్రబాబు ఆలోచిస్తే, ఏపీని ఎలా నాశనం చేయాలి...ప్రజల్ని ఎలా హింసించి, తన ఖజానా నింపుకోవాలని జగన్ ఆలోచిస్తున్నారన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన హైకోర్ట్ న్యాయవాది పారా కిశోర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ జగన్ రెడ్డి అండ, ప్రోత్సాహంతోనే వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు హత్యా రాజకీయాల్లో పోటీ పడుతున్నారన్నారు. వారిలో మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి అలియాస్ పిల్లి రామకృష్ణా రెడ్డి ముందుంటారు. గతంలో తాను, పార్టీ నేత బొండా ఉమామహేశ్వరరావు కలిసి మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పరిశీలనకు మాచర్ల వెళ్తే, మాపై పిన్నెల్లి తన రౌడీలతో దాడిచేయించారు. ఎమ్మెల్యే అనుచరుడు తురకా కిశోర్ 200 మంది కిరాయిమూకలతో మాపై దాడికి పాల్పడ్డాడు. ఆ ఘటనలో మాతోపాటు హైకోర్ట్ న్యాయవాది పారా కిశోర్ కూడా తీవ్రంగా గాయపడ్డారు. బీసీ నాయకుడిని అయిన నాపై పెద్ద దుంగలతో దాడిచేశారు. చంపేయడానికే ఆనాడు పిల్లి రామకృష్ణారెడ్డి మాపై తన రౌడీలతో దాడిచేయించారు. ఆ రోజు మమ్మల్ని కాపాడి, తన విధి నిర్వహణ సక్రమంగా చేశాడన్న అక్కసుతో అక్కడి డీఎస్పీని పిన్నెల్లి వీఆర్‌కు పంపించాడు. మాచర్ల టీడీపీ ఇన్‌ఛార్జ్ జూలకంటి బ్రహ్మానందరెడ్డే లక్ష్యంగా రామకృష్ణారెడ్డి తన కుట్ర రాజకీయాలు అమలుచేస్తున్నారు. పోలీసులతో నిత్యం బ్రహ్మానందరెడ్డి, అతని అనుచరుల ఇళ్లల్లో సోదాలు జరిపించడం, వారి వాహనాలు తనిఖీ చేయడం, వారి కదలికలపై రెక్కీ నిర్వహించడం చేస్తున్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇలానే పరిటాల రవీంద్రను హతమార్చడానికి ముందు ఆయన ఇళ్లు, కార్యాలయాలు, అనుచరుల ఇళ్లల్లో పోలీసులతో తనిఖీలు జరిపించారు. అదే పంథాను ఇప్పుడు మాచర్ల టీడీపీ ఇన్‌ఛార్జ్‌పై పిన్నెల్లి అనుసరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. హత్యా రాజకీయాలు చేయడం.. దాడులు, దుర్మార్గాలకు పాల్పడేలా తన అనుచరుల్ని ప్రోత్సహించడం పిన్నెల్లికి పైశాచిక ఆనందాన్ని ఇస్తుంది. మాపై దాడిచేసిన తురకా కిశోర్ అనే రౌడీకి రామకృష్ణారెడ్డి తరువాత మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పదవి కట్టబెట్టాడని బుద్దా దుయ్యబట్టారు.

### పిన్నెల్లి, జగన్ రెడ్డి రక్తదాహానికి బలైన వారిలో బీసీలే ఎక్కువ

టీడీపీలోని బీసీలే లక్ష్యంగా పిన్నెల్లి హత్యా రాజకీయాలు నడిపాడని బుద్దా అన్నారు. టీడీపీకి అండగా నిలిచే బీసీలను దారికి తెచ్చుకోవడానికి వేధింపులు, బెదిరింపులు, దాడులు, తప్పుడు కేసులు, హత్యలే మార్గంగా ఎంచుకున్న పిన్నెల్లి నాలుగేళ్లలో 10 మంది వరకు బీసీలను బలి తీసుకున్నారు. అమర్నాథ్ గౌడ్, తోట చంద్రయ్య, కంచర్ల జల్లయ్యయాదవ్, షేక్ అలీషా, ఏ.ఖాదర్ బాషా, ఆరెద్దుల కోటయ్య, బత్తుల సుబ్బులు, తమ్మిశెట్టి నీలకంఠబాబు, షైదుజాను, పిచ్చయ్యయాదవ్‌లను పొట్టనపెట్టుకున్నాడు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన దారుణాలు ఒకెత్తు అయితే, పల్నాడులో జరిగిన అరాచకాలు మరోఎత్తు. జగన్ రెడ్డి రాష్ట్రంలో 100మందికి పైగా టీడీపీ నేతలు, కార్యకర్తలను హతమారిస్తే, పల్నాడులోనే 20మందికి పైగా హత్యకు గురయ్యారని బుద్దా చెప్పారు.

### డీజీపీ తీరు పోలీస్ వ్యవస్థకే తలవంపులు

వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు అధికార మదంతో రెచ్చిపోతుంటే డీజీపీ చోద్యం చూడటం బాధాకరమని బుద్దా అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో విజయవాడ సీపీగా, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా సమర్థవంతంగా పనిచేసిన రాజేంద్రనాథ్ రెడ్డి, నేడు డీజీపీగా ఉండి తన విధినిర్వహణను జగన్ రెడ్డి కాళ్లదగ్గర పెట్టడం నిజంగా పోలీస్ శాఖకే అవమానకరం. సాగునీటి ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఉమ్మడిచిత్తూరు జిల్లాలోని తంబళ్లపల్లె వెళ్తున్న సందర్భంలో వైసీపీ గూండాలు, కిరాయిమూకలు ఆయనపై హత్యాయత్నం చేస్తే, తప్పుచేసిన వారిని శిక్షించాల్సిన పోలీస్ శాఖ మాజీ ముఖ్యమంత్రిపైనే హత్యాయత్నం కేసుపెట్టడం సిగ్గుచేటు. నిన్నటికి నిన్న అనంతపురం జిల్లాలో అక్రమమద్యం తరలిస్తున్నవారిని పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులపై వైసీపీ కార్యకర్తలు, అక్కడి వార్డు వాలంటీర్లు దాడిచేసి చావగొడితే, సాటి పోలీసులకు అండగా నిలవకుండా, తప్పుచేసిన వారికి వత్తాసు పలకడం ఎలాంటి పోలీసింగో డీజీపీ చెప్పాలి. టీడీపీ సహా, ఇతర పార్టీల నేతలు, కార్యకర్తలపై దాడిచేసిన వైసీపీ వాళ్లను దగ్గరుండి రక్షిస్తున్న పోలీసులు, ఆఖరికి తమపై దాడి చేస్తున్న వైసీపీ వాళ్లను కూడా ఏమీచేయలేని దుస్థితికి రావడంపై డీజీపీ ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకుంటే మంచిది. డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి.. కొల్లి రఘురామిరెడ్డిలాంటి పోలీస్ అధికారులు, కిందిస్థాయి సిబ్బంది చేస్తున్న తప్పులన్నీ లెక్కిస్తున్నాం. ఖాకీ డ్రెస్ వేసుకొని కరుడుగట్టిన వైసీపీ కార్యకర్తల్లా రెచ్చిపోతున్న పోలీసుల జాబితా మొత్తం మా దగ్గరుంది. ఆరునెలల్లో జగన్ రెడ్డి కథ ముగిసి, టీడీపీ శకం ఆరంభమవుతుందని గుర్తుంచుకోండి. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే జగన్ రెడ్డి అండతో రెచ్చిపోతున్న ప్రతి పోలీస్‌కు చెప్పాల్సిన పద్ధతిలో బుద్ధిచెబుతాం. మొత్తం పోలీస్ వ్యవస్థను మేం తప్పు పట్టడంలేదు. చట్టాన్ని ఉల్లంఘించి, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, వైసీపీకి ఊడిగం చేస్తున్నవారినే మా లిస్ట్ లో పెట్టామని బుద్దా స్పష్టం చేశారు.

### ఇప్పటి వరకు ఒక లెక్క. 2024 తర్వాత చంద్రబాబు మరో లెక్క

చంద్రబాబునాయుడిపై దాడిచేసినా...మరోటి చేసినా ఆయన శాంతస్వభావి.. మనల్నేమీ చేయడులే అనుకుంటున్నారేమో.. అలాంటి పిచ్చిఆలోచనలు మానుకోవాలని బుద్దా అన్నారు. తనను, తన కుటుంబాన్ని అవమానించిన పిచ్చికుక్కల్ని చంద్రబాబు వదిలేస్తారు అనుకోవడం భ్రమే. ఇంతకు ముందున్న చంద్రబాబు వేరు.. 2024లో ముఖ్యమంత్రి అయ్యాక ఉండే చంద్రబాబు వేరు. ఇప్పుడు జగన్ రెడ్డి విసిరే బిస్కట్లకు ఆశపడి మొరుగుతున్న కుక్కలన్నీ చంద్రబాబు పాలనలో గొంతెత్తలేదేం? తన అధికారానికి మార్గం సుగమం చేసిన తల్లిని, చెల్లినే వాడుకొని వదిలేసిన జగన్ రెడ్డి, రాజేంద్రనాథ్ రెడ్డి లాంటి అధికారుల్ని కాపాడతాడా? చంద్రబాబునాయుడు హత్యాయత్నం చేసేవారే అయితే, ఆయన మమ్మల్ని కట్టడి చేయకుండా స్వేచ్ఛగా వదిలేస్తే, వైసీపీ వాళ్లెవరూ రాష్ట్రంలో కనిపించరని తెలుసుకోండి. చంద్రబాబు ఇంటిపైకి దాడికెళ్లిన జోగి రమేశ్‌కు మంత్రి పదవి ఇవ్వడం, మాచర్లలో మాపై దాడిచేసే వ్యక్తిని మున్సిపల్ ఛైర్మన్‌ను చేయడం ఇవన్నీ జగన్ రెడ్డి పైశాచిక ఆనందానికి పరాకాష్టలే. చంద్రబాబు సహా, టీడీపీ నేతల్ని ఇబ్బందులు పెట్టిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సహా, వైసీపీ ఎమ్మెల్యేలు మంత్రులు, వారికి సహకరిస్తున్న పోలీసుల్ని ఎవర్నీ వదిలిపెట్టం. పోలీసుల్లో కిందిస్థాయి సిబ్బందికి ఇచ్చే అలవెన్సులు ఎందుకు నిలిపేశారని జగన్ రెడ్డిని అడిగే ధైర్యం డీజీపీకి ఉందా? చిత్తూరు ఎస్పీ రిషాంత్ రెడ్డి పోలీస్ యూనిఫామ్ వేసుకున్న వైసీపీ నేత. ఆయన ప్రవర్తన, మాటలు పోలీస్ వ్యవస్థకే కళంకమని బుద్దా విమర్శించారు.

### హీరో చంద్రబాబే

కార్యకర్తలు, పోలీసుల్ని అడ్డంపెట్టుకొని రోడ్లమీదకు వచ్చి హీరోయిజం చేసేవాళ్లు ఎప్పటికీ హీరోలు కాలేరు. అధికారం, బలగం, డబ్బుతో పని లేకుండా గుండె ధైర్యంతో, రొమ్ము విరిచి నిలబడేవాడే నిజమైన హీరో. అలాంటి హీరోయిజం చంద్రబాబుకే సాధ్యం . పుంగనూరు సమీపంలో వైసీపీ గూండాలు దాడికి యత్నించినా వెనకడుగు వేయకుండా ముందుకు వెళ్లారు.. గతంలో ఎన్నోసార్లు ఆయనపై దాడికి యత్నించినా ఎప్పుడూ, ఎక్కడా తొణకలేదు.. బెణకలేదు అని వెంకన్న పేర్కొన్నారు.

### మాచర్లలో టీడీపీ నేతలతో పాటు, న్యాయవాదిపై దాడి జరిగితే, ఆ కేసుని డీజీపీ ఏం చేశారు: పారా కిశోర్

2020 మార్చి 11న మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, బోదిలవీడు గ్రామంలో టీడీపీ కార్యకర్తలను నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటే, వారికి అండగా నిలవడానికి వెళ్లిన టీడీపీ నేతలతో పాటు న్యాయపరమైన సహాయం కోసం వెళ్లిన నాపై పిన్నెల్లి గూండాలు పాశవికంగా దాడిచేశారని హై కోర్టు న్యాయవాది పారా కిషోర్ చెప్పారు. స్థానికసంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధమైన టీడీపీ సానుభూతిపరులకు అండగా ఉండటానికి వెళ్లడం మేం చేసినతప్పా? మాపై దాడిచేసి, ఆ దృశ్యాలను వీడియోలు తీసి మరీ స్థానిక ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి చూపించారు. అనాడు మాచర్లలో ఎన్ని ఘటనలు జరిగితే ఈ ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టింది...నిన్న పుంగనూరులో ఎన్ని ఘటనలకు ఎన్నికేసులు పెట్టారో చెప్పండి. మాపై అతి దారుణంగా దాడి జరిగితే మాచర్ల వచ్చిన డీఐజీ చట్టప్రకారం ఎంతమందిని శిక్షించారు? బాధితులమైన మేం అన్ని ఆధారాలను ప్రజలముందు, పోలీసుల ముందు పెట్టినా నిందితుల్ని ఎందుకు శిక్షించలేదు? మాచర్ల ఘటన సహా, ఈ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన వైసీపీ ముష్కరుల రాక్షసచర్యలపై డీజీపీ ఏనాడైనా సమీక్షించారా? మాచర్లలో మాపై దాడి జరిగినప్పటి రక్తపు మరకల తాలూకా వస్త్రాలు మా వద్దే ఉన్నాయి. అవి లేకుండానే ఈ డీజీపీ, అప్పట్లో అక్కడ పనిచేసిన పోలీసులు తూతూ మంత్రంగా కేసులు కట్టి మమ అనిపించారు. మాచర్ల ఎమ్మెల్యే, అతనికి తొత్తుగా పనిచేసిన సీఐ భక్తవత్సల రెడ్డి ఎందరో టీడీపీ నేతలు, కార్యకర్తల్ని చిత్రహింసలకు గురిచేశారు. భక్తవత్సల రెడ్డి పోలీస్ స్టేషన్లోనే టీడీపీ కార్యకర్తలను దారుణంగా హింసించారు. మాచర్ల నియోజకవర్గం దంగలగుంట గ్రామానికి చెందిన టీడీపీకి చెందిన బీసీ నేతల్ని ఒకకేసులో ఇరికించిన భక్తవత్సలరెడ్డి, వారిని 16రోజుల పాటు దారుణంగా చావగొట్టారు. ఆనాడు బాధితుల్ని కోర్టుకు తీసుకెళ్లేటప్పుడు కూడా భక్తవత్సల రెడ్డి దాడిచేశారు. దానికి సంబంధించి సదరు సీఐపై మాచర్ల పట్టణ పోలీస్ స్టేషన్లో నమోదైన ఎఫ్.ఐ.ఆర్ (287/2019)పై డీజీపీ ఏం చర్యలు తీసుకున్నారు? భక్తవత్సల రెడ్డి వేధింపులు తట్టుకోలేక ఎందరో టీడీపీ నేతలు, కార్యకర్తలు ఊళ్లు వదిలివెళ్లిపోయారు. దానికి డీజీపీ ఏం సమాధానం చెబుతారు? పుంగనూరు ఘటనను డీజీపీ నిస్సిగ్గు గా సమర్థిస్తున్నారు. టీడీపీ నేతలతోపాటు, న్యాయవాదులపైనా దాడిచేస్తే, ఎవరినీ శిక్షించరా? టీడీపీ కార్యాలయంపై వైసీపీ కార్యకర్తలు దాడిచేసినప్పుడు రాంబాబు అనే డీఎస్పీ బయటఉండి కొందరిని ఉసిగొల్పారు. ఆనాడు జరిగిన దానికి సంబంధించిన ఆధారాలను మేం బయటపెట్టినా, డీజీపీ సదరు డీఎస్పీపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. డీజీపీ తన విధినిర్వహణను విస్మరించి బాధ్యతారాహిత్యంతో ప్రవర్తిస్తున్నందుకు తగిన మూల్యం చెల్లించుకుంటారని న్యాయవాది కిశోర్ హెచ్చరించారు.

# చంద్రబాబుతోనే అన్ని రంగాల అభివృద్ధి సాధ్యం

రామకుప్పం (చైతన్యరథం) : కుప్పం నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి, కుప్పం నియోజకవర్గ సమన్వయం కమిటీ కన్వీనర్ చంద్రశేఖర్, చంద్రబాబు పి ఏ మనోహర్, పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ ఎంపీపీ అంజినేయరెడ్డి లు పేర్కొన్నారు. గురువారం కుప్పం నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వర్యంలో ఈనెల 4 నుంచి ప్రారంభమైన సైకిల్ ర్యాలీ నేటితో ముగిసింది. ఉస్సీగాని పల్లి, బల్ల పంచాయతీల్లో నేతలు మాట్లాడుతూ గత వారం రోజులుగా మండలంలో జరిగిన సైకిల్ ర్యాలీ కు అనూహ్య స్పందన లభించిందన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలు సాదర స్వాగతం



పలికారన్నారు. ముఖ్యంగా మహిళల అడుగడుగునా మంగళ హారతులతో బ్రహ్మరథం పట్టారన్నారు. వైసీపీ అధినేత జగన్ ఒక్క ఛాన్స్ అంటూ అరచేతుల్లో స్వర్గం చూపిన చందంగా చెప్పిన మాటలు నమ్మి ఓట్లేసిన వారు తాము మోసపయామని గుర్తించారని తెలిపారు.అందుకే తాము చేపట్టిన సైకిల్ యాత్రలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని సంఘీభావం తెలిపారు. రాష్ట్రంలో వైసీపీ అరాచకాలు, అవినీతి, దౌర్జన్యాలు తో విసిగి పోయామని జనం టీడీపీ అధికారంలోకి వస్తేనే తమ బతుకులు బాగుపడతాయి నిర్ణయానికి వచ్చారన్నారు. కుప్పం ప్రజలు చంద్రబాబే తమ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారని, తమ భవిష్యత్ తరాలకు బంగారు భవిష్యత్ ఇస్తారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబును లక్ష మెజారిటీతో గెలిపించేందుకు వారు సిద్ధంగా ఉన్నారన్నారు.

# ప్రమాదంలో చంద్రబాబు భద్రత?

రాష్ట్రంలో ప్రమాదకరమైన వ్యక్తి చేతిలో అధికారం వున్నది. రామన్నఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావడానికి రాజకీయ ప్రత్యర్థులను అడ్డు తొలగించు కోవడానికి కూడా వెనకాడని పరిస్థితి కనిపిస్తుంది అధికార పక్షంలో. నిరంకుశత్వం, అరాచకం, దాడులే ఆయుధంగా అధికారాన్ని తిరిగి నిబెట్టుకోవడానికి ప్రతి పక్ష నాయకుడు చంద్రబాబు పై దాడులకు తెగబడు తున్నది అధికార పార్టీ వైసీపీ. రాష్ట్రంలో శాంతి భద్రత లు పూర్తిగా క్షీణించాయి అనడానికి రాష్ట్రంలో నిత్యం ఎన్.ఎస్.జి కమెండోల రక్షణలో వున్న చంద్రబాబుపై జరుగుతున్న దాడులే నిదర్శనం. రాష్ట్రంలో హింసకు తావు లేకుండా ప్రధాన ప్రతిపక్ష నాయకుడి పర్యటన కొనసాగించేలా తోడ్పాటు అందించడం, రక్షణ కల్పించడం పోలీసులు భాధ్యత. కానీ జగన్ పాలనలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడి చంద్రబాబు భద్రత ఆందోళనకరంగా తయారైంది. ఆయన పర్యటనలు అడ్డుకోవడం, వేధించడం, రౌడీయిజం చెయ్యడం, రాళ్ళ దాడులు చెయ్యడం, తప్పుడు కేసులు పెట్టడం వంటి వికృతాలు తారాస్థాయికి చేరాయి. ఇది ప్రజాస్వామ్యమో, రాచరికమో అర్థం కావడంలేదు. గతంలో చాలా మంది ముఖ్యమంత్రులు రాష్ట్రాన్ని పరిపాలించారు. కానీ ఈ విధమైన కక్ష సాధింపులతో, పగ, ప్రతీకారంతో ఏ ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రి ప్రతి పక్ష నాయకుడు పై ఈ విధంగా రాళ్ళ దాడులు చేయించ లేదు. తప్పుడు కేసులు పెట్టలేదు. నాలుగున్నరేళ్లుగా ప్రతిపక్షనాయకుడు చంద్రబాబుపై అధికారం పక్షం నాయకులు, కార్యకర్తలు క్రూరంగా దాడులకు దిగుతున్నా అరాచకంగా వ్యవహరిస్తున్నా పోలీసులది ప్రేక్షక పాత్రే. జగన్ రెడ్డి ప్రభుత్వం ఎలా ఆడమంటే పోలీసు వ్యవస్థ అలా ఆడుతుంది. పోలీసులు వైసీపీ పెంపుడు మనుషులుగా వ్యవహరిస్తున్నారు. గత కొంతకాలంగా చంద్రబాబు ఎక్కడికి వెళ్లినా ఆయనపై జరుగుతున్నరాళ్ళ దాడులను చూస్తే చంద్రబాబు భద్రత ప్రమాదంలో పడిందని అర్థం అవుతుంది. ఎన్నికల దగ్గర పడుతున్నకొద్దీ అధికార పార్టీలో మరింత అసహనం పెరిగి చంద్రబాబు ప్రజాక్షేత్రంలో ప్రభుత్వాన్ని విమర్శించడాన్ని తట్టుకోలేక చంద్రబాబుపై మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్ అశాంతి, అలజడులతో అట్టుడుకి పోతుంది. రాష్ట్రంలో ఎటువంటి పరిస్థితులు ఉన్నాయో కేంద్రం అర్థం చేసుకోవాలి. చంద్రబాబుకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు చంద్రబాబుపై హత్యాయత్నం కేసుపెట్టడం దారుణం. రాష్ట్ర పోలీసులు ప్రభుత్వం ఎలా చెబితే అలా చేస్తున్నారు. కావునా రానున్న రోజుల్లో చంద్రబాబు లక్ష్యంగా మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో రాష్ట్రపోలీసులను తొలగించి చంద్రబాబు భద్రతపై కేంద్ర హెూంశాఖ దృష్టి సారించి ఆయన భద్రతకు మొత్తం కేంద్ర బలగాలతో రక్షణ కల్పించాల్సి వుంది.

వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని, అసమర్థతను, విధ్వంసాన్ని వివరించి ప్రజలను చైతన్యం చెయ్యడానికి ప్రజాక్షేత్రంలో పర్యటిస్తారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతారు. భద్రత కల్పించాల్సిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చంద్రబాబు పర్యటనలను అడుగడుగునా అడ్డుకొంటు దాడులకు దిగే ప్రమాదం వున్నది. జెడ్ ప్లస్ కేటగిరీ సెక్యూరిటీ ఉన్న చంద్రబాబు కాన్వాయ్‌పై ఎక్కడికి వెళ్లినా వైసిపీ నాయకులు, కార్యకర్తలు రాళ్లదాడి చేస్తున్నారు. ఇప్పటికే అనేక సార్లు జరిగిన రాళ్ళ దాడుల్లో ఎన్ ఎస్ జి కమెండోలు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు అడ్డుపెట్టి ఆయనను రక్షించడం జరిగింది. చంద్రబాబు భద్రత విషయంలో ఏపీ పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు అనేక సంఘటనల ద్వారా రుజువయింది. చంద్రబాబు కాన్వాయ్‌పై రాళ్లు వేసినా పోలీసులు పట్టించుకోవడం లేదు. యర్రగొండపాలెంలో చంద్రబాబు కాన్వాయ్ పై రాళ్ల దాడి జరిగినప్పుడు ఓ వృద్ధుడు గాయపడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది, అక్కడే రాళ్లదాడిలో చంద్రబాబు భద్రతా సిబ్బంది ఎన్ ఎస్ జి కమెండో కి రాయి తగిలి తలకు గాయమైంది. అదే రాయి చంద్రబాబుకి తగిలితే ఏమిటి పరిస్థితి. వారి ప్రాణాలను అడ్డుపెట్టి చంద్రబాబును కాపాడారు. నందిగామలో చంద్రబాబు రోడ్డు షో చేస్తుండగా రాళ్లదాడి జరిగింది. సి ఎస్ ఓ మధు అడ్డుగా నిలబడి చంద్రబాబును కాపాడారు. అప్పుడు తలకి రాయి తగిలి సీఎస్ఓ మధు తలకి బలమైన గాయ మైంది. ఇప్పుడు పుంగనూరులోను, అంగళ్లలోనూ వైసిపి కార్యకర్తలు రాళ్ల దాడి చేశారు. ఎన్.ఎస్.జి కమెండోలు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు అడ్డుపెట్టి చంద్రబాబును కాపాడారు. ఇప్పటికే అనేక సార్లు ఎన్ ఎస్ జి కమెండోలు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు అడ్డుపెట్టి ఆయనను రక్షించడం జరిగింది.

నాలుగేళ్లుగా జగన్ రెడ్డి పాలనలో జడ్ ప్లస్ భద్రతలో వున్నచంద్రబాబు పై జరిగిన దాడులు ఒకసారి పరిశీలిస్తే పల్నాడు ప్రాంతంలోవైసిపి నాయకుల దాడుల్లో గాయపడిన తెలుగుదేశం కార్యకర్తలను పరామర్శించడానికి చంద్రబాబు బయలుదేరితే ఆయన బయటికి రాకుండా ఇంటి గేటుకు తాళ్లు కట్టి నిర్బందించారు. తర్వాత రాజధాని ప్రాంతం అమరావతిలో రైతుల దీక్షకు మద్దతు తెలిపేందుకు బయలుదేరిన చంద్రబాబు కాన్వాయి పై వైసిపి కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడి చేస్తే దాన్ని సమర్థించే విధంగా ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కుఎవరికైనా ఉందంటూ అప్పటి పోలీసు అధికారి అన్నారు. తర్వాత అయ్యన్న పాత్రుడి కుమారుడి వివాహ కార్యక్రమానికి హాజరయ్యేందుకు చంద్రబాబు విశాఖ వెళితే విశాఖ విమానాశ్రయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు అడ్డుకొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడు తున్నారని అడ్డుకొనేందుకు తిరుపతి వెళితే రేణిగుంట విమానాశ్రయంలో చంద్రబాబుని అడ్డుకొని రోజంతా నిర్బందించారు. తర్వాత ఎమ్మెల్యే జోగిరమేష్ వందల మంది గుండాలతో చంద్రబాబు ఇంటిపై రాడ్డులతో, కర్రలతో దాడి చేశారు. తర్వాత సొంత నియోజకవర్గం కుప్పంలో చంద్రబాబు పర్యటన అడ్డు కుంటామని వైసిపి నాయకులు ముందే పిలుపు ఇచ్చి అడుగడునా అడ్డుకున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారు. తూర్పు గోదావరి జిల్లా అనపర్తిలో చంద్రబాబు పర్యటనకు పోలీసులే అనుమతి ఇచ్చి ముఖ్యమంత్రి ఆదేశాలతో రద్దు చేసారు. చంద్రబాబుని అడ్డుకొనేందుకు పోలీసులే రోడ్డుపై బైటాయించారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో పర్యటనకు అనుమతి ఇచ్చి చంద్రబాబు కాన్వాయ్‌పై రాళ్ల దాడి చెయ్యడం, భద్రతా సిబ్బంది తలలు పగల గొట్టారు. భద్రత సిబ్బంది బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లను అడ్డుగా పెట్టి చంద్రబాబుకు రక్షణ కల్పించారు. శాంతి భద్రతలను కాపాడాల్సిన మంత్రి ప్రతిపక్ష నేత పై రాళ్లు వేయించారు. యూపీ, బీహార్‌ల కంటే ఏపీలోనే పరిస్థితులు దారుణంగా దిగజారాయి. 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పని చేసి, ప్రస్తుత ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా చంద్రబాబు రాష్ట్రంలో పర్యటించే హక్కులేదా? దేశ రాజకీయాల్లో సీనియర్ నాయకుడిగా, ఎన్.ఎస్.జి భద్రత వున్న చంద్రబాబు పట్ల ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించాల్సిన తీరు ఇదేనా?

ఎన్.ఎస్.జి భద్రతలో, ప్రజల, పోలీసుల మధ్య వున్నప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు పైనే హత్యాయత్నం చేసిన వైసిపి నాయకులే చంద్రబాబు హత్యాయత్నం చేశారని కేసుపెట్టారు అంటే రాష్ట్రంలో ఎంత అరాచక, నియంతృత్వ, అద్వాన్న పాలన సాగుతుందో రాష్ట్రంలో ఎటువంటి పరిస్థితులు ఉన్నాయో రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలి. చంద్రబాబుకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు చంద్రబాబుపై హత్యాయత్నం కేసుపెట్టడానికి సిగ్గు పడాలి. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుని తమ అధికారంతో అణచి వేచి తప్పుడు కేసులు పెట్టి, లొంగ తీసుకొని రాజకీయంగా బలపడాలి అనుకోవడం, అనైతికం. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజల మేలు కొరకు వినియోగించకుండా ప్రతిపక్షాన్ని దెబ్బతీయడానికి, అణగ తొక్కడానికి, ప్రతిపక్ష నాయకుడిని అంతం చెయ్యడానికి ఉపయోగించడం దేశ చరిత్రలో ఎక్కడా లేదు. రాష్ట్ర వ్యాప్తంగా తన పరిపాలన పట్ల పెరుగుతున్న వ్యతిరేకత పట్ల జగన్ కళ్ళల్లో, ఆయన శిభిరంలో కలవరం మొదలైంది. తన ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధపడుతున్నారన్నవిషయం గ్రహించిన జగన్‌లో అక్కసు, అసహనం పెరిగిపోతున్నాయి. నిరాశ, నిస్పృహ అలుముకుంటున్నాయి. అందుకే ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రజల కళ్ళకు గంతలు కట్టేందుకు తన కార్యకర్తలను ఉసిగొల్పి వారితో రాళ్ళ దాడి చేయించి, వారితోనే పోలీసులకు ఫిర్యాదు చేయించి ప్రతి పక్ష నాయకుడు చంద్రబాబు పై తప్పుడు కేసులు పెడుతున్నారు. వైసీపీ కార్యకర్తలు చంద్రబాబుపైనే రాళు రువ్వి హత్యాప్రయత్నం చేసి తిరిగి ఆయన పైనే హత్యాయత్నం నేరం మోపడం జగన్ కుట్ర రాజకీయాలకు పరాకాష్ట. ఎన్.ఎస్.జి రక్షణలో ఉన్న చంద్రబాబు పై కేసు నమోదు చేయడం దుర్మార్గం. ఏమిటి ఆయన చేసిన నేరం? ప్రతిపక్ష నేతగా ప్రజల పక్షాన, ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, దోపిడీ, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను నిలదీసే బాధ్యత చంద్రబాబుకు లేదా? అంగళ్ల ప్రాంతంలో నగరి, హంద్రీ-నీవా రెండు ప్రాజెక్టుల్లో రూ.5వేల కోట్ల స్కాం జరిగింది. భూ సేకరణ, అర్అండ్అర్ ప్యాకేజీల్లో భారీగా నిధుల దుర్వినియోగం జరిగింది. ఆ స్కాంను చంద్రబాబు బయటపెట్టడాన్ని తట్టుకోలేని మంత్రి పెద్దిరెడ్డి అనుచరులు, వైసీపీ కార్యకర్తలు చంద్రబాబుపై రాళ్ళ దాడికి పాల్పడి హత్యాయత్నం చేశారు. చంద్రబాబు పై అక్రమకేసులు, తప్పుడు కేసులు పెట్టడం జగన్ రెడ్డి కుటుంభానికి అలవాటుగా మారింది. అ.ని.శా కోర్టు నుండి, సుప్రీం కోర్టు వరకు ఎన్నో కేసులు, సభాసంఘాలు వేసి ఇబ్బంది పెట్టాలని చూసినా ఎక్కడా ఆరోపణలు రుజువు చెయ్యలేక పొయ్యారు. తమ తప్పులు ఎత్తి చూపిన, వైఫల్యాలను ఎండగట్టిన వారిపై దాడులు చెయ్యడం, తప్పుడు కేసులు పెట్టి విధించాలని చూస్తున్నారు. నియంతలు పాలకులు అయితే పరిపాలన ఇలానే వుంటుంది. ఫాసిష్టు పాలనలో జరుగుతున్న అవినీతిని, అధికార దుర్వినియోగాన్ని అడ్డుకోవాలసింది నవ్యాంధ్రా సమాజమే.

## జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

**- అడ్డొస్తే తొక్కుకుంటూ పోతాం : టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు**



శ్రీకాకుళం (చైతన్యరథం): ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు సీఎం జగన్‌కు బుద్ధి చెబుతారని టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు అన్నారు. ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడారు. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే జగన్ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని, ప్రజల్లో చైతన్యం వచ్చిందన్నారు. జగన్‌ను భరించే ఓపిక ప్రజలకు లేదని, తిరగపడతామన్నారు. అడ్డొస్తే తొక్కుకుంటూ పోతామని, ఒక్క అవకాశం అని జగన్‌కు అవకాశం ఇచ్చారు... కానీ జగన్ ప్రజలకు నరకం చూపించారని అన్నారు. టీడీపీని చూసి వైసీపీ భయపడుతోందని, భయపడి టీడీపీ అధినేత చంద్రబాబుపై కేసు పెట్టారు. జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి అని హెచ్చరించారు.

## సుగూరు దర్మపురం నందు మహాశక్తి అవగాహన



హిందూపురం (చైతన్యరథం) మహిళలకు మహోపకారం చేయాలని సంకల్పమే మహాశక్తి అని టీడీపీ మహిళలు పేర్కొన్నారు. గురువారం సూగూరు ధర్మపురం నందు మహాశక్తి ప్రచారం నిర్వహించారు. తెలుగు మహిళల ఇంటి ఇంటికి తిరుగుతూ మహాశక్తిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మహిళలందరికీ మహోపకారం చేయాలనే సంకల్పంతో నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోని మహాశక్తి ద్వారా అమలుపరస్తారని మహాశక్తి మహిళలకు మహోకారం చేయనున్నదని అందుకు మహిళలందరూ ఆశీర్వదించి తెలుగుదేశం పార్టీకి మద్దతునందించి గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి పరిమళ పట్టణ అధ్యక్షురాలు విజయలక్ష్మి అంగన్వాడీ రాష్ట్ర కార్యదర్శి వెంకటలక్ష్మి గంగమ్మ మాజీ కౌన్సిలర్ ఓబులమ్మ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



# మణిపూర్లో త్వరలో శాంతి వికసిస్తుంది

## ఈశాన్యభారత సంక్షోభానికి కాంగ్రెస్సే ప్రధాన కారణమన్న మోదీ

- మణిపూర్ హింసాకాండ విచారకరం
- మహిళలపై హింసకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తాం
- రాష్ట్రాన్ని రాజకీయాలకు బలిపీఠం చేయవద్దు
- రానున్న లోక్ సభ ఎన్నికల్లో మరో రికార్డు సృష్టిస్తాం
- గత ఐదేళ్లలో 13 కోట్ల ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారు
- మా ప్రభుత్వం పట్ల దేశప్రజలకు పూర్తి విశ్వాసముంది
- 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్
- ప్రతిపక్షాలది అహంకారపూరిత కూటమి
- రెండు గంటలకు పైగా అవిశ్వాస తీర్మానం చర్చకు సమాధానమిచ్చిన మోదీ

కల్లోలిత మణిపూర్ సమస్యపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లోక్‌సభలో గురువారం నాడు స్పందించారు. కాంగ్రెస్ ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై జరిగిన మూడురోజుల చర్చకు రెండు గంటలకు పైగా సమాధానమిస్తూ మణిపూర్ సమస్యపై క్లుప్తంగా మాట్లాడి, కాంగ్రెస్ పాలనలోని ఈశాన్య భారత పరిస్థితి గత తొమ్మిదేళ్ల తన పాలనలో మారిన స్వరూపాన్ని గురించి వివరంగా చెప్పారు. ఆ ప్రాంత సమస్యలన్నింటికీ కాంగ్రెస్సే మూలకారణమని మోదీ ఆరోపించారు.

మణిపూర్‌పై ప్రధానితో మాట్లాడించేందుకు వ్యూహాత్మకంగా అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించిన కాంగ్రెస్, ఇండియా కూటమి సభ్యులు గంటన్నరసేపు మాట్లాడినా ప్రధాని మణిపూర్ గురించి ప్రస్తావించక పోవడంతో సభనుంచి నిష్క్రమించారు. వారి చర్యను ఎండగడుతూ కాంగ్రెస్, మిత్రపార్టీలపై మోదీ ధ్వజమెత్తారు. బుధవారం నాటిచర్చలో మణిపూర్ సమస్య గురించి గృహమంత్రి వివరంగా మాట్లాడారని, దేశం మరియు పార్లమెంట్ తరుపున మణిపూర్ ప్రజలకు ఒక స్పష్టమైన హామీని ఇచ్చేందుకు అయన ప్రయత్నం చేశారని సభ్యులకు మోదీ గుర్తుచేశారు.

మణిపూర్‌లోని ఒక తెగవారికి షెడ్యూల్ ట్రైబ్ గుర్తింపు ఇవ్వాలని రాష్ట్ర హైకోర్ట్ చెప్పిన నేపథ్యంలో హింస ప్రబలిందని... మహిళలపై జరిగిన దాడులు చాలా బాధాకరమని, వాటిని తాను స్పష్టంగా ఖండించానని.. నేరం చేసినవారిని త్వరలో పట్టుకొని కఠినంగా శిక్షిస్తామని ప్రధాని హామీ ఇచ్చారు. మణిపూర్ ముఖ్యమంత్రి బీరేంద్ర సింగ్(బీజేపీ) ఆ రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం ఆరేళ్లుగా కృషి చేస్తున్నారని... కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల కృషితో మణిపూర్లో త్వరలో శాంతి వికసిస్తుందనే నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. మణిపూర్‌పై చర్చ పట్ల ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి లేదని.. కనుకనే సభ నుంచి నిష్క్రమించారని మోదీ ఆరోపించారు.

అవిశ్వాస తీర్మానంపై మాట్లాడిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వాడిన భాషను ప్రధాని తీవ్రంగా ఖండించారు. భరతమాత గురించి రాహుల్ వాడిన పదజాలం తీవ్ర అక్షేపణీయమని మోదీ అగ్రహం వ్యక్తంచేశారు. ఈ సమస్యపై కాంగ్రెస్ మొసలి కన్నీరు కారుస్తుందని ఈశాన్య భారతంలో గతంలో నెహ్రూ, ఇందిరా గాంధీ పాలనలో కాంగ్రెస్ వ్యవహరించిన విధానాన్ని ప్రధాని వివరించారు. 1962 లో చైనాతో యుద్ధం జరుగుతున్నప్పుడు అప్పటి ప్రధాని నెహ్రూ ఈశాన్య రాష్ట్రాల ప్రజలను గాలికి వదిలేశారని, 1966లో ఇందిరాగాంధీ మిజోరాం పౌరులపై వాయుసేనతో దాడులు చేయించారని తెలిపారు.

ఈశాన్య రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నప్పుడు జరిగిన పలు దారుణాలను ఉదహరిస్తూ.. పలుచోట్ల మిలిటెంట్ల పాలనే సాగేదని.. ప్రభుత్వ ఉద్యోగులుకూడా తీవ్రవాదులకు డబ్బు చెల్లించేవారని మోదీ ఎద్దేవాచేశారు. దీనికి



భిన్నంగా.. గత తొమ్మిదేళ్లలో ఆ ప్రాంతం సమగ్రంగా మారిపోయిందని.. కొత్త విమానాశ్రయాలు, రైల్వే రహదారులు, వందేభారత్ వంటి ఆధునిక రైళ్లు ఇతర ప్రాజెక్టులతో ఆ ప్రాం తం ముందుకు సాగుతోందని అయన వివరించారు

### 2024లో విజయం మాదే

ఎన్డీఏ ప్రభుత్వం పట్ల దేశప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని, తత్ఫలితంగా రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో మరలా గెలిచి ఒక కొత్త రికార్డును సృష్టిస్తామని మోదీ నొక్కి వక్కాణించారు. కాంగ్రెస్ పాలనలో ప్రపంచంలో ఆర్థికంగా 13వ స్థానంలో ఉన్న దేశం, తమ రెండో టర్మ్‌లో 5వ స్థానానికి ఎగబాకిందని... మూడో టర్మ్‌లో మూడోస్థానాన్ని దక్కించుకుంటుందన్నారు. గత ఐదేళ్లలోనే 13కోట్ల మంది భారతీయులు పేదరికం నుంచి బయటపడ్డారని ప్రధాని వెల్లడించారు.

కాంగ్రెస్‌పై తీవ్ర రాజకీయ దాడిచేస్తూ అవినీతికి, వంశపారంపర్య రాజకీయాలకు ఆలవాలమైన ఆ పార్టీ నేటి పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని ఎద్దేవాచేశారు. ఆ పార్టీ అధినేతకు దేశచరిత్ర, విలువలపై ఎటువంటి అవగాహన లేదని ఆరోపించారు. ఈ అవిశ్వాస తీర్మానంపై చర్చను ప్రారంభించడానికి సభలో ఆ పార్టీ నాయకుడు అధీర్ రంజన్ చౌధురికి అవకాశం ఇవ్వక పోవడాన్ని ప్రధాని తప్పు పట్టారు. 2018 లో కాంగ్రెస్ తనకు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టినప్పుడు రెండవసారి వారు 2023లో అదేపని చేస్తారని అనాడే చెప్పానని.. తిరిగి 2028లో మూడవ తీర్మానం చేస్తారని ఎగతాళిచేశారు.

కాంగ్రెస్ శాపాలు నా పట్ల వరాలుగా మారుతున్నాయని.. వారు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం పూర్తిగా రాజకీయ ప్రేరితమైందని, ఎటువంటి హోంవర్క్ చేయకుండా చాలా నిర్లక్ష్యంతో ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారని.. మూడో సారైనా గట్టిప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నామని ప్రధాని అన్నారు. దేశంలో జరుగుతున్న మంచి పట్ల ఎవరు మాట్లాడినా సహించే శక్తి కాంగ్రెస్‌కు లేదని, వారి ఆలోచనలు, విధానాలు పూర్తి గందరగోళంగా ఉంటాయని విమర్శించారు.

### అహంకార కూటమి

ఇటీవల బెంగుళూరులో జరిగిన ప్రతిపక్షాల సమావేశంలో యునైటెడ్ పీపుల్స్ అలయెన్స్ (యూపీఏ) కు అంత్యక్రియలు జరిపి 'ఇండియా కూటమి' పేరుతో కొత్త రంగు పులుముకొని కొత్త కూటమిని ఏర్పరిచారని.. అది వాస్తవంలో 'అహంకార కూటమి' అని ప్రధాని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అహంకారంతోనే ఒకప్పుడు లోక్ సభలో 400 సీట్లు సాధించిన ఆపార్టీ నేడు 40కు దిగజారిందన్నారు. ప్రతిపక్ష కూటమి పూర్తిగా అంతర్ వైరుధ్యాలతో కూడినదని, అది నిలబడలేదని వ్యాఖ్యానించారు.

### వికసిత భారతం

రానున్న 25 సంవత్సరాలు దేశానికి అత్యంత కీలకమని, దేశ ప్రజల ఆత్మ స్థైర్యం, సమర్థవంతమైన యువతను సద్వినియోగం చేసుకుంటే 2047నాటికి భారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని... అందుకోసం అందరూ సమష్టిగా కృషిచేయాలని మోదీ పిలుపునిచ్చారు. ప్రజల్లో తమపట్ల తమకున్న విశ్వాసాన్ని దెబ్బతీసేందుకు ఎవరూ ప్రయత్నించవద్దని ఆయన కోరారు. నేటి భారతం ఎవరి ముందూ తలవంచదని... ప్రపంచదేశాల్లో సముచిత స్థానం కోసం ఉవ్విళ్లూరుతోందని, వారి ఆశయం తప్పక నెరవేరుతుందని మోదీ వ్యాఖ్యానించారు. పార్లమెంట్ రాజకీయాలకు వేదిక కాదని... ఇది దేశ ప్రగతికి దిక్సూచి వంటిదని, సభ్యులందరూ గౌరవప్రదంగా నడుచుకోవాలని మోదీ హితవుపలికారు.

మోదీ సమాధానం ముగిసిన వెంటనే మూజువాణీ ఓటుతో అవిశ్వాసతీర్మానాన్ని సభ తిరస్కరించింది.

### కాంగ్రెస్ నాయకుని సస్పెన్షన్

లోక్ సభలో కాంగ్రెస్ పక్షనాయకుడు అధీర్ రంజన్ చౌధురి సస్పెన్షన్‌కు గురయ్యారు. అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా సభా నియమావళిని, మర్యాదను ఉల్లంఘిస్తూ పదేపదే వ్యవహరించినందున.. ఆయన ప్రవర్తనను సభా హక్కుల కమిటీకి నివేదించాలని.. ఆ కమిటీ నివేదిక వచ్చేవరకు అధీర్ రంజన్‌ను సభనుంచి సస్పెండ్ చేయాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఆమోదించింది.

# జగన్ నాయకుడు కాదు... వ్యాపారి

## పరిశ్రమలు ఇస్తే నాకేంటి? ఎంత వాటా అని అడుగుతారు

### వైసీపీని ఉత్తరాంధ్ర నుంచి తరిమేయాలి ❑ వారాహి యాత్రలో ప్రభుత్వంపై మండిపడ్డ జనసేనాని

విశాఖ (చైతన్యరథం): విశాఖలో జరుగుతున్న వారాహియాత్రలో సీఎం జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం గా పవన్ విరుచుకుపడ్డారు. జగన్ నాయకుడు కాదని.. వ్యాపారి అని విమర్శించారు. పరిశ్రమలు ఇస్తే నాకేంటి.. ఎంత వాటా అని జగన్ అడుగుతారని మండిపడ్డారు. మూడో విడత వారాహి యాత్రలో భాగంగా గురువారం విశాఖ జగదాంబ కూడలిలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాట్లాడారు. వైసీపీని ఉత్తరాంధ్ర నుంచి తరిమేయాలని అన్నారు. విశాఖను వైసీపీ విముక్తి ప్రాంతంగా చేసే వరకు తాను పోరాడుతానని తెలిపారు. గాజువాకలో ఓడిపోయినందుకు బాధ పడలేదని.. వైసీపీ విశాఖను ఏం చేస్తుందో అని బాధ పడ్డానన్నారు. అభివృద్ధి లేకుండా అప్పులు చేస్తే ప్రయోజనం ఏంటని పవన్ ప్రశ్నించారు. జగన్ నాయకుడు కాదు.. వ్యా పారి పేర్కొన్న పవన్.. పరిశ్రమలు ఇస్తే నాకేంటి.. ఎంత వాటా అని జగన్ అడుగుతారని విమర్శించారు. ఒకస్థాయికి వచ్చాక జగన్ కు.. డబ్బు పిచ్చిగా మారిందన్నారు. ఎంత డబ్బు తింటావు.. రూ.వేల కోట్లు ఏం చేసుకుంటావని అడిగారు. కష్టపడకుండా వచ్చే డబ్బు బానిసలుగా చేస్తుందని మండిపడ్డారు. 25 ఏళ్ల క్రితం జగదాంబ సెంటర్లో సుస్వాగతం సినిమాలో చేశానన్న పవన్.. మళ్లీ 25 ఏళ్ల తర్వా త ప్రజల కోసం.. ఇక్కడే వారాహి సభలో మాట్లాడుతున్నానని అన్నారు. సంస్కృ తి, సాహిత్యం నేర్పింది విశాఖ తెలిపారు. ఒకప్పుడు విశాఖ అంటే ప్రశాంత నగరమని.. అలాంటి



విశాఖలో గూండా రాజ్యం ఏలుతోం ది.. రౌడీలు అరాచకాలు చేస్తున్నారని విమర్శించారు. పవన్ కల్యాణ్ ఉన్నం త వరకు విశాఖ వాసులు నిశ్చింతగా ఉండవచ్చని చెప్పారు. రుషికొండను చెక్కేశారని.. ఎర్రమట్టి దిబ్బలు తవ్వేశారని అగ్రహం వ్యక్తం చేశారు. నేను ఓడి నిరాశపడినప్పుడు నాలో జీవం తెచ్చింది విశాఖ అని అన్నారు. ముగ్గురు నిర్మాణ కార్మికులు మంగళగిరి వచ్చి బాధ చెప్పుకున్నారన్న పవన్.. అప్పుడే విశాఖలో నిర్మాణ కార్మికుల తరఫున పోరాటం చేశానని పేర్కొ న్నారు. విశాఖ నన్ను గుండెల్లో పెట్టీ చూసుకుందని.. నాకు వాలంటీర్ల మీద ద్వేషం లేదని చెప్పుకొచ్చారు. కేవలం అయిదు వేల రూపాయలకు పని చేస్తున్నారు.. మరో రూ.5 వేలు ఇచ్చే ఆలోచన ఉన్నవాడిని అని తెలిపారు. వాలంటీర్ల ద్వారా డేటా తీసుకుని హైదరాబాద్లో కంపెనీకి పంపుతున్నారని ఆరోపించారు.

## మార్గదర్శి చందాదారులకు నోటీసుల అంశంపై మా ప్రభుత్వం చేసింది తప్పు : ఎంపీ రఘురామకృష్ణరాజు

న్యూఢిల్లీ: మార్గదర్శి చందాదారులకు నోటీసుల అంశంపై ఏపీలోని వైసీపీ ప్రభుత్వం చేసింది తప్పేనని ఆ పార్టీ ఎం.పీ రఘురామకృష్ణరాజు అన్నారు. ఢిల్లీలో ఎంపీ రఘురామకృష్ణరాజు గురువారం మీడియాతో మాట్లాడుతూ మార్గదర్శి చందాదారులకు నోటీసులిచ్చి సాక్షిలో ప్రకటన ఇచ్చుకున్నారని తప్పుబట్టారు. మార్గదర్శి చందాదారులకు నోటీసుల అంశంపై హైకోర్టులో వాదనలు జరిగాయి. తీర్పు రిజర్వులో ఉంది. ఈ వారంలో కోర్టు ఆదేశం వస్తుంది. చందాదారులకు నోటీసుల అంశంపై మా ప్రభుత్వం చేసింది తప్పు. మార్గదర్శి అంశంలో ప్రభుత్వాన్ని కోర్టులు అనేకసార్లు తప్పుబట్టాయి. ఎన్ని కేసులు పెట్టినా రామోజీరావు నిజాలు రాయడం మానరు. నిజాలు రాస్తేనే పత్రికలకు ప్రజల్లో విశ్వసనీయత ఉంటుంది. నిజాలు రాసే పత్రికలనే ప్రజలు కొంటారు. బలవంతంగా అంటగట్టే పత్రికలను ప్రజలు కొనరు. ఈనాడు పత్రికలోని నాణ్యత కోసం పాఠకులు కొంటున్నారు. సీఐడీ పనికిమాలినతనానికి, చిత్రహింసలకు నేనే ప్రత్యక్ష సాక్షిననో రఘురామకృష్ణరాజు పేర్కొన్నారు.

### అఖిలప్రియ సమక్షంలో టీడీపీలో చేరికలు

నంద్యాల: నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో వైసీపీకి గట్టి షాక్ తగిలింది. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ సమక్షంలో శిరివెళ్ల మండలంలోని 40 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరాయి. అఖిలప్రియ వారికి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అఖిలప్రియ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి నూకలు చెల్లిపోయాయన్నారు. జగన్ అరాచక పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు.

### గ్రామ పంచాయతీలకు కేంద్రం ఇచ్చిన నిధులను దారిమళ్లించారు: పురందేశ్వరి

ఒంగోలు : గ్రామ పంచాయతీలకు కేంద్రం ఇచ్చిన నిధులను దారిమళ్లించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆరోపించారు. నిధుల లేమి వల్ల గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగట్లేదన్నారు. ఒంగోలులో గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సొంత డబ్బులు పెట్టి సర్పంచులు పనులు చేస్తే, చేసిన పనులకు బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. సర్పంచుల మాదిరిగానే చిన్న గుత్తేదారులు కూడా ఇబ్బంది పడుతున్నారు. చేసిన పనులకు బిల్లులు రాక చిన్న గుత్తేదారులు కూడా రోడ్డునపడ్డారు. ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి తీసుకొచ్చిన పాపం.. జగన్ ది కాదా అని ప్రశ్నించారు. జగన్ ఎప్పుడైనా సర్పంచుల దయనీయ పరిస్థితిపై మాట్లాడారా? గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలపైనే జగన్ మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా ఎన్నుకున్న సర్పంచుల వ్యవస్థను అవమానపరుస్తున్నారన్నారు.

### టీడీపీ నిధికి కోసం రూ.15 వేలు ఇచ్చిన బాలిక

పార్వతీపురం మన్యం : టీడీపీ నిధికి కోసం తాను దాచి పెట్టుకున్న రూ.15 వేలు ఇచ్చిన ఇక పార్టీ అధినేత చంద్రబాబునాయుడిని ఆశ్చర్య పరిచింది. పార్వతీపురం మన్యం జిల్లా బలిజపేట మండలం తుమరాడ గ్రామానికి చెందిన ఆ బాలిక మా భవిష్యత్ బాగుండాలంటే మీరు సీఎం కావాలని చంద్రబాబుతో చెప్పింది. బాలిక గుణాన్ని, ధైర్యాన్ని చంద్రబాబు మెచ్చుకున్నారు.

### సెబ్ పోలీస్ స్టేషన్‌పై దాడి చేస్తే నిందితులపై బెయిలబుల్ కేసులు

అనంతపురం: అనంతపురంలో ఎమ్మెల్యే అనుచరులమంటూ 33వ డివిజన్ కార్పొరేటర్, వైసీపీ నేత సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో (సెబ్) పోలీస్ స్టేషన్‌పై దాడి చేసి పోలీసులను చితకబాదిన కేసులో టూటౌన్ పోలీసులు బెయిలబుల్ సెక్షన్లు నమోదు చేయటం విమర్శలకు తావిస్తోంది. ఎక్సైజ్ పోలీసులపై దాడి చేస్తే బెయిలబుల్ సెక్షన్లు నమోదు చేయడం వెనుక అధికార పార్టీ నేతల ఒత్తిళ్లున్నాయని తెలుస్తోంది. అనంతపురం టూటౌన్ పీఎస్ లో కేసును బలహీనపర్చేందుకు అధికారపార్టీ నేతలు నడిపిన మంత్రాంగం మేరకే బెయిలబుల్ సెక్షన్లు నమోదు చేశారు. ఎక్సైజ్ మహిళా కానిస్టేబుల్ రాధమ్మ ఫిర్యాదు మేరకు క్రైమ్ 145/23 కింద కేసు నమోదు చేసిన పోలీసులు ఐపీసీ - 323,186, 506, 506, 509 రెడ్ విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. వైసీపీ నేతలతో పాటు పోలీసులపై దాడులకు దిగిన వాలంటీర్లు హర్షవర్ధన్ రెడ్డి, నూర్ మహమ్మద్, అనిల్ కుమార్, ఆర్యవర్ధన్ కేసు నమోదు చేయకపోవటం గమనార్హం.

### నోరు విప్పొద్దు:

ఎక్సైజ్ పీఎస్ సిబ్బందిపై దాడి ఘటన గురించి ఎలాంటి వ్యాఖ్యలూ చేయవద్దని గుల్జారుపేట ఎక్సైజ్ అధికారులకు జిల్లా పోలీసు ఉన్నతాధికారుల అల్టిమేటం జారీ చేశారు. దీనిపై బహిరంగంగా నోరు విప్పొద్దని, ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దని అధికారులు ఆదేశించారు. నిన్న గుల్జారుపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ఎక్సైజ్ సీఐ, మహిళా సిబ్బందిపై వైసీపీ నేత జరిపిన దాడిలో గాయపడిన హెడ్ కానిస్టేబుల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇలా ఉంటే ఎక్సైజ్ పీఎస్ ముందు వామపక్ష నేతలు ఆందోళనకు దిగి, దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### అసమర్థ కంపెనీకి పనులు అప్పగించడం వల్లే ఆగిన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం

పోలవరం ప్రాజెక్ట్ లో 80శాతం పనులు పూర్తి చేసిన ఏజెన్సీని కాదని మరో సంస్థకు పనులు అప్పగించారని, అసమర్థ కంపెనీకి పనులు అప్పగించడం వల్లే పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం ఆగిపోయిందని టీడీపీ శాసనసభాపక్ష ఉపనేత నిమ్మల రామానాయుడు అన్నారు. డయాఫ్రమ్ వాల్‌కు, కాపర్ డ్యామ్‌కు తేడా తెలియకుండానే మంత్రి అంబటి మాట్లాడుతున్నారన్నారు. పోలవరానికి వైసీపీ చేసిన అన్యాయాన్ని తెలుగుజాతి ఎప్పటికీ క్షమించబోదన్నారు.

### 28న రాష్ట్రపతి చేతుల మీదుగా ఎన్టీఆర్ స్మారక రూ. 100 నాణెం

న్యూఢిల్లీ: ఎన్టీఆర్ స్మారక రూ. 100 నాణెం ఈనెల 28న అధికారికంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విడుదల చేయనున్నారు. ఈ మేరకు ఎన్టీఆర్ కుటుంబసభ్యులకు కేంద్రం సమాచారం ఇచ్చింది. రాష్ట్రపతి భవన్ సూచనలతో వ్యక్తిగతంగా కుటుంబసభ్యులు, శ్రేయోభిలాషులకు బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఆహ్వానాలు పంపించారు. ఎన్టీఆర్ 100వ జయంతి సందర్భంగా ఆర్బీఐ ప్రత్యేక నాణెం రూపొందించింది. కేంద్ర ఆర్థికశాఖ సూచనలతో రూ.100 నాణెం తయారు చేసింది.

# టీడీపీ అధినేతను కలిసిన తాడికొండ ఎమ్మెల్యే శ్రీదేవి

**రక్షణ కల్పించాలని చంద్రబాబుని కోరిన వైసీపీ రెబల్ ఎమ్మెల్యే**



అమరావతి (చైతన్యరథం): వైసీపీ రెబల్ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి గురువారం టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. వారిద్దరు గంటపాటు సమావేశం అయినట్లు సమాచారం. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. "నేను కష్టాలు పడుతున్న సమయంలో.. చంద్రబాబు, లోకేష్ మద్దతిచ్చారు. చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశా. వైసీపీ గుండాలు నామీద దాడులు చేశారు. దిశాచట్టం ఎక్కడ ఉంది. ప్రస్తుతం తెలంగాణలో ఉంటున్నా. నాకు రక్షణ కల్పించాలని చంద్రబాబుని అడిగా. రానున్న రోజుల్లో ఏ పార్టీలో జాయిన్ అవుతానో ఆలోచించా. నాలుగున్నర నెలలపాటు ఆలోచన చేశా చంద్రబాబు, జగన్ పాలన బేరేజు వేసుకున్నా. నా నిర్ణయం త్వరలో చెప్తా. ఆర్ 5 జోన్‌లో ప్లాట్లు ఇవ్వొద్దని ఏపీ హైకోర్టే చెప్పింది. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు" అని ఉండవల్లి శ్రీదేవి తెలిపారు.

# దేవుడ్ని సైతం వదలని జగన్ ప్రచార పిచ్చి

**ఆలయ భూమిలో ఉన్న పార్కుకు వైఎస్ ఆర్ పార్కుగా పేరు మార్పు - మండిపడ్డ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ**



గుంటూరు (చైతన్యరథం) : జగన్ ప్రచార పిచ్చి పరాకాష్టకు చేరిందని దశాబ్దాల చరిత్ర ఉన్న ప్రముఖ నిర్మాణాల పేర్లు మార్చడం వైసీపీ ప్రభుత్వానికి పరిపాటుగా మారిందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ మండిపడ్డారు. ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలకు బులుగు రంగుల వేసి రూ.4 వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన జగన్ సర్కార్... దేవుడి పేరుతో ఉన్న పార్కు కు వైఎస్ ఆర్ పార్కుగా నామకరణం చేయడం దుర్మార్గమన్నారు. గురువారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర పెదకూరపాడు నియోజకవర్గంలోని సాగుతున్న నేపథ్యంలో పాదయాత్రకు మన్నవమోహనకృష్ణ తన సంఘీభావాన్ని తెలియజేసి యువనేతతో కలిసి నడిచారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ మీడియాతో మాట్లాడుతూ... ప్రముఖుల పేరుతో ఉన్న సంస్థలకు తనతండ్రి పేరు పెట్టుకుంటూ శునాకానందం పొందుతున్న జగన్... ఇప్పటికే ఎన్టీఆర్ యూనివర్సిటీ, విజయనగరం మహారాజా ఆస్పత్రి, విశాఖ వ్యూ పాయింట్‌కు పేర్లు తొలగించి వైఎస్ఆర్ పేరు పెట్టారని అన్నారు. తాజాగా గుంటూరులో ఓ పార్కు పేరును సైతం జగన్ ప్రభుత్వం మార్చేసిందని, గుంటూరు శ్యామలానగర్‌లోని సీతా రాముల పేరిట ఏర్పాటైన పార్కుకు వైఎస్ఆర్ అని పేరు మార్చుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం బాధాకరమన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు.. దశాబ్దాల చరిత్ర ఉన్న ప్రముఖ నిర్మాణాల పేర్లను మారుస్తూ వస్తోందని, విమర్శలు వస్తున్నా.. ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వ తీరుపై ప్రజలు మండిపడుతున్నా.. పట్టించుకోవడం లేదని, రాష్ట్రంలో చాలా సంస్థలకు పాతపేర్లు తీసేసి వైఎస్ఆర్ పేరు పెడుతుందన్నారు. సీతారాముల పేరిట ఏర్పాటైన పార్కు కు పేరు మార్చడం దుర్మార్గమని, శ్రీరాముడి ఆలయ భూమిలో ఏర్పాటైన పార్కు పేరు మార్చడాన్ని మన్నవ తప్పుబట్టారు. దేవుళ్లను సైతం హేళన చేసేలా పేర్లు మార్చడాన్ని ఆయన ఖండించారు.

# ముందుచూపు లేకపోవడంతోనే విద్యుత్ కోతలు

**ప్రభుత్వంపై మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్**



అద్దంకి (చైతన్యరథం): ప్రభుత్వ ముందుచూపు లేమితో వర్షాకాలంలో సైతం విద్యుత్ కోతలు విధిస్తున్నారని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. ఈమేరకు గురువారం ఓప్రకటన విడుదలచేశారు. ఇప్పటికే విద్యుత్ చార్జీలను ఇబ్బడిముబ్బడిగా పెంచి వినియోగదారులపై భారం మోపిన ప్రభుత్వం అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు మరింత బెంబేలెత్తిపోయేలా చేస్తుందన్నారు. రాత్రి సమయాలలో సైతం విద్యుత్ కోతలు విధిస్తుండటంతో ప్రజలు మరింత ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో కాకుండా అర్ధరాత్రి దాటిన తరువాత విద్యుత్ సరఫరా చేస్త న్నారన్నారు. ఇక వ్యవసాయానికి ఎప్పుడు సరఫరా అవుతుందో కూడా తెలియని పరి స్థితి నెలకొందన్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది సమస్యలను పరిష్కరించటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. దీంతో గతంలో ఎన్నడూ లేనివిధంగా విద్యుత్ సిబ్బంది సైతం సమ్మెకు దిగేందుకు సిద్ధం కావటంతో చర్చల పేరుతో విద్యుత్ ఉద్యోగ సంఘాల మధ్య ప్రభుత్వం చిచ్చు పెట్టిందన్నారు. విద్యుత్ కోతలతో గృహ అవసరాలతో పాటు మంచి నీటి పథకాలు, ఎత్తిపోతల పథకాలు కూడా అరకొరగా పనిచేస్తున్నాయన్నారు. ప్రభుత్వ విధానాలతో ప్రజలు విసిగిపోయి గద్దె దించేందుకు సిద్ధంగా ఉన్నారని రవికుమార్ పేర్కొన్నారు.

# విందూరులో భవిష్యత్తుకి గ్యారంటీ



గూడూరు చైతన్యరథం): గూడూరు మండల పరిధిలోని విందూరులో మినీ మానిఫెస్టో లో భవిష్యత్తుకి గ్యారంటీ పేరుతో ఇచ్చిన హామీలలో భాగంగా మహిళల కోసం ప్రత్యేకంగా మహాశక్తి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల పార్టీ అధ్యక్షుడు కొండూరు వెంకటేశ్వర్ల రాజు, రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి, తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి ఆధ్వర్యంలో ఇంటింటికీ కరపత్రాలు పంచి వారు మద్దతు తెలుపుతూ ఇచ్చిన పసుపు దారాలు తీసుకుని,అనంతరం మహిళలతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి గుండాల భారతి, నియోజకవర్గ అధ్యక్షురాలు తాళ్ల సుబ్బమ్మ, మాజీ కౌన్సిలర్ కోడిపర్తి కల్పన, పిలేల శ్రీదేవి, ముప్పాల సుబ్బరత్నమ్మ, పోబాక లక్ష్మి, సుధా, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలపై గళం విప్పుతున్న యువగళం : ఎమ్. ఎస్. బేగ్



విజయవాడ (చైతన్యరథం) : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మరికొద్ది రోజుల్లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోకి ప్రవేసిస్తున్న సమయంలో గురువారం విజయవాడలోని కేశినేని భవన్‌లో పశ్చిమ నియోజకవర్గం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పశ్చిమ మైనారిటీ నాయకులు ఎమ్.ఎస్ బేగ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లోకేష్ యువగళం పాదయాత్రకు పెద్దఎత్తున స్వాగత ఏర్పాట్లు చేయడంతో పాటు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రజా సమస్యలపై గళం విప్పుతున్న యువగళం పాదయాత్రకు ప్రజలనుంచి విశేషమైన స్పందన లభిస్తోందన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఎమ్.ఎస్ బేగ్ పిలుపునిచ్చారు. 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సారిపల్లి రాధాకృష్ణ, రాష్ట్ర నగరాల సాధికార సమితి అధ్యక్షులు మారుపిళ్ళ తిరుమలేష్, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు రాజు సోలాంకి, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి దనేకుల వెంకట సుబ్బారావు, ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ యెదుపాటి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్, డా.బి.వి మోహన్‌రెడ్డికి ఘనంగా నివాళులర్పించిన టీడీపీ నేతలు



ఎమ్మిగనూరు (చైతన్యరథం) : పట్టణంలోని కుర్ని కళ్యాణ మండపంలో కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి టీ నాయుడు, రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు , ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిశీలకులు శ్రీరాములు అధ్వర్యంలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు,తెలుగు యువత సభ్యులు నందమూరి వంశ వీరాభి , మానులు, టీఎన్ఎస్ఎఫ్ సభ్యులు ఐటీడీపీ సభ్యులతో కలిసి ఎమ్మిగనూరు నియోజకవర్గ స్థాయి టీడీపీ సమావేశం నిర్వహించి ఈ సమావేశంలో టీడీపీ వ్యవస్థాపకులు కీ.శే ఎన్టీఆర్, కీ.శే. బి వి మోహన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల సమర్పించి ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు డా.వి వి జయనాగేశ్వర రెడ్డి ఘనంగా నివాళులర్పించారు.

## ప్రాజెక్టులను ధ్వంసం చేసే నీచ సంస్కృతిది జగన్ రెడ్డిదే..!

- మాదినేని ఉమామహేశ్వర నాయుడు



గుంతకల్లు (చైతన్యరథం) : ప్రాజెక్టులను ప్రారంభించాల్సింది పోయి ఉన్న ప్రాజెక్టులను కూడా ధ్వంసం చేసే నీచ సంస్కృతికి జగన్ రెడ్డి ఒడిగడుతున్నాడని కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర్ నాయుడు అన్నారు. గుంతకల్లు నియోజకవర్గంలో ఉమ్మడి జిల్లా టీడీపీ అధినాయకులతో కలిసి ఉమామహేశ్వర నాయుడు ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పాలలో అభివృద్ధి ఏ విధంగా ఉంది నేడు సైకో జగన్ పాలనలో అభివృద్ధి ఏ స్థాయికి చేరిందో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు మన రాష్ట్రం, మన ప్రాంతం, మన ఊరు బాగుపడాలంటే సీఎంగా చంద్రబాబు నాయుడిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా కష్టపడాలన్నారు. సైకో జగన్ రెడ్డి పాలనంత దోపిడీ దౌర్జన్యాలు అక్రమ కేసులతో పాలన సాగుతోందని అలాంటి రాక్షస పాలనకు అడ్డుకట్ట వేసే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో బ్రాహ్మణులకు రక్షణ లేదు

- అర్చకుడిపై జరిగిన దాడిని ఖండించిన టీడీపీ నేతలు
- భీమవరంలో పవన్ శర్మకు పరామర్శ



భీమవరం (చైతన్యరథం) : వైసీపీ పాలనలో బ్రాహ్మణులకు రక్షణ లేకుండా పోయిందని, బ్రాహ్మణుల సంక్షేమాన్ని నిర్వీర్యం చేసి బ్రాహ్మణులకు రక్షణ లేకుండా చేసిన జగన్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చి రామ ప్రసాద్ వ్యాఖ్యానించారు. గురువారం భీమవరం గునుపూడి శివాలయంలో వైసీపీ నాయకుడి దాడికి గురైన పంద్రంగి పవన్ శర్మను పరామర్శించి సంఘీభావం తెలిపారు. గుడిలో స్వామి వారి పూజకు అడ్డుగా ఉన్నారని పక్కకి ఉండమని చెప్పినందుకే పూజారిపై దాడిచేయడమే కాకుండా... తిరిగి కేసు పెట్టడం వైసీపీ పార్టీకే చెల్లిందని, ఇదే తరహాలో అంగళ్ళ సంఘటనలో చంద్రబాబుపై దాడి చేసి తిరిగి చంద్రబాబుపై హత్యాయత్నం కేసు మోపటం జగన్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని మండిపడ్డారు. దేవుడి సేవలో నిత్యం తరించే పూజారులపై వైసీపీ నాయకులు దాడికి పాల్పడటం దుర్మార్గమని, అన్యాయంగా దాడికి పాల్పడిన వారిని విడిచిపెట్టేది లేదని, న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బ్రాహ్మణులకు అనేక సంక్షేమ పథకాలతో పాటు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకున్నారని టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు ఏవి రమణ తెలిపారు. జగన్ ప్రభుత్వం వచ్చాక బ్రాహ్మణులపై దాడులు పెరిగిపోవడమే కాకుండా రాష్ట్రంలో అభివృద్ధి లేకుండా పోయిందన్నారు.

వైసీపీ నాయకుడి దాడిలో గాయపడిన పూజారి పవన్ మాట్లాడుతూ... నాపై జరిగిన దాడికి బాధ్యత వహిస్తూ ఆలయ ట్రస్ట్ చైర్మన్ రాజీనామా చేయాలని, దాడికి పాల్పడిన వైసీపీ నాయకుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘాల నాయకులు వేలూరి సుబ్రహ్మణ్యశర్మ, చెరకుపల్లి సంతోష్ కుమార్, వేలూరి శ్రీధర్, మిర్తిపాటి గున్నేశ్వరరావు, బొంతనబట్ల పద్మ, పట్టణ టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు, టీడీపీ నాయకులు ఎద్దు ఏసు పాదం, మాదాసు కనకదుర్గ, ఎండి షబీనా, ఎస్.డి నసీమాబేగం, పాలా శ్రీరామదాసు, విజ్జురోతి రాఘవులు, మల్లువలస రాము, యర్ర వెంకట సత్యనారా యణ, మద్దుల మూర్తి, దొంగ వెంకటేశ్వరరావు, భీమనాదం శేషారావు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యను వ్యాపారంగా మార్చిన జగన్

- నూతన ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 50 శాతం సీట్లను పేమెంట్ సీట్లు గా మార్చిన జగన్‌రెడ్డి
- ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తున్న జగన్
- ప్రభుత్వం వెంటనే జీ ఓ 107,108 ను రద్దు చేయాలని డిమాండ్
- నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి



నెల్లూరు (చైతన్యరథం) : ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఉన్న సీట్లను ఇప్పటి వరకూ 100 శాతం సీట్లను కన్వీనర్ కోటా క్రింద ప్రతిభ ఆధారంగా, రిజర్వేషన్లు ఆధారంగాను భర్తీ చేస్తుండగా, ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం కొత్తగా వచ్చిన ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 50 శాతం సీట్లను పేమెంట్ సీట్లుగా మారుస్తూ, 107,108 జీ ఓ ను తెచ్చిందని నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి అన్నారు. కోవూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ.. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుంది. గతంలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో చదివే విద్యార్థి ఏడాదికి రూ 12 వేలు పీజు చెల్లించవలసి ఉండగా నేడు బి కేటగిరీ క్రింద రూ.12 లక్షలు, సి కేటగిరీ క్రింద అయితే రూ.20 లక్షలు కట్టవలసి ఉంటుందని అయన అన్నారు.

అదే విధంగా ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఉన్న 50 శాతం సీట్లను పేమెంట్ సీట్లు గా మార్చినందున, వీటిలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ లకు రిజర్వేషన్లు ఉండవు కనుక ఆ వర్గాల విద్యార్థులు నష్ట పోతారు. సీట్లను అంగట్లో పెట్టి అమ్ముకోవడం హేయమైన చర్య అని, ప్రతిభ గల విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేయాలని ఈ ప్రభుత్వం కంకణం కట్టుకున్నట్లు ఉందన్నారు.

1983 కు పూర్వం ఎన్టీఆర్ ముఖ్యమంత్రి కాక మునుపు, ఈ దేశంలో కేవలం డబ్బు ఉన్నవారు మాత్రమే వైద్య విద్య చదివేవారు.అయితే ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత వైద్య విద్యలో డొనేషన్ విధానాన్ని రద్దు చేసి, ప్రతిభ ఆధారంగా పేద విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించే విధానాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. దీని కోసం దేశంలోనే మొదటి సారిగా ఎంసెట్ విధానాన్ని తీసుకొచ్చి వైద్య విద్యలో ప్రతిభ ఆధారంగా, రిజర్వేషన్లు అమలు చేస్తూ సీట్లు కేటాయించారు. దాని వలన పేదవారు సైతం డాక్టర్లు అయ్యే అవకాశం కలిగింది. దీనిని తరువాత దేశం అంతా అమలు చేశారన్నారు.

నేడు జగన్ రెడ్డి తీసుకొన్న నిర్ణయం వలన ,పేద విద్యార్థులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుంది. కావున ప్రభుత్వం వెంటనే జీ ఓ 107,108 ను రద్దు చేసి, ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పాత విధానంలోనే సీట్లను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నామని చేజర్ల హెచ్చరించారు. ఈ సమావేశం లో తెలుగుదేశం పార్టీ నాయకులు కలికి సత్యనారా యణ రెడ్డి,సోమా గోపాల్, ఇంటూరు విజయ్, తాళ్ళపాక లక్ష్మయ్య, పులా రాంబాబు, మన్నేపల్లి లీలా వర్ధన్,పులా యశ్వంత్,పి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి పిచ్చి పరాకాష్టకు చేరింది

- మా నాయకుడి పై హత్యాయత్నానికి ప్రయత్నించి, తిరిగి హత్యాయత్నం కేసు పెట్టడం హాస్య స్పదం
- జ్యోతుల నవీన్



కాకినాడ (చైతన్య రథం) : జగన్‌రెడ్డి పిచ్చి పరా కాష్టకు చేరిందని, రాష్ట్రంలో చేస్తున్న అరా చక పాలన ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ జగన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు హయాం లో ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో ఉన్న అన్ని సాగు, తాగు నీటి ప్రాజెక్టులు, ప్రతి దానికీ అను సంధానం చేస్తూ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు లు, అనేక ప్రాజెక్టులు తన ముందు చూపు తో అభివృద్ధి పథంలో పరుగులు పెడు తున్న సమయంలో..జగన్ రెడ్డి ముందు చూపు లేకుండా జాతీయ ప్రాజెక్టుగా ఉన్న పోలవరంను కూడా నిర్వీర్యం చేశాం న్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల నుండి, జగన్ రెడ్డి నుంచి రాష్ట్రాన్ని ఎలాగైనా కాపాడాలని ప్రజలను చైతన్య పరిచేందుకు ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా పుంగనూరు వెళుతున్న చంద్రబాబుపై జగన్ రెడ్డి బృందం హత్యాయత్నం చేసి, తమ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి సిగ్గు చేటని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ ఆరోపించారు.

# జగ్గంపేట నియోజవర్గ సమన్వయ కమిటీ ప్రకటించిన జ్యోతుల నెహ్రూ

- 72 మంది సమన్వయ కమిటీతో ఎన్నికలకు సిద్ధం

జగ్గంపేట (చైతన్యరథం): 2024 ఎన్నికల్లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీని గెలిపించే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని, మరో తొమ్మిది నెలలపాటు కష్టపడి పనిచేసి తెలుగు దేశంపార్టీని అధికారంలోకి తీసుకురావాలని శ్రేణులకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. గురువారం జగ్గంపేట నియోజకవర్గం టీడీపీ సమన్వయ కమిటీ ప్రకటించిన ఆయన... 72 మంది పేర్లు ప్రకటించారు. ఈ కమిటీలో నియోజకవర్గంలోని అన్ని కులాలకు అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ నియమించడం జరిగిందన్నారు. ప్రతిరోజూ పార్టీకి కొంత సమయం కేటాయిం చాలని ఇప్పటికే నియోజక వర్గంలో మహిళా శక్తి ద్వారా మహిళలు ప్రతి గ్రామంలోనూ సూపర్ సిక్స్ పథకాలను ప్రచారం చేసుకుంటూ ముందు కు వెళుతున్నారని ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్.వి.ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, మంగ రౌతు రామకృష్ణ, జంపన సీతారామచంద్ర వర్మ, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శిలు, మహిళా శక్తి మహిళ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## విశాఖ పశ్చిమంలో ఉత్సాహంగా ప్రారంభమైన మహాశక్తి ప్రచార కార్యక్రమం

- ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే గణబాబు



విశాఖపట్నం (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టో మీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్‌లో భాగంగా మహిళలకు సింహభాగం మహాశక్తి ప్రచార కార్యక్రమం ఇంటింటికి వెళ్లి వారికి కలిగే లబ్ధిని వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరుతు తెలుగుదేశం పార్టీ మహిళ నాయకురాలు, కార్యకర్తలు, 56 వార్డ్ రామ్మూర్తి పంతులుపేట, పైడితల్లమ్మ గుడి వద్ద పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అధ్వర్యంలో మహాశక్తి ప్రచార రథాన్ని ప్రారంభించారు. ప్రచారంలో భాగంగా మహిళలు అధిక ధరతో నిత్యవసర వస్తువులు మరియు ముఖ్యంగా కాయగూరలు టమాటాలు ధరలు మండిపోతున్నాయని ఏం కొనేటట్టు లేదు-ఏం తినేటట్టుగా లేదు అని తెలియజేయగా పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు కాయగూర దుకాణంలో టమాటాలు ధరలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ అబ్జర్వర్ రంగ నాయకులు 56.వార్డు కార్పొరేటర్ సరగడం రాజశేఖర్, 89.వార్డ్ కార్పొరేటర్ ,వెంకట రమేష్, విశాఖపట్నం మహిళా అధ్యక్షురాలు అనంతలక్ష్మి, పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షురాలు లాలం లావణ్య , పశ్చిమ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ అనూష , కాండ్రేకుల లావణ్య, తోట రత్నం, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు రూరల్ టీడీపీలోకి మరో ముఖ్యనేత

- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్న కాయల మధు
- పెద్ద ఎత్తున తరలివచ్చిన ముత్యాలపాలెం వాసులు



నెల్లూరు (చైతన్యరథం): రూరల్ నియోజకవర్గం పరిధిలోని 19 డివిజన్ కి చెందిన భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి, ఆ పార్టీ సీనియర్ నేత కాయల మధు ఆ పార్టీకి రాజీనామా చేసి, సుమారు 300 మందితో తెలుగుదేశం పార్టీలో గురువారం చేరారు.టీడీపీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో ఆయన టిడిపి పార్టీలో చేరారు. రూరల్ ఎమ్మెల్యే ఆయనకు పార్టీ కండువా వేసి సాధారంగా ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారికి తగు ప్రాధాన్యత ఇస్తామని, తెలుగుదేశం పార్టీ వైపు ప్రతి ఒక్కరు ఆకర్షితులవుతున్నారని, ప్రతి కార్యకర్త ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తాం. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ప్రజలందరికి మనవి చేస్తున్నా వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి, నారా చంద్రబాబు నాయుడుని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆయన కోరారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ చంద్రబాబుతోనే సాధ్యం

- సుంకర పావని తిరుమల కుమార్



కాకినాడ (చైతన్యరథం): భవిష్యత్తుకు గ్యారెంటీ చంద్రబాబుతోనే సాధ్యమని, మహిళల అభ్యున్నతికి మహానాడు వేదికగా చంద్రబాబు ప్రవేశపెట్టిన మహాశక్తి పథకాలు రాష్ట్రంలోని స్త్రీలకు ఎంతో అర్థిక లబ్ధి చేకూర్చుతాయని కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమర్ వ్యాఖ్యానించారు. గురువారం మహిళా శక్తితో భవిష్యత్తు గ్యారెంటీ పథకాలు ప్రచారంలో భాగంగా కాకినాడ 45వ డివిజన్‌లో ఇంటింటి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేసి మహాశక్తి పథకాలను ప్రజలకు వివరించారు. తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, దీపం పథకం, రూరల్ ప్రాంతాల్లో ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు ఎంతో మేలు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ముమ్మిడి త్రిమూర్తులు, ఇతంశెట్టి చిరంజీవి, చిత్తజల్లు సత్యవాణి, చింతలపూడి మంగ తదితరులు పాల్గొన్నారు.

# పేదలు భోజనాలు చేసేందుకు ఆంక్షలేంటి?

- పేదోడికి పట్టెడన్నం పెట్టకుండా మంత్రి రజిని దమనకాండ: ప్రత్తిపాటి




చిలకలూరిపేట (చైతన్యరథం) : పేదోడికి పట్టెడన్నం పెట్టకుండా ఆంక్షలేంటంటూ మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మండిపడ్డారు. స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో నిరుపేదలు భోజనాలు చేస్తున్న అన్న క్యాంటీన్ భవనానికి తాళాలు వేయడంపై ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా అహార పదార్థాలు వడ్డిస్తున్నారు. రహదారిపై భోజనాలు చేసేందుకు పేదలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా తెదేపా ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నిరుపయోగంగా ఉండటంతో దాన్ని శుభ్రం చేయించి సుందరంగా చేశారు. మొబైల్ అన్న క్యాంటీన్‌లో ఆహార పదార్థాలు వడ్డించుకొని భవనంలోకి వెళ్లి పేదలు భోజనాలు చేస్తున్నారు. ఉన్నపళంగా అన్న క్యాంటీన్ భవనానికి మున్సిపల్ అధికారులు తాళాలు వేశారు. మున్సిపల్ అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి మరీ పేదోడికి పట్టెడన్నం పెట్టకుండా మంత్రి రజిని తాళాలు వేయించడం దుర్మార్గమని ప్రత్తిపాటి అన్నారు. అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్‌లో అన్నం పెట్టేందుకు ఆంక్షలేంటంటూ సామాన్య జనం సైతం ఆశ్చర్యపోతున్నారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. అన్న క్యాంటీన్ పేరు వింటేనే వైసీపీకి, మంత్రి రజినికి వణుకు అని... ప్రజలు రజినిని మరచిపోతారనే అన్న క్యాంటీన్ కు తాళం వేయించారని ప్రత్తిపాటి ఆరోపించారు. పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్ కు తాళాలు వేయించి రజిని పైశాచిక ఆనందం పొందుతున్నారని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా అన్న క్యాంటీన్ ను నిర్వహించి తీరుతామని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుంది

- ప్రతిపక్ష నేత పై దాడి చేసి వారి పైనే కేసులు పెట్టడం ఏ రాష్ట్రంలో లో లేదు
- మా అధినేత చంద్రబాబు నాయుడు జోలికి వస్తె ఖబడ్దార్
- మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి



మంత్రాలయం (చైతన్యరథం): రాష్ట్రంలో నిలిచిపోయిన సాగునీటి ప్రాజెక్టు పరిశీలించిన పై పర్యటన చేస్తూన్న మా తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుండాలు దాడులు చేయడం, రెచ్చగొట్టే వాక్యాలు చేయడం చేసి మళ్లీ ఇప్పుడు మా అధినేత చంద్రబాబు నాయుడు గారు పైన కేసులు పెట్టడం ఎంత వరకు న్యాయము అని మంత్రాలయం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. వారు కౌతాళం లో చెన్నబసప్ప దేని ఇంట్లో నియోజకవర్గం పరిశీలకులు శ్రీమతి శివబాల గారు తో కలిసి విలేఖర్లుతో మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుంది అని ప్రతి పక్ష నేత పై దాడులు చేసి వారిపైన కేసులు పెట్టడం ఏ రాష్ట్రంలో లేదు అని పరిపాలన చేయదానికి జగన్ మోహన్ రెడ్డి పనికి రాదు అని పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు మా అధినేత చంద్రబాబు నాయుడు గారు జోలికి వస్తె ఖబడ్దార్ మీకు తగిన బుద్ధి చెపుతాం అని పాలకుర్తి తిక్కారెడ్డి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప దేని, తెలుగు రైతు జిల్లా ప్రదాన కార్యదర్శి వెంకటపతి రాజు, వెంకటరెడ్డి, రమేష్ గౌడ్, మైనారిటీ నియోజకవర్గం అధ్యక్షులు టిపుసుల్తాన్, జిల్లా కార్యదర్శి అబ్దుల్ రహ్మాన్, బిసి సెల్ కార్యదర్శి కురుగోడు, శివప్పగౌడ్,డాక్టర్ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు డాక్టర్ రాజానంద్,బిసి సాధికార సభ్యులు సిద్దు, యస్ సి సెల్ జిల్లా కార్యదర్శి రాజబాబు, సునీల్, ఐ టిడిపి అధ్యక్షులు సల్మాన్ రాజు, మంజునాత్ దేని, దుద్ది ఉసేని తదితరులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ పనులు పరిశీలించిన బీసీ జనార్ధన్ రెడ్డి



బనగానపల్లె (చైతన్యరథం): సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా గురువారం పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ పనులను నియోజకవర్గ టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి పరిశీలించారు. ప్రాజెక్టు నిర్వాహణపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన... ప్రభుత్వానికి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. అనంతరం కుందుకు నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో హిందూ ధర్మానికి విఘాతం కలిగింది

- రాష్ట్రంలో 150 గుళ్లను ధ్వంసం చేసిన వైసీపీ ప్రభుత్వం
- తిరుమల కొండను వ్యాపార కేంద్రంగా మార్చిన జగన్
- రాష్ట్రంలో జరిగిన దాడులపై విచారణ జరపాలి
- మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

విజయవాడ (చైతన్యరథం) : జగన్ పాలనలో హిందు ధర్మానికి విఘాతం కలిగే పరిస్థితులు ఏర్పడ్డాయని, హిందు ధర్మం అంటే జగన్ కు గౌరవం లేదని, హిందూ ధర్మంపై వైసీపీ మూకలు దాడులు చేస్తుంటే ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే బొండా ఉమమహేశ్వర రావు అగ్రహం వ్యక్తం చేశారు. సింగ్ నగర్ లోని టీడీపీ సెంట్రల్ నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విజయనగరంలో ప్రసిద్ధి చెందిన ఆలయంలో శ్రీ రాముని తలతీసేస్తే ఎటువంటి చర్యలు లేవు, జగన్‌ను చూసి కిందస్థాయి కార్యకర్తలు వాటినే పాటిస్తున్నారన్నారు. రాష్ట్రంలో 150 గుళ్లను ధ్వంసం చేశారు.. అంతర్వేది రథాన్ని దగ్ధం చేశారు. ఇంతవరకు భాద్యులను అరెస్ట్ చేయలేదన్నారు. పవిత్రమైన తిరుమల దేవస్థానాన్ని కమర్షియల్ చేశారు. తిరుమల కొండను వ్యాపార కేంద్రంగా మార్చేశారు. నీళ్ల బాటిల్ కొనాలంటే 40 రూపాయలు, ప్రసాదాలను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నారు.. రూమ్ ధరలు 1500 దాటింది. టీటీడీ ని వైసీపీ ఆదాయవనరుగా చూస్తుందని ఆరోపించారు. అగమశాస్త్రాలను పాటించడం లేదు... హిందూ ధర్మానికి వ్యతిరేకంగా జగన్ సింగిల్ గా బ్రహ్మోత్సవాలకు వస్త్రాలు సమర్పించారు. సోమేశ్వరస్వామి దేవస్థానంలో అర్చకుడిపై దాడులు చేసి యజ్ఞపవేదాన్ని వైసీపీ నేతలు తెంచివేసి దారుణంగా ప్రవర్తించారన్నారు. గత ప్రభుత్వాలు ఇలాంటి దాడులు ఏ రోజైన చూసామా, పౌరహిత్యం చేసే వారిపై దాడులు చేస్తే వారు ఎక్కడికి వెళ్ళాలి. ఒక పక్కన ఈ రాష్ట్రంలో దేవాదాయ శాఖ ఆస్తులకు రక్షణ లేదు, హిందువులకు రక్షణ లేదు ఈ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఏ ఆలయంలో చూసిన వైసీపీ అవినీతి విలయతాండవం చేస్తుంది అని ఆయన దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వానికి పోయేకాలం వచ్చి ఎటువంటి పనులకు పూనుకుంటున్నారని, పురోహితుల శాపం జగన్ ప్రభుత్వానికి తప్పకుండా తగులుతుంది. రాష్ట్రంలో జరిగిన ఈ దాడులకు అన్నిటికీ తప్పకుండా విచారణను చేపట్టాలని బొండా ఉమ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు,బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు గార్లపాటి విజయకుమార్,ఘంటా కృష్ణమోహన్, దెందుకూరి మురళీకృష్ణంరాజు, దాసరి ఉదయశ్రీ, దాసరి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



## నారా లోకేష్ సహకారంతో రాట్నాలు పంపిణీ



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి పట్టణంలోని 5, 6 వార్డులకు చెందిన మహిళలకు టీడీపీ నాయకులు రాట్నాలు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పంపించిన మూడు రాట్నాలను టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్ లో మహిళ లబ్ధిదారులైన ముగ్గుల్ల దుర్గ భవాని, రెడ్డి లక్ష్మి బూడిద శివలకు టీడీపీ నాయకులు గురువారం రాట్నాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు అన్నం నాగబాబు, 6వ వార్డు మాజీ కౌన్సిలర్ డాక్టర్ మునగపాటి వెంకటేశ్వరరావు, 5వ వార్డు అధ్యక్షులు జొన్నాదుల వెంకటరామాంజనేయులు, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు పడవల మహేష్, గుంటూరు పార్లమెంట్ టి.ఎన్.ఎస్.ఎఫ్ ప్రధాన కార్యదర్శి పినపాటి జీవన్, నియోజకవర్గ టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు రాయపూడి కిరణ్, దుగ్గిరాల మండల ఐటీడీపీ కోఆర్డినేటర్ నన్నెపాగ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- అర్బన్ టీడీపీ శ్రేణులు



అనంతపురం (చైతన్యరథం): పోలీసులపై దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అర్బన్ టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో సెబి పోలీస్ స్టేషన్ వద్ద నిరసన తెలిపారు. గురువారం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు సెబీ పోలీస్ స్టేషన్ దగ్గరకు చేరుకొని పోలీసులకు సంఘీభావం తెలిపారు. పోలీసులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సైకో ప్రభుత్వంలో సామాన్యులకే కాదు పోలీసులకు కూడా రక్షణ లేకుండా పోయిందని, పోలీసులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి

- పెనమలూరులో తెలుగు మహిళల ఆధ్వర్యంలో మహాశక్తి పథకంపై ప్రచారం



పెనమలూరు (చైతన్యరథం): మహిళలు ఆర్థికంగా ఎదగాలన్న, భరోసా కల్పించాలన్న చంద్రబాబు ప్రవేశపెట్టిన మహాశక్తి పథకం అండగా ఉంటుందని తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర తెలిపారు. గురువారం నియోజకవర్గంలోని పెనమలూరు మండలం, పులపాక గ్రామంలో మహాశక్తి కార్యక్రమం టీడీపీ రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి మహాశక్తి పథకాలు వివరించారు. వైసీపీ నాలుగేళ్ల పరిపాలనలో రాష్ట్రంలో మహిళలపై ఎన్నో దాడులు, దురగతాలు చోటుచేసుకుంటున్నాయని, సైకో జగన్ రెడ్డిని రాష్ట్రం నుంచి తరిమి కొట్టేందుకు సిద్ధంగా ఉండాలని సుచిత్ర కోరారు. సైకో పోవాలి... సైకిల్ రావాలని, 2024 ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంద్రాజు సుధారాణి, పాలడుగు మాధవి, రేపాకుల నాగలక్ష్మి, పందుల రజిని, యలమంచిలి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పరాకాష్టకు చేరిన వైసీపీ పబ్లిసిటీ పిచ్చి

- గుంటూరులోని ఓ పార్కుకు వైఎస్ ఆర్ పేరు పెట్టడాన్ని నిరసించిన టీడీపీ నేతలు



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ కార్యాలయాలకి వైసీపీ రంగులు వేసి కోర్టులతో చివాట్లు తిన్న వైసీపీ నేతలు... నేటికీ కూడా అదే పంథాను కొనసాగిస్తూ మహనీయులు పేర్లు తొలగించి వైఎస్ ఆర్ పేర్లు పెట్టిన జగన్‌రెడ్డి... నేడు దేవుళ్ల పేరుతో ఉన్న పార్కులను వదలకుండా పేర్లు మార్చడం విడ్డూరంగా ఉందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కోవెలమూడి రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 36వ డివిజన్‌లోని శ్రీ సీతారామ ఎంజీఓ పార్కు పేరును వైఎస్ ఆర్ పేరుగా మార్చటాన్ని ఖండిస్తూ స్థానిక ప్రజలతో కలిసి నిరసన చేపట్టారు. కాదేది వైసీపీ నేతల పిచ్చికి అనర్హం అంటూ.. పార్కును అభివృద్ధిని చేయండని అడిగిన పాపానికి వైసీపీ రంగులతో పార్కును నింపేశారని అన్నారు. రాత్రికి రాత్రే వైఎస్ఆర్ పార్కు అంటూ ఫ్లెక్సులు ఏర్పాటు చేయడం మహనీయులను అవమానించడం కాదా? అని ప్రశ్నించారు. పేర్ల మార్పుతో మొదలుపెట్టిన జగన్‌రెడ్డి దేవుళ్ళ వరకు వచ్చేశాడంటే ఈ సైకో మనస్తత్వం ఎలా ఉంటుం దో ప్రజలే అర్థం చేసుకోవాలన్నారు. రంగులు వేసే సమయం లేక హడావుడిగా ఫ్లెక్స్ ను ఏర్పాటు చేశారని, ఇది హేయమైన చర్య అని అన్నారు. పార్క్ పేరు యథావిధిగా కొనసాగిం చాలని, లేదంటే మున్సిపల్ కార్యాలయన్ని ముట్టడిస్తామని కోవెలమూడి రవీంద్ర హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కనపర్తి శ్రీనివాసరావు, ఈరంటి వరప్రసాద్, కసుకుర్తి హనుమంతరావు, దాసరి రమణ, జ్యోతి, ఉప్పుటూరి పేరయ్య, గూడపాటి రమేష్, రాళ్ల బండి రామరాజు, పోపూరి నరేంద్ర, కరీం, ఓర్సు శ్రీను, శివజ్యోతి, తల్లం శేఖర్, కన్నసాని రాజా తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే



- ఎస్సీ సామాజిక వర్గ స్థితిగతులు మార్చేది చంద్రబాబే
- బండారు సత్యానందరావు

అమలాపురం (చైతన్యరథం): రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, ఎస్సీ సామాజిక వర్గ పరిస్థితి గతులు మార్చేది చంద్రబాబునాయుడేనని బండారు సత్యానందరావు తెలిపారు. గురువారం ఆత్రేయపురం మండలం అంకంపాలెం గ్రామం నుండి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ న్యాయవాది తీట్ల శ్రీనివాస్ తో పాటు మరో 24 కుటుంబాల వారు 80 మంది వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలోనికి చేరినవారికి సత్యానందరావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చట్టసభల్లో అత్యున్నత స్థానమైన స్పీకర్ స్థానాన్ని ప్రతిభా భారతి, బాలయోగిలకు అవకాశం కల్పించిన చరిత్ర టీడీపీదేనన్నారు. వైసీపీ గత నాలుగేళ్ల పాలనలో ఒక్క ఎస్సీకైనా మేలు జరిగిన దాఖలాలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. ఎస్సీలపై ఎక్కడికక్కడ అధికార పార్టీ నాయకులు దాడులు చేస్తున్న, ఎస్సీ వర్గీయులను చంపేసి డోర్ డెలివరీ చేస్తున్న వారిని అడ్డుకోకుండా... నిందితులను శిక్షించకుండా చోద్యం చూస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని సత్యానందరావు ధ్వజమెత్తారు.

**ఎస్సీలపై జగన్ ది కపట ప్రేమ : గంటి హరీష్ మాధుర్**

ఎస్సీలపై జగన్ ది కపట ప్రేమ అని, వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులకు చెందిన 27 సంక్షేమ పథకాలు రద్దు చేశారని అమలాపురం పార్లమెంట్ టీడీపీ ఇన్‌ఛార్జ్ గంటి హరీష్ మాధుర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీల అభివృద్ధి కోసం టీడీపీ ప్రవేశపెట్టిన పథకాలన్నీ రద్దు చేయడం ద్వారా ఎస్సీలపై తనకున్నది ఓట్ల ప్రేమే తప్ప నిజమైన ప్రేమ కాదని అన్నారు. బడుగుబలహీన వర్గాలకు చెందిన వారు తిరిగి అభివృద్ధి పథంలో పయనించాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం మండల మరియు అంకంపాలెం గ్రామ టీడీపీ నాయకులు, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని దివాళా తీసిన వైసీపీని గద్దె దించాలి

- మీ భవిష్యత్తు గ్యారంటీ లో భూమా



నంద్యాల (చైతన్యరథం): రాష్ట్రాన్ని దివాళా తీసిన వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించి మీ భవిష్యత్తు కు గ్యారెంటీ ఇచ్చే తెలుగుదేశం పార్టీని రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ప్రజలకు పిలుపు నిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా నంద్యాల మండలం ఏ శివరామ పురం, బి శివరామ పురం, గ్రామంలో మాజీ ఎమ్మెల్యే భూమా భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న భూమా కు తెలుగు దేశం కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆయన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వం అని 2024 ఎన్నిక లలో గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని భూమా పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో గురునాధ రెడ్డి, చిలుకూరి రవి, ప్రదీప కుమార్ రెడ్డి, జమాల్ టీడీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జన ప్రభంజనంలా సాగుతున్న లోకేష్ యువగళం

- గుంటూరు పార్లమెంట్‌లో నభూతో నభవిష్యతి అనే విధంగా విజయవంతం చేయాలి
- శ్రేణులకు టీడీపీ ఇన్ ఛార్జ్ ముహమ్మద్ నసీర్ అహ్మద్

గుంటూరు (చైతన్యరథం): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర జనప్రభంజనంలా సాగుతుందని గుంటూరు పార్లమెంట్ పరిధిలో జరగబోయే యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని శ్రేణులకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ముహమ్మద్ నసీర్ అహ్మద్ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం గుంటూరులో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. లోకేష్ పాదయాత్రకు నియోజకవర్గం నుంచి అన్ని స్థాయిలో ఉన్న కార్యకర్తలు, నాయకులు, అనుబంధ విభాగల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. క్రమశిక్షణకు మారుపేరు అయిన టీడీపీ కార్యకర్తలు పాదయాత్రలో ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని సూచించారు. నగర పార్టీ అధ్యక్షులు డేగల ప్రభాకర్ మాట్లాడుతూ... అన్ని జిల్లాలలో యువగళం యాత్రకు ప్రజలు, కార్యకర్తలు బ్రహ్మరథం పెట్టారని, గుంటూరు జిల్లాలో కూడా అందరు కలిసి కట్టుగా యాత్రలో పాల్గొని నభూతో నభవిష్యతి అనే విధంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎల్లావులఅశోక్, పోతురాజు సమతా, నగర ప్రధాన కార్యదర్శి సోపాటి రత్నం, గోళ్ళ ప్రభాకర్, మహంకాళి నర్సింహారావు, జాగర్లమూడి శ్రీనివాస్, రాష్ట్ర మహిళా కార్యదర్శి గుడిపల్లి వాణి, వజ్జ లక్ష్మి, చీదర్ల మల్లికా, గుడిమెట్ల దయారత్నం, శ్రీను నాయక్, అదాము, అఫ్రోజ్, హఫీజ్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో భారీగా పెరుగుతున్న మత్తు పదార్థాల అక్రమ రవాణా

- పార్లమెంట్ సాక్షిగా వెల్లడైన చేదు నిజం



**అమరావతి/ఢిల్లీ (చైతన్యరథం):** నవ్యాంధ్రలో మత్తు పదార్థాల అక్రమ రవాణా భారీగా సాగుతోందని, దానికి వ్యతిరేకంగా నమోదైన కేసుల సంఖ్య ప్రతి సంవత్సరం విపరీతంగా పెరిగిపో తోందని పార్లమెంట్ సాక్షిగా వెల్లడైంది. ఈ మేరకు రాజ్యసభలో గురువారంనాడు కేంద్ర ప్రభుత్వం ఒక సభ్యుని ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో స్పష్టమైంది.

కేరళకు చెందిన జోస్ కె. మణి అడిగిన ప్రశ్నకు సమాధానంగా 2019 నుంచి మత్తు పదార్థాల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా నమోదైన కేసులు 431 ఉండగా, 2020లో 602, 2021లో 1085 ఉన్నాయని కేంద్ర గృహ మంత్రిత్వ శాఖ సమాధానమిచ్చింది. అనగా.. 2019 నుంచి 2021 నాటికి కేసుల్లో 251 శాతం పెరుగుదల కనిపించింది.

దేశ వ్యాప్తంగా 28 రాష్ట్రాల్లో నమోదైన మొత్తం 30,570 కేసుల్లో 2,118 కేసులు అనగా 7 శాతం ఆంధ్రప్రదేశ్‌లోనే నమోదు కావటం పరిస్థితి తీవ్రతను వెల్లడిస్తోంది. ఈ విషయంలో పంజాబ్ అగ్రస్థానంలో ఉంది.

## రాష్ట్రంలో దళితులపై పెరుగుతున్న నేరాలు పార్లమెంట్‌లో వెల్లడి

**న్యూఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పాలనలో దళితులపై నేరాలు పెరుగుతున్నట్లు పార్లమెంట్ సాక్షిగా వెల్లడైంది. కాంగ్రెస్ సభ్యుడు రణదీప్ సింగ్ సూర్జేవాలా రాజ్యసభలో గురువారంనాడు అడిగిన ప్రశ్నకు గృహమంత్రిత్వ శాఖ లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో.. గత తెలుగుదేశం ప్రభుత్వం కాలం కంటే జగన్ హయాంలో దళితులపై నేరాలు సంవత్సరానికి 110 అధికంగా జరిగినట్లు కేంద్రం వెల్లడించింది.

జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మొదటి మూడు సంవత్సరాల్లో దళితులపై 6,035 నేరాలు.. అంటే సంవత్సరానికి 2,012 చొప్పున జరిగినట్లు కేంద్రం తెలిపింది. అంతకుముందు 2017-18 కాలంలో 3,805 నేరాలు.. అంటే సంవత్సరానికి 1,902 నేరాలు జరిగినట్లు కేంద్రం తెలిపింది.

## చెన్నైలో స్కూల్ బాలికపై ఆవులు దాడి






# డీఎంకే పార్టీ వైఖరిని తప్పుబట్టిన నిర్మలా సీతారామన్

- అసెంబ్లీలో జయలలిత చీరను లాగి నవ్వుకున్నారు..
- డీఎంకేపై కేంద్ర మంత్రి నిర్మల ఫైర్




**న్యూఢిల్లీ :** డీఎంకే పార్టీ వైఖరిని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తప్పుపట్టారు. మహిళల పట్ల జరుగుతున్న హింసను మంత్రి నిర్మల సీతారామన్ ఖండించారు. అయితే తమిళనాడు దివంగత సీఎం జయలలిత పట్ల డీఎంకే ప్రవర్తించిన తీరును ఆమె గుర్తు చేశారు. అవిశ్వాస తీర్మానంపై ఇవాళ లోక్‌సభలో మంత్రి మాట్లాడుతూ.. అసెంబ్లీ జయ చీరను లాగి డీఎంకే నేతలు వెకిలి నవ్వులు నవ్వారని ఆరోపించారు. తమిళనాడు దివంగత సీఎం జయలలితకు 1989లో జరిగిన అవమానాన్ని ఆమె గుర్తు చేశారు. అవిశ్వాసం తీర్మానంపై చర్చ సందర్భంగా బుధవారం డీఎంకే ఎంపీ కనిమొళి మాట్లాడుతూ.. మహిళల్ని వేధిస్తున్నారని, నగ్నంగా ఊరేగిస్తున్నారని కేంద్ర ంపై ఆరోపణలు చేశారు. అయితే కనిమొళి వ్యాఖ్యలను ఇవాళ మంత్రి సీతారామన్ తన ప్రసంగంలో ప్రస్తావిస్తూ.. డీఎంకే వ్యవహరించిన తీరును ఖండించారు. మణిపూర్, ఢిల్లీ, రాజస్థాన్‌లో మహిళలు ఆవేదనకు గురవుతున్న విషయాన్ని అంగీకరిస్తున్నానని, ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని మంత్రి నిర్మల పేర్కొన్నారు. దీంట్లో ఎటువంటి రాజకీయం అవసరం లేదని, అయితే 1989లో తమిళనాడులో జరిగిన ఘటనను ఆమె గుర్తు చేశారు.

తమిళనాడు అసెంబ్లీలో జయ లలిత చీరను లాగేశారని, ఆ సమయంలో ఆమె అసెంబ్లీలో విపక్ష నేతగా ఉన్నారని, జయ చీరను లాగి ఆమెపై వెకిలి నవ్వులు నవ్వారని మంత్రి నిర్మల ఆరోపించారు. జయలలిత ఘటన ను డీఎంకే మరిచిపోయిందా అని మంత్రి ప్రశ్నిం చారు. జయ చీరను లాగింది మీరు, ఆమెను అవమానపరిచింది మీరే అంటూ మంత్రి నిర్మల ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అసెంబ్లీలో అవమానం జరిగిన రోజునే ఆమె శపథం తీసుకున్నారని, సీఎం అయిన తర్వాతే అసెంబ్లీలో అడుగుపెట్ట నున్నట్లు చెప్పిందన్నారు. ఆ ఘటన తర్వాత రెండేళ్లకే జయ తమిళనాడు సీఎం అయ్యారని నిర్మల పేర్కొన్నారు. ఇదే అంశాన్ని నొక్కి చెబుతూ మంత్రి నిర్మల తమిళంలోనూ మాట్లాడారు.

# మోడీపై అధిర్ రంజన్ సంచలన వ్యాఖ్యలు..

- లోక్‌సభ రికార్డుల నుంచి తొలగింపు..
- ప్రధాని స్ట్రాంగ్ రిప్లై..





**ఢిల్లీ :** లోక్‌సభలో మణిపూర్ అవిశ్వాస తీర్మానంపై చర్చ ఉండడంతో అందరి చూపు పార్లమెంటు వైపే ఉంది. మణిపూర్ విషయంలో ఇప్పటికే అధికార, విపక్షాల మధ్య పరస్పరం తీవ్రమైన ఆరో పణలు కొనసాగాయి. మోదీ సర్కార్‌పై కాంగ్రెస్ తీవ్రస్థాయిలో విరుచుకుపడగా, ఆ హింస ఇప్పటిది కాదంటూ బీజేపీ ఎదురుదాడికి దిగింది. ఈ నేపథ్యంలో లోక్‌సభలో ప్రధాని మోదీ ప్రసంగానికి ముందు హైడ్రామా చోటు చేసుకుంది. మణిపూర్‌పై ప్రధాని మోదీ మౌనం మంచిదికాదన్నారు లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేత అధిర్‌రంజన్ చౌదరి. నీరవ్‌మోదీ ఎక్కడో బ్రిటన్‌లో లేడు.. భారత్‌లోనే ఉన్నాడంటూ పరోక్షంగా నరేంద్రమోదీని విమర్శించారు. అధిర్‌రంజన్ వ్యాఖ్యలపై బీజేపీ సభ్యులు భగ్గుమన్నారు. ప్రధాని మోదీకి అధిర్‌రంజన్ క్షమాపణ చెప్పాలని డిమాడ్ చేశారు. ప్రధానిపై నిరాధారమైన ఆరోపణలు చేసినందుకు అధిర్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి డిమాండ్ చేశారు. దాంతో వాటిని రికార్డుల తొలగిస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. అంతకుముందు కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రసంగిస్తూ, యూపీఏ హయాంలో ఈశాన్య రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారని అభివర్ణించారు. అయన వ్యాఖ్యలను తప్పుపడుతూ ఇండియా కూటమి ఎంపీలు వాకౌట్ చేశారు. ప్రతీ చోట మహిళలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారన్న మంత్రి నిర్మలా సీతారామన్, దీనిపై రాజకీయాలు అవసరం లేదన్నారు.

# అరుదైన పంటను పండించిన రైతు

- ఆ పంటను పండిస్తూ లక్షలు సంపాదిస్తున్న వైనం



**కందుకూరు :** మెక్సికో, మధ్య అమెరికా దేశాల్లో ఉండే అవోకాడో అనే పండును తెలంగాణలో ఓ గిరిజన రైతు పండిస్తూ అత్యధిక లాభాన్ని పొందుతున్నాడు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం దెబ్బగూడకు చెందిన జైపాల్ నాయక్ అనే వ్యక్తి.. తమ సొంత భూమిలో అవకాడో అనే పంటను సాగు చేస్తున్నాడు. 38 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతలో పెరిగే ఉష్ణ మండల పండును పండిస్తున్నాడు. అయితే తెలంగాణలో ఇదే మొదటి అవకాడో పంట. అంతేకాక బంగ్లాదేశ్ నుంచి భారతదేశానికి దిగుమతి చేసుకున్న మొదటి ఆస్ట్రేలియన్ అవోకాడో రకం కూడా కావడం విశేషం. జైపాల్ నాయక్ లండన్‌లోని ఎంబీఏ పూర్తి చేశాడు. ఆ తర్వాత కరోనా సమయంలో ఇండియాకు వచ్చేశాడు. ఇంటి దగ్గరే ఉంటూ తన సొంత భూమిలో అవకాడో సాగు చేయాలని నిర్ణయం తీసుకున్నాడు. అనుకున్నట్లుగానే మొక్కలు ఎక్కడో దొరుకుతున్నట్లు తెలుసుకున్నాడు. ఆ తర్వాత నర్సరీ ఉన్న పండ్ల రైతును కలిశాడు. తాను అవకాడో అనే పంట పండించాలనుకుంటున్నాని అతడికి చెప్పాడు. అందుకోసం మొక్కలు అడగ్గా.. కృష్ణారెడ్డి వాటిని ఇచ్చేందుకు అంగీకరించాడు. అయితే తాను ఆస్ట్రేలియాకి చెందిన అవకాడో రకాన్ని బంగ్లాదేశ్ నుంచి దిగుమతి చేసుకున్నట్లు చెప్పాడు. దాదాపు 200 వరకు మొక్కలు నాటిన జైపాల్ మూడేళ్ల లోనే తన మొదటి పంటను అందుకున్నాడు. అయనకు వచ్చే లాభాలను చూసి మరికొంతమంది రైతులు కృష్ణారెడ్డిని సంప్రదిస్తున్నారు. అయితే చివరికి జైపాల్ రెడ్డి కన్న కల నెరవేరింది.

నెల క్రితమే పంట చేతికి వచ్చింది. దాదాపు 600 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. అయితే ఈ విషయం తెలుసుకున్న స్థానికులు ఆ పండు రుచి చూసేందుకు తరలివచ్చారు. ఆ పండ్లను కొనుగోలు చేశారు. కేవలం మూడు రోజుల్లోనే పంట మొత్తం అమ్ముడు పోయింది. దీంతో జైపాల్ నాయక్‌కు 4 లక్షల రూపాయల వరకు లాభం వచ్చింది. అయితే పంట సాగు కోసం ఒక లక్ష 40 వేల రూపాయల ఖర్చు వచ్చిందని చెప్పాడు. ఒక్కసారి ఈ మొక్కలు నాటితే దాదాపు 30 ఏళ్ల పాటు ప్రతి సంవత్సరం రెండు పంటలు పండుతాయని చెప్పారు. అలాగే ఇప్పుడు చేతికి రానున్న పంటను కూడా కువైట్‌కు ఎగుమతి చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పాడు.

# నేడు జాబిల్లికి భారత్‌కు పోటీగా రష్యా(లూనా-25)



## అంతరిక్షంపై ఆధిపత్యం సాధించడానికి 'లూనా-25'

ఏ దేశ అంతరిక్ష నౌకా చేరుకోని చంద్రుని దక్షిణ ధ్రువం ప్రాంతానికి చేరుకుని భారత్ చరిత్ర సృష్టించాలని ఇస్రో భావిస్తోంది. అయితే భారత్ కన్నా ముందే ఆ ఘనత సాధించేందుకు రష్యా కూడా అంతరిక్షంపై అధిపత్యం సాధించడానికి సిద్ధమైంది. దాదాపు 50 ఏళ్ల తర్వాత చంద్రుడిపైకి మళ్లీ ల్యాండర్‌ను పంపించేందుకు రష్యా సిద్ధమైంది. శుక్రవారం(ఆగస్టు 11న) ఆ దేశ అంతరిక్ష పరిశోధనా సంస్థ రోస్‌కాస్మోస్ ఈ ప్రయోగం చేపట్టనుంది. చంద్రయాన్-3 జాబిల్లి దక్షిణ ధ్రువంపై అగస్ట 23న ల్యాండ్‌కానుండగా అంతకంటే ముందే రష్యా పంపే లూనా-25 అక్కడే అడుగుపెట్టనుంది.

దాదాపు 50 ఏళ్ల తర్వాత చంద్రుడిపైకి మళ్లీ ల్యాండర్‌ను పంపించేందుకు రష్యా సిద్ధమైంది. జాబిల్లి దక్షిణ ధ్రువంపై ల్యాండ్ చేయాలని రష్యా భావిస్తోంది. ఈ నెల 11న రష్యా ప్రయోగించనున్న లూనా-25 కేవలం 5రోజుల్లోనే చంద్రుడి కక్ష్యలోకి చేరనుంది. ఆ తర్వాత మరో 5 లేదా 7 రోజుల్లో జాబిల్లిపై ల్యాండింగ్ కూడా చేసేలా రష్యా ప్రణాళిక సిద్ధం చేసింది. దీని వల్ల ఇస్రో నిర్ణయించుకున్న అగస్టు 23 తేదీ లేదా అంతకంటే ముందుగానే చంద్రుని దక్షిణ ధ్రువంపై రష్యా ల్యాండర్‌ను దించేందుకు రష్యా ప్రణాళిక సిద్ధం చేసింది. ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3కి మాత్రం జాబిల్లిపై దిగేందుకు 41 రోజుల సమయం పదుతోంది.

ఇప్పటివరకు ఏ అంతరిక్ష నౌకా చేరని జాబిల్లి దక్షిణ ధ్రువంలో గణనీయమైన పరిమాణంలో మంచు ఉంటుందనీ భావిస్తున్న శాస్త్రవేత్తలు అక్కడ ల్యాండింగ్ సవ్యంగా జరిగితే. ఆక్సిజన్, ఇంధనం, నీరు వంటి వనరులపై సమాచారం సేకరించవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో రష్యా పంపనున్న లూనా-25 దక్షిణ ధ్రువంపై అగస్టు 23 లేదా అంతకన్నా ముందే దిగితే అక్కడ అడుగుపెట్టిన తొలిదేశంగా రష్యా చరిత్ర సృష్టిస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

చంద్రయాన్-3 అగస్టు 23 సాయంత్రం 5 గంటల 47 నిమిషాలకు చంద్రుని దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ చేయనున్నట్లు ఇస్రో ఇప్పటికే తెలిపింది. మరి ఈ రెండు ఒకేసారి చంద్రుని దక్షిణ ధ్రువంపై ల్యాండ్ కావడం వల్ల పరస్పరం ఢీకొనే ప్రమాదం ఉందా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. అయితే దీనిపై రష్యా స్పష్టతనిచ్చింది. రెండు దేశాల అంతరిక్ష పరిశోధనా సంస్థలు ల్యాండింగ్ చేయాలనుకున్న ప్రాంతాలు వేరని తెలిపింది. అంతేకాకుండా ల్యాండింగ్ క్రమంలో చంద్రయాన్-3, లూనా-25 పరస్పరం ఢీకొనే ప్రమాదం లేదని వివరించింది. చంద్రుడిపై ల్యాండింగ్‌కు సరిపడా ప్రాంతాలున్నాయని రష్యా పేర్కొంది.

## హవాయి ద్వీపంలో కార్చిచ్చు, 36మంది మృతి



హవాయి ద్వీపాలలో ఒకటైన మౌవీ ఐలాండ్‌లో మొదలైన కార్చిచ్చుకు కనీసం 36మంది మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. విపరీతంగా వీస్తున్న గాలుల కారణంగా ఈ మంటలు వేగంగా విస్తరిస్తున్నాయని తెలిపారు. ఈ అగ్నికీలల కారణంగా వందలాది ప్రజలు నివాసాలు నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయ్యారు. చాలా నివాసాలు కార్చిచ్చుకు కూలిపోయాయని చెప్పారు. మంటలు విస్తరిస్తున్న కారణంగా వేలమందిని ఇళ్ల నుంచి బయటకు రావాల్సిందిగా అధికారులు సూచించారు. అయితే, వారి కోసం ఏర్పాటు చేసిన సహాయ శిబిరాలు ఇప్పటికే కిక్కిరిసిపోతున్నాయి. అనేక మందిని ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలించగా, చాలామంది ఆచూకి లభించడం లేదని స్థానికులు చెబుతున్నారు. కనిపించకుండా పోయిన వారికోసం భారీ ఎత్తున సెర్చ్ ఆపరేషన్ జరుగుతోంది. ఈ ప్రాంతానికి టూరిస్ట్ స్పాట్‌గా ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఉండగా, ఇప్పుడు ఎవరూ ఇటువైపు రావొద్దని హెచ్చరికలు జారీ చేస్తోంది ఆ దేశ ప్రభుత్వం."ఈ ప్రాంతం ఎంత మాత్రం సేఫ్ కాదు" అని హవాయి లెఫ్టినెంట్ గవర్నర్ సిల్వియా ల్యూక్ అన్నారు. మంటలను ఆర్పడానికి హెలీకాప్టర్ల ద్వారా ఫైర్ ఫైటర్లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

## ఇండోనేషియా, ఫిలిప్పీన్స్‌లో భూకంపం

### ఇండోనేషియాలో 5.2, ఫిలిప్పీన్స్‌లో 4.7 తీవ్రతతో భూకంపం

ఇండోనేషియా, ఫిలిప్పీన్స్ దేశాల్లో భూకంపం సంభవించింది. గురువారం ఉదయం 7.30గంటలకు ఇండోనేషియాలో రిక్టర్ స్కేలుపై 5.2గా నమోదైందని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే పేర్కొంది. 90.5 కిలోమీటర్ల లోతులో సంభవించిన భూకంపంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు అని అన్నారు. మాలూకు ప్రావిన్సులోని కేఈ దీవుల పరిధిలో ఉన్న ట్యూల్ నగరంలో ఈ భూకంపం ఏర్పడింది.

ఇండోనేషియాలో తరుచూ భూకంపాలు సంభవిస్తూనే ఉన్నాయి. అదే విధంగా ప్రపంచంలో 90శాతం భూకంపాలు ఇండోనేషియాలోనే వస్తున్నాయి అని అన్నారు. 4.7గా నమోదైందని యునైటెడ్ స్టేట్ జియోలాజికల్ సర్వే వెల్లడి ఫిలిప్పీన్ దేశంలోని కూడా గురువారం భూకంపం ఏర్పడింది. ఫిలిప్పీన్స్ దేశంలోని సారంగగని ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది.

సోక్స్ సర్జెన్, సారంగగని ప్రాంతాలలో భూకంపం ఏర్పడటంతో ప్రజలు తీవ్ర భయాందోళనలు గురయ్యారు. ఈ ఘటన వల్ల ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం జరగలేదని అధికారులు పేర్కొన్నారు.

# జపోరిజియాపై రష్యా దాడి



**జపోరిజియా:** ఉక్రెయిన్ జపోరిజియాపై రష్యా జరిపిన దాడిలో ఇద్దరు మృతి, మరో ఏడుగురు గాయాలు ఉక్రెయిన్ అంతర్గత వ్యవహారాల మంత్రి ఇమోర్ క్లిమెంకో తెలిపారు. సంఘటనా స్థలంలో వైద్యులకు పోలీసు వైద్యాధికారులు సహకరించారు. "పోలీసులు వెంటనే భవనంలో మంటలను ఆర్పివేశారు. పోలీసులు నివాస భవనాల్లో ఇంటింటికీ విచారణ చేపట్టారు. ఎవరూ చనిపోయినట్లు లేదా గాయపడినట్లు వెల్లడించారు. జపోరిజియాలో ఇప్పుడు వైమానిక దాడి హెచ్చరిక అమలులో ఉందని ఇమోర్ క్లిమెంకో తెలిపారు. నివేదిక ప్రకారం, భద్రతా నియమాలను విస్మరించవద్దని ప్రజలను కోరారు. అంతకుముందు, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ మాట్లాడుతూ, ఈ దాడిలో ఇద్దరు మరణించారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, బాధితులకు అవసరమైన సహాయాన్ని అందజేస్తామని చెప్పారు. జెలెన్స్కీ ఒక ప్రకటనలో, "రెస్క్యూ ఆపరేషన్ జరుగుతోందని, బాధితులందరికీ అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు. రష్యా ఈ యుద్ధ నేరం ఖచ్చితంగా దాని శిక్షను ఎదుర్కొంటుంది. రష్యా ఉగ్రవాదులకు ప్రతిస్పందన ముందు వరుసలో ఉంటుంది అని అన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు బుధవారం దేశాన్ని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో, "ఈ రోజు, రష్యా ఉగ్రవాదులు జపోరిజియాపై మళ్లీ దాడి చేశారు. ఒక పౌర భవనంపై దాడి జరిగింది, ఒక చర్చి, నివాస భవనం దెబ్బతింది." "ఇప్పటి వరకు, దురదృష్టవశాత్తు, మరణించినట్లు... గాయ్యాలైనవారిని, ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాలు, స్నేహితులకు నా సానుభూతి తెలియజేస్తున్నాను. ఉక్రెయిన్‌కు మరిన్ని వాయు రక్షణ వ్యవస్థలు అవసరమని జెలెన్స్కీ అన్నారు.

## ఘోరా పడవ ప్రమాదం

17 మంది మృతి



బంగాళాఖాతంలో ఘోరా పడవ ప్రమాదం.. మయన్మార్ దేశం రాఖైన్ నుండి దాదాపుగా 50 మంది రోహింగ్యా శరణార్థులు మలేసియా, ఇండోనేసియా దేశాలకు వెళ్లి తమ జీవనాన్ని కొనసాగించడానికి పడవలో సముద్రప్రయాణం చేస్తున్నారు. మార్గ మధ్యలో అనుకోని ప్రమాదం సంభవించడంతో సముద్రంలో పడవ అదుపు చేయలేక పోవడంతో అక్కడికక్కడే మునిగిపోయింది. ఈ ఊహించని ఘటనలో సుమారు 50 మంది రోహింగ్యాలు భయంతో ఒకరికి ఒకరు సహాయం చేసుకోవడానికి ప్రయత్నించగా, దురదృష్టవశాతు 17 మంది జలసమాధి అయ్యారు. వీరిలో 8 మంది మాత్రం ప్రాణాలతో బయటపడ్డారు. ఇంకా ఆచూకీ తెలియని వారి కోసం రెస్క్యూ బృందాలు గాలింపు చర్యలను చేపట్టారు. వీరు ప్రయాణించిన పడవ ప్రమాదవశాత్తు సముద్రంలో మునిగిపోయినట్టు సిట్వే పట్టణంలోని ష్వే యాంగ్ మట్టా ఫౌండేషన్‌కు చెందిన ప్రతినిధి ఖైర్ లా వెల్లడించాడు.

# అర్జెంటీనాలో 11 ఏళ్ల బాలిక హత్య

## - బాలిక మరణంతో దేశంలో నిరసనలు - నిలిచిపోయిన రాజకీయ ప్రచారాలు -








**అర్జెంటీనా:** బ్యూనస్ ఎయిర్స్‌లో గ్రెనీ సెక్యూరిటీ ఫుటేజీలో పట్టుబడిన డ్రైవ్-బై దోపిడీలో 11 ఏళ్ల బాలిక మరణించడం అర్జెంటీనాను దిగ్భ్రాంతికి గురిచేసింది. జాతీయ అభ్యర్థులందరూ తమ ముగింపు ప్రచార ర్యాలీలను రద్దు చేయడానికి దారితీసింది. లానాస్‌లోని బ్యూనస్ ఎయిర్స్ జిల్లాలో బుధవారం తెల్లవారుజామున పాఠశాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న సమయంలో మోరీనా డొమింగ్యూజ్‌పై మోటర్‌సైకిల్‌పై వెళుతున్న ఇద్దరు దుండగులు దాడి చేసిన వ్యక్తులు ఆమె మొబైల్ ఫోన్‌ను లాక్కోవడంతో, బాలిక క్రింద పడి అపస్మారక స్థితిలో వెళ్లిపోయింది. వైద్య సేవలు నిమిత్తం బాలికను ఆసుపత్రిలో తరలించారు. బాలికను తీసుకెళ్లిన ఎవిటా ఆరోగ్య కేంద్రం డైరెక్టర్ జేవియర్ మరోని మాట్లాడుతూ, బాలిక తలకు బలమైన గాయంతో "క్లిష్ట పరిస్థితిలో ఉందని, ఆమె ఇంటెన్సివ్ కేర్‌లో మరణించిందని తెలిపారు. పెరుగుతున్న నేరాలపై నిరసనలు, ఎన్నికల ప్రచారాన్ని నిలిపివేయడానికి రాజకీయ నాయకులను ప్రేరేపించాయి. ప్రబలమైన ద్రవ్యోల్బణం, పెరుగుతున్న అభద్రత కారణంగా ఓటరు ఆందోళనలతో అక్టోబరు 22న అధ్యక్ష ఎన్నికలకు ఆదివారం నాటి ఓటుకు ముందు దేశంలోని రాజకీయ చర్చలో నేరాన్ని కేంద్రంగా ఉంచింది. జోరుగా సాగిన రాజకీయ ప్రచారాలు చాలా వరకు నిలిచిపోయాయి. అంబులెన్స్ రావడానికి 40 నిమిషాల సమయం పట్టిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.




**Peddireddy: మంత్రి పెద్దిరెడ్డి ఇలాకాలో మూడు రిజర్వాయర్ల పనుల్లో ఇష్టారాజ్యం!**

అది 'పెద్దాయన' సామ్రాజ్యం! అక్కడ ఆయన చెప్పిందే వేదం. చట్టాలు పట్టవు. నిబంధనలు వర్తించవు. కోర్టులు, ట్రైబ్యునళ్ల ఆదేశాలూ అమలు కా... ...త్వంలో నంబర్ -2గా చలామణి అవుతున్న మంత్రి పెద్దిరెడ్డి (Peddireddy) ఇలాకాలో ఇష్టార... ...ది. అనుమతుల్లేవంటూ.. ఆవులపల్లి, నేతిగుట్లపల్లె, ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల పను... ...తీయ హరిత... ...ంచినా లెక్కచేయడం లేదు.

# జాయింట్ దోపిడీ

**అవులపల్లి, ముదివీడు, నేతి గుంటపల్లి రిజర్వాయర్ల నిర్మాణం పేరుతో రూ.1600 కోట్లు దోపిడీ**

**పరిహారం ఇవ్వకుండా పేదల పొట్ట కొట్టారు**

**రూ.100కోట్ల జరిమానా విధించిన నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్**